(a) whether the penalties levied on irrigable lands under Kurnool-Cuddapah canal have been recomemended by the Collectors to be waived; and

(b) whether it is a fact that the penalties levied on lands under the lift irrigation in Gulladurti, Allur, Mayallur, Narsipalli villages in Koilkuntla taluk of Kurnool district have also been recommended to be waived?

The Minister for Revenue (Sri P, Narsa Reddy) :—
(a) Yes, Sir.

(b) Penalties levied on lands under lift irrigation in Gulladurthi, Mayalur and Narsipalli villages only in Koilkuntla taluk have been waived. As regards Allur village, proposals for waiver of penalties are under examination.

## Levying Additional Wet Assesment for Waterless Irrigation Sources

385—

*6907 Q—Sri Nalapareddi Sreenivasulreddi (Gudur):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the District Collectors notified in the District Gazette for levying additional wet assesment even under those irrigation sources which do not have water for eight months.

(b) whether any deputation met the hon. Minister for Revenue in the months of March and April, 1975 and submitted representation on behalf of ryots of Nellore and Prakasham Districts in this regard, and

(c) if so, the steps taken by the Government on the said representations?

Sri P. Narsareddy:—(a) No Sir. The Board of Revenue has notified in both the State Gazette and District Gazette, the irrigation sources attracted by Section 2(c) of the Andhra Pradesh Land Revenue (Additional Wet Assesment) Act 1975.

(b) Yes Sir.

(c) The representations have been examined and some of them were rejected. Others are pending.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—అధ్యక్షా, క్లియర్ గా యాక్టులో వుంది. 8 నెలలు నీరు వుంటేనే ఎడిషనల్ వెట్ ఎసెస్‌మెంటు వేయడానికి వీలుంది, ఆ విధంగా గాకుండా నాలుగైదు నెలలు నీరు వుండే చెరువుల క్రింద వుండే ఆయకట్టుపైన కూడా యిది వేశారు. దానికి సంబంధించి ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండేకాక అన్ని జిల్లాలనుండి విజ్ఞప్తులు వచ్చాయి, వాటిమీద ఏమిచర్యలు తీసుకున్నారు ? కొన్ని రిజక్టు చేశారు, కొన్ని చేయలేదు, యింతకు అడ్మిట్ చేసినవి ఏమీ లేవు, దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారు ?

శ్రీ పి. నర్సారెడ్డి :—అధ్యక్షా, 2-సి ప్రకారం రెండు కేటగరీస్ వున్నవి. గవర్నమెంటు సోర్స్ ఆఫ్ యిరిగేషను, దీనికి పూర్తిగా 8 నెలలు నీటి పారుదల వుండవలసిన అవసరం లేదు, ఎందుకంటే రివర్సు వుండడం వల్ల సేద్యం వుంటుంది, రెండవ కేటగరి, రేన్ ఫెడ్ ట్యాంక్స్, దానికి సంబంధించి 8 నెలలు సేద్యానికి నీటివసతి కలగనట్లయితే రిజక్ట్ చేస్తారు, 2 సి క్లియరుగా వుంది. Government source of irrigation means any source of irrigation which is under or provided by Government or constructed or maintained by them but does not include rainfed tank which originally supplies water for a period less than 8 months in a fasli year. అందువల్ల ఏ సోర్సుకు అయితే నీటి ఆధారం, వాగు వల్ల యితర విధాల గాని సక్రమమైన ఆధారం వుంటే, దానికి ఎడిషనల్ ఎసెస్‌మెంటు వేస్తున్నాము. దీనిని ఒప్పుకోడానికి సాధ్యం గాదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— నెల్లూరు చెరువు, కనిగిరి రిజర్వాయరు వున్నాయి, 8 నెలలు సోర్స్ ఆఫ్ యిరిగేషను అంటే ఏ వాగు నుండి నీళ్ళు వస్తున్నాయి, ఆ రెండు సోర్సెస్‌కు ఎక్కడి నుండి నీరు వస్తుంది, ఏ వాగునుండి వస్తుంది ?

శ్రీ పి. నర్సారెడ్డి :— కనిగిరి రిజర్వాయరు ఒక ఆనకట్ట ద్వారా కాలవ నింపుతుంది, నేను స్వయంగా చూశాను, లక్షణంగా పెద్ద కాలవ వుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఒక కారు పండుతుంది, రెండవ కారుకు నీరు వస్తుందా ? ఎడిషనల్ వెట్ ఎసెస్‌మెంటు వేయడం ఎంతవరకు సమంజసముగా వుంది ?

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—వాగుల ద్వారా చెరువుల్లోకి వెళ్ళి 8 నెలలు వుంటే వేస్తామంటున్నారు, కాని వాగులు కట్టినటువంటి చోట చెరువుల్లోకి మూడు దఫాలు నిండితే గాని పంటలు పండనివి వున్నవి, వాటిని కూడా చేర్చారు ? దానికి ఎలా చేస్తారు.

శ్రీ పి. నర్సారెడ్డి :—వాగు అంటే ఆశ వుంటుంది, ఎక్కడైనా వర్షం పడితే నీరు వస్తుంది, రైన్ ఫెడ్ అంటే వేరే అవుతుంది, జనరల్‌గా ఎలా సమాధానం చెప్పాలి. ప్రతి సోర్సును ఎగ్జామిన్ చేయాలి.

శ్రీ బి. వెంకటరెడ్డి (నంద్యాల) :-అధ్యక్షా, ఎడిషనల్ వెట్ ఎసెస్‌మెంటు యాక్టు పాసు చేస్తే నే రెండు మూడు నెలలు నీరు వుండే సోర్సెస్‌ను కూడా 8 నెలలు అని గెజిట్‌లో ప్రకటన చేశారు. రిప్రజంటేషను చేస్తే కలక్టర్లు తాము చేసిన దానిని సమర్థించుకుంటున్నారు. రైతులకు న్యాయం కలుగజేసే విధంగా చేస్తారా ?

శ్రీ పి. నర్సారెడ్డి :—యాక్టు ప్రకారము నోటిఫై చేసిన తరువాత నెల లోపల ఆయకట్టుదారులు పెటిషన్లు పెట్టుకోవాలి. దాని మీద చర్య తీసుకుంటారు.

Sri M. Narayan Reddy:-This a problem particularly concerning Telangana and Rayalaseema. In Telangana there is no proper record with respect to these minor irrigation sources like tanks as to whether some of the tanks supply for less than 8 months or more. The grievance is genuine. Will the hon. Minister re-examine the whole issue in view of the representations made from different districts with regard to notification of sources ? If there is any lacuna or lapse or any mistake, will any remedial action be taken ?

Sri P. Narasa Reddy :—It is not possible to review all the cases right through. We are examining and looking into the ayacut that has been irrigated under that source for the last 10 years. If substantial irrigation is being done in the khariff and also at least 50% or to some extent for Tabi, then naturally we are doing it and we are putting a provision that inspite of it. if no water has been supplied, naturally they get remission.

COLLECTION OF ELECTRICITY BILLS IN VILLAGES BY PANCHAYATS

386—

* 7490 Q.—Sri P. V. Ramana :—Will the Minister for Power be pleased to state:

(a) whether there is any proposal to entrust the work of collecting Electricity Bills in the villages to Panchayats; and

(b) if so, what percentage of commission will be given to Panchayats?

The Minister for Power (Sri G. Raja Ram) :—(a) No, Sir.

(b) Does not arise.

SCHEME TO BEAUTIFY THE TOWNS OF VIJAYAWADA AND GUNTUR

387—

* 7221 Q.—Sri M. Nagi Reddy :-Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government prepard a scheme to beautify the Towns of Vijayawada and Guntur;

(b) if so, the details of those schemes:

(c) the expenditure to be incurred therefor; and

(d) the time by which those schemes will come in to force ?

The Minister for Municipal Administration (Sri Challa Subba rayudu) :—(a) No. Sir.

(b) Does not arise.

(c) Does not arise.

(d) Does not arise.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :— దాదాపు 10.12 సంవత్సరాల క్రితమే విజయవాడ మునిసిపల్ కౌన్సిలు, గుంటూరు మున్సిపల్ కౌన్సిల్—విజయవాడ, గుంటూరు తెనాలి ఈ మూడు మున్సిపాలిటీలను కంబైన్డ్‌గా చేసి వీటిని అభివృద్ధి చేయాలని, వీటిని బ్యూటిఫై చేయాలని తీర్మానాలు చేసారు. ప్రభుత్వానికి ఆ తీర్మానాలను పంపి తరువాత ఒక కన్‌సాలిడేటెడ్ ప్లాను కూడా వేసారు. అందువల్ల అవన్నీ ఏ స్టేజిలో ఉన్నాయి ? ఇప్పటికైనా వీటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

*శ్రీ చల్లా సుబ్బారాయుడు :—గవర్నమెంటు లెవెల్‌లో బ్యూటిఫికేషను చేసే ఆలోచన లేదని చెప్పాను. అది కన్‌సరెన్డ్ మునిసిపాలిటీలలో ఉంది. ఇప్పుడు విజయవాడకు సంబధించి వారు కొంత పని చేస్తున్నారు. పి. డబ్ల్యు. డి వారు ఏలూరు కెనాల్, రబీస్ కెనాల్, బందరు కెనాల్సుకు సైడ్ వాల్సు కడితే మునిసిపాలిటి ప్రక్కనున్న లాండ్సు డెవలప్ చేసి అక్కడ ఎన్‌క్రోచ్‌మెంట్సు చేసేవారికి ఇంకొకచోట రిహాబిలిటేషన్ చేస్తే బాగుంటుందనే కార్యక్రమం టేకప్ చేసారు.

Question No 388 not put. The answer is included in the proceedings after short Notice Question.

### TECHNICAL COMMITTEE TO SELECT A PORT WITH SHIP-YARD FOR BUILDING HEAVY SHIPS

389—

*7092 Q.—Sri Nissankararao Venkataratnam (Guntur II) :—Will the Minister for Fisheries be pleased to state :

(a) whether a technical committee was sent by the Central Government to select a port wide a ship-yard for building heavy ships;

(b) whether Visakhapatnam was recommended by the Committee :

(c) if not, the reasons therefore ; and

(d) the efforts made by the State Government to get it recommended by the committee ?

The Minister for Fisheries (Sri D. Munu Swamy) :—(a) Yes, Sir.

(b) & (c) Information is awaited from the Central Government.

(d) The State Goverement have promised to provide all necessary facilities required for locating the shipyard, i.e., Land Water and Power and pressed the Committee to locate the mammoth shipyard at Visakhapatnam.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—అధ్యక్షా, క్వశ్చన్ అర్థం అది కాదు. అమధ్య ఈ పెద్ద పడవల నిర్మాణం నిమిత్తం ఒక సంఘం వచ్చి విశాఖపట్టణం అనువుగా ఉంటుందా లేక వేరే ప్రాంతం అనువుగా ఉంటుందా అని తనిఖీ చేసింది. గవర్నమెంటునుంచి ప్రెషర్ లేకపోవడంవల్ల విశాఖపట్టణంలో కాదు ఒరిస్సాలో దీనిని తయారు చేయవచ్చుఅని ఆ కమిటి రికమెండు చేసినట్లు తెలుస్తున్నది. అసలు వారు ఏమని రికమెండు చేసారు ? విశాఖపట్టణం కోసం ఇంకా మీరు ప్రయత్నం చేస్తున్నారా ?

*Sri D. Muniswamy :—The Central Government reported to the State Government in the month of August 1975 that the entire estimate is under the active consideration of the Government.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—అది సెంట్రల్ గవర్నమెంటు పంపించినటువంటి కమిటి. ఆ కమిటీ విశాఖపట్టణం రికమెండు చేసిందా ? రికమెండు చేయకపోతే దానికిగల కారణాలేమిటి ?

Mr. Speaker :—The Recommendation was made to the Central Government. There is no information to the State Government. They are only aware that the Expert Commission submited its report.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—ఆ విషయం గవర్నమెంటుకు తెలుసు. మనకు చేయలేదు, ఒరిస్సా రాష్ట్రానికి చేసింది. ఆ సమాచారం మంత్రిగారి దగ్గర ఉంది.

*Sri D. Muniswamy :—Sir, I said that the Central Government has reported in the month of August 1975 that the entire matter is under active consideration.

Mr. Speaker :—Question No. 390 is postponed.

## SHORT—NOTICE QUESTIONS AND ANSWERS

### Silting up of Krishna Western Delta Canals

390—A

S. N. Q. No. 7733-D—Smt. D. Indira (Tenali) and Sri Nissankararao Venkataratnam :—Will the Chief Minister be pleased to state :

(a) when the Krishna Western Delta canals were desilted ;

(b) whether it is a fact that the Krishna Western Delta canals particularly Nizampatnam canal, east side canal and Tungabhadra side canal had long been silted up; and

(c) whether the above canals have been overflowing and inundating the neighbouring areas ?

The Minister for Irrigation (Sri V. Krishnamurthy Naidu) :— (a) the Krishna Western Delta main canal was desilted in 1945 and 1946. The desilting of the Nizampatnam Canal was done in 1961. In other canals silting was not much.

(b) Yes, Sir. In case of Nizampatnam Canal silting is about 2 to 3 ft. only in the head reaches, In other two canals silting was not much and was in the order of about 0.5 to 1 ft only in the head reaches.

(c) The canals are not inundating any village sites and fields except in the case of Tungabhadra side channel where it is causing erosion in certain lands at one or two places near Tsundur Village.

శ్రీమతి డి. ఇందిర :—అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు జవాబు చెబుతూ మెయిన్ కెనాల్‌కు 1945 లోను, నిజాం పట్టణం కెనాల్‌కు 1961 లోను డిసిల్టింగు కార్యక్రమం చేసారని చెప్పారు. దుగ్గిరాల నుంచి నిజాం పట్టణం వరకు నిజాం పట్టణం కెనాల్ కాని మిగతా 2 ఇరిగేషను కెనాల్సు కాని దాదాపు 30 మైళ్ళు పొడవు ఉన్నాయి. వర్షాకాలం వస్తే ఇవి రోడ్సును ముంచేస్తున్నాయి. ఎక్కడా కూడా ఇనండేషన్ కావడం లేదని మంత్రిగారు చెప్పారు. తెనాలి మిగతా ప్రాంతాలన్నీ కూడా నీళ్ళు వచ్చి మునిగిపోతున్నాయి. కాబట్టి ఈ వేసవి కాలంలో అయినా ఈ డిసిల్టింగు కార్యక్రమం మొదలు పెడతారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—కొన్ని చోట్ల రాబీ క్రాప్ కంటిన్యుయస్‌గా ఉన్నందు వల్ల చేయడానికి అవకాశం లేకుండా పోయింది. మెయిన్‌టినింగు ఫండ్సు సరిగా లేకపోవడం మరొక కారణం. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మెయిన్‌టెనెన్సులో మీట్ అయి తొందరగా కావలసిన రిపేర్సు కాని రివిట్‌మెంట్సు కాని చేయమని చెప్పాము, వుయ్ ఆర్ ఎట్ ఇట్.

శ్రీ ఎస్. వెంకటరత్నం :—తుంగభద్ర సైడ్ కెనాల్ పూడిక వల్ల చుండూరు ఆ ప్రాంతాలలో ఇనండేట్ అవుతున్నది మంత్రిగారు చెప్పిన ప్రకారం. అక్కడ భూములు మునిగిపోతున్నాయని అన్నారు. కాబట్టి వెంటనే ఆ పూడిక తీయించడానికి కార్యక్రమం చేస్తారా?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:—పూడిక తీయడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ బాంక్సు బాగా కవర్ అయి ఉన్నాయి. వాటికి వెంటనే రివిట్‌మెంట్సు-అవి చేయడం అవసరం. దానిపైన మేము ఇనస్ట్రక్షన్సు ఇచ్చాము. పూడిక తీయడానికి ప్రతి సంవత్సరం మేము యాక్షను తీసుకుంటున్నాము. కాబట్టి పూర్తిగా పోవడానికి అవకాశం లేదు. We are thinking how best we can do this Sir.

శ్రీ వి. శ్రీకృష్ణ :—1945-46 ఆ ప్రాంతాల నుంచి డిసిల్టింగు కార్యక్రమం చేయకపోవడం వల్ల 1,2 అడుగుల ఎత్తు పెరిగింది. అందువల్ల కట్టమీద నీరు కూడా ఆ లెవెల్‌లో పెరుగుతూ ఉంటుంది. దీనివల్ల కట్టలు కూడా తెగవచ్చు. పెక్కండు క్రాప్ డిసిల్టింగు జరుగలేదని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు ఇబ్బంది అయితే కట్టలు పెంచినా బాగుంటుంది, కాబట్టి ఆ కట్టలు పెంచే దానికి వెంటనే ప్రయత్నం చేస్తారా?

SRI V. Krishnamurthy Naidu :—I shall get it examined

## WRITTEN ANSWER TO QUESTION (Starred)

### Minor Irrigation Project Across River Paleru Near Sivavaram.

388—

*6432 Q.—Sri Gamago :—Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is fact that the execution of a Minor Irrigation project across River Paleru near Sivavaram in Koilkuntla Taluk of Kurnool District for which estimates were completed long ago had been given up;

(b) if so, the reasons therefor; and

(c) the extent of land estimated to be commanded by the said project ?

A.—

(a) no, Sir. Only preliminary investigation has been done in June 1972, Detailed investigation of the scheme is being conducted at present.

(b) Does not arise.

(c) an extent of 524 acres of single wet ayacut is estimated to be commandable under this project in the preliminary investigation.

## RULING BY THE HON. SPEAKER

### re: Postponement of Questions at the request of Ministers

Mr. Speaker:—On 6-2-1976 Hon. the Deputy Speaker, who was in the Chair, on a written request from the Finance Minister, announced the postponement of Question No. 6272 (Starred). Sri A. Sreeramulu, who gave notice of the Question, objected to the postponement stating that he had no previous information about postponement. He also pointed out that unless he was apprised of it, the Question could not be postponed and that if he had previous knowledge about the postponement of that Question, he would perhaps have come late. Hon. Deputy Speaker informed the House that the Minister for Finance had informed him that he was not in town and as such the question was postponed. Sri Sreeramulu pointed out that he objected to the method of postponing the Question and he wanted a Ruling to be given on that aspect.

Rule 45 of the Procedure and Conduct of Business provides that a member may by notice given at any time before the meeting for which his Question has been placed on the list, postpone it to a later day to be specified in the notice and on such later day the question shall be placed on the list, after all questions which have not been so postponed.

The member has therefore, a right under the Rule for seeking the postponement of the Question.

As mentioned in Kaul and Shakdher at pages 406 'After a question is placed on the printed list of questions for a day, the right to ask for postponement is connected to the member and not to the Minister who is to answer the question. But, in exceptional cases some specific questions, which the Prime Minister desired to be postponed for answer by him personally, have been postponed under orders of the Speaker."

So much so, the Ministers are not entitled as by right, to seek postponement of the questions placed on the Printed list and have to seek the permission of the Chair and the Chair is full competent to grant the permission or to refuse the same. There is no rule in the Rules of Procedure and Conduct of Besiness dealing with this situation. There is no rule prohibiting postponement at the request of a Minister.

The Rules of Procedure and Conduct of Business in our Assembly draws only this much of distinction between Members giving notice of Questions and Ministers, who have to answers them, in as much as the member seeking postponement has a right to do so without seeking any body's permission or assent while the Minister has to seek the permission of the Chair for such postponement for vaild reasons and with due respect to the House. It therefore comes under the residuary powers of the Speaker and has to be exercised with due regard to the convinience of the members, and the business of the House.

There are several situations in which a Minister will be compeled to ask for postponement of the Question. It is needless to enumerate them. The matter vests in the discretionary power of the Speaker and once the discretion is exercised, it is absolute and cannot be questioned.

But a practice has grown during the past several years when Ministers secure the consent of the Member, before they seek permission of the Chair for postponement of the Question and this is being normally observed to avoid inconvenience to the member. The consent of the member is, however, not binding on the Speaker, but will enable the Speaker to view the matter with sympathy.

During the last budget Session the Speaker has twice refused such permission, when sought by the Ministers and they had to explain to the House the reasons for postponement and it was the House that had granted permission.

The Deputy Speaker had exercised his powers and granted permission sought by the Minister for Finance and the same is vaild and binding on the House and is absolute.

Sri A. Sriramulu :–I wish to make a small statement. In the Ruling. it has been made very clear that obtaining the consent of the Member which has been a practice here would greatly help the Members of this House, so that inconvence can be avoided. At least to that extent. as a sort of convention, taking the spirit of the Ruling given...

Mr. Speaker :—We are still doing it. Suppose a Minister suddenly becomes sick, Supposing the Member's consent is refused even then the speaker has a right. Supposing the Member and the Minister both agree, even then the Speaker can refuse.

Sri A. Sriramulu :–In this particular case, the Minister was present. Both of us attended a marriage. It is not as though he was not present.

Mr. Speaker :—These things do happen, always. The Speaker must take circumstances into consideration. You remember in last Session I asked the Ministers to come before the House.

Sri C. V. K, Rao :–A little clarification Sir.

Mr. Speaker —If you want any clarification, I will give it in my Chambers.

## PAPERS LAID ON THE TABLE

G. O. Ms. No. 556, M. A., dated 31–12–1975.

Sri Challa Subbarayudu :–Sir, I beg to lay on the Table.

"A copy of the amendments to the Andhra Pradesh Municipalities (Municipal Works) Rules, 1967 issued in the G.O.Ms. No. 556 M. A. dated 31-12.1975 as required under sub-section (2) of Section 327 of the Andhra Pradesh Municipalities Act, 1965"

Mr.–Speaker :–Paper laid on the Table.

## THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1976-77

### Voting of Demands for Grants

Demand No. XLIV Multipurpose River Projects.

Demand No. XLV Irrigation

Demand No. XLVI Powes Development.

Demand No. XXXV Minor Irrigation.

శ్రీ కాజా రామనాధం (ముదినేపల్లి) :— అధ్యక్షా మన రాష్ట్రం ప్రధానంగా నీటి పారుదలకు, సౌకర్యానికి, వ్యవసాయానికి పేరుబడినటువంటిది. దీనికి తగినట్లుగా మన బడ్జెటులో మరల ఎలక్ట్రిసిటీకి కావలసినంత ప్రాధాన్యత యిచ్చినప్పుడు యిరిగేషన్‌కు కూడా తగినటువంటి ప్రాధాన్యత యివ్వడం జరిగింది. సుమారుగా యీ యిరిగేషన్ మీద, యీ ఎలక్ట్రిసిటీ మీద ఖర్చు పెట్టే డబ్బు మొత్తం మన రాష్ట్ర బడ్జెట్టులో దరిదాపుగా మూడు వంతులు తక్కువ కాకుండా ఉంది. అంటే సగానికి దగ్గరగా ఉన్నట్లే ఈ యిరిగేషన్‌కు తగిన ప్రాధాన్యత

యివ్వడం అవసరమని మనందరకు తెలిసిందే. మనము కోరుకున్నటువంటి యిరిగేషన్ ప్రాజెక్ట్సు అన్నీ కూడా కావడానికి అనుకున్న దానికంటే యెక్కువ కాలం పట్టడానికి కారణం మనము వేసుకున్నటువంటి ఎస్టిమేట్స్‌కు మించి యెక్కువ మొత్తాలకు వెళ్లడం అన్న విషయం మనందరకు తెలుసు. ప్రత్యేకంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు మీద మొట్టమొదట చేసినటువంటి ఎస్టిమేషన్‌కు యిప్పుడు ఖర్చు పెడుతున్న మొత్తానికి చూస్తే చాలా తేడా వస్తోంది. ఇప్పుడు యీ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 312 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని యింతవరకు మనము ఖర్చు పెట్టింది మొత్తం 215 కోట్ల రూపాయలని యింకా తిరిగి దీనికి 88 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉందని గమనించినప్పుడు మన ప్రాజెక్ట్సును వీలైనంత వరకు పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలని దీనికి కేంద్రం సహాయం కాని విదేశం నుంచి సహాయం మనము త్వరగా పొందేటట్లు యేర్పాటు చేయవలసిన అవసరం ఉంటుందని మనవి చేస్తున్నాను.

నాగార్జునసాగర్ ప్రాజక్టు పని దరిదాపుగా అంతా పూర్తి అవడం, కావలసినంత డాము కనస్ట్రక్షన్ పని అయిపోవడం ఆ తర్వాత యీ నిధులు కొరత వలన మనము సాగు చేయవలసినటువంటి 21 లక్షల ఎకరాలకు బదులుగా యిప్పుడు దీనిలో సగం మాత్రం సాగుచేసుకోవడానికి అవకాశం వస్తోందని మిగిలిన సగం సాగు చేయడానికి డబ్బు అందుబాటులో ఉండేటట్లయితే వెంటనే మొత్తం ఆయకట్టును సాగులోనికి తీసుకురాగలమనే సంగతి అందరికీ తెలిసిందే. మనము దీని విషయం కేంద్ర ప్రభుత్వానికి యింప్రెస్ యీ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి యెక్కువ నిధులను కేటాయించిన మాట వాస్తవమే. కాని దీనికి యింకా యెక్కువ మొత్తాన్ని ప్రపంచ బ్యాంకు నుంచి లేక అరేబియన్ కంట్రీస్ నుంచి కాని మనము తెచ్చుకొన్నట్లయితే ఆ ప్రాజక్టును పూర్తిగా వినియోగించుకోవడానికి వీలవుతుంది. అదేవిధంగా పోచంపాడు ప్రాజక్టుకు కూడా చాలా నిధులను కేటాయించడం జరుగుతోంది. దీనిని కూడా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. చాలా సంతోషం. కాని కేంద్ర ప్రభుత్వం యీ ప్రాజక్టులన్నిటికి ప్రముఖ్యత యిచ్చి బాధ్యత కల్గినటువంటివిగా వీటిని గ్రహించినప్పుడే మనము వీటిని త్వరగా పూర్తి చేయడానికి అవకాశం వస్తుంది. ఆ విధంగానే దేశానికి ఆహారం సప్లయి చేసే అవకాశం కూడా కల్గుతుంది. ఇంతకు పూర్వం మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా కేంద్ర ప్రభుత్వానికి కావలసినంత ఆహార ధాన్యాలను రైస్‌కు సంబంధించినంతవరకు అవసరాన్ని తీర్చగల్గినటువంటి పరిస్థితిలో ఉన్నాము. కాని మనము నిధుల కొరతను గ్రహించినప్పుడు. కేంద్ర ప్రభుత్వాన్ని దీనిని పూర్తిగా గ్రహించేటట్లుగా చేయవలసిన అవసరం ఉంది. చాలా వరకు ఆ కార్యం నెరవేరేటట్లు చూడాలి. ఇంకా ఇంకా మిగిలిన నిధులను కూడా పొంది మిగిలిన ఆయకట్టును సాగులోనికి తెచ్చినట్లయితే అది మన రాష్ట్రాభివృద్ధికి ఉపయోగంగా వుంటుంది. ఇందులో యీ యిరిగేషన్ డిమాండులో కొన్ని విషయాలను గురించి చెప్పవలసివుంది. డ్రయినేజ్ గురించి ప్రత్యేకం

చెప్పవలసి వుంది. ఈ డ్రయినేజ్ విషయం మనము క్రొత్తగా నీటిపారుదల సౌకర్యాలను క్రొత్త ప్రాంతాలకు కలుగజేయడం యెంత ముఖ్యమో యిప్పుడు ఉన్నటువంటి ప్రాంతాలలో యీ యిరిగేషన్ సౌకర్యాలు నాశనం అవుతున్నటువంటి యీ వెట్‌లాండ్స్ ప్రాంతాలలో వీటికి కావలసినంత వెసులుబాట్లు కల్పించాలి. ఇప్పుడు ఉన్నటువంటి ఆయకట్టు కూడా మునిగిపోయి నాశనం అవుతూ ఉంటే మనము కొన్ని వేల రూపాయలు పెట్టుబడి పెట్టి క్రొత్తగా ఆయకట్టును సాగులోనికి తీసుకు వచ్చేదానికంటే యీ ఉన్నటువండి ఆయకట్టు ముంపుకు లోనవుతున్నటువంటి యీ నష్టాన్ని నివారింపడానికి చాలా తక్కువ మొత్తాన్ని వెచ్చించినట్లయితే సరిపోతుందని మనము దీనిని గ్రహించవలసిన అవసరం ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం దగ్గర తగినటువంటి నిధులు లేవనే దృష్టితోనే మనము డ్రయినేజ్ సెస్‌ను ప్రత్యేకంగా విధించడం ఆ డ్రయినేజ్ పనుల కోసం ఖర్చుపెట్టడం చూస్తున్నాము. దురదృష్ట వశాత్తు యీ డిమాండులో జరిగినట్లుగానే 1969 లోనే యీ నిర్ణయం తీసుకొని ఒక యాక్టు పాస్ చేయడం. 1969 లో డ్రయినేజ్ బోర్డును యేర్పర్చుకోవడం, యిప్పటివరకు మనము డ్రయినేజ్ సెస్‌గా వసూలు చేసిన 21 కోట్ల రూపాయలకు యేదో కొద్ది మొత్తాన్ని 3 కోట్ల రూపాయలు మొట్టమొదట కేంద్రం యిచ్చిన మొత్తాన్ని జతపరచి ఖర్చు పెట్టడం జరిగింది కాని ప్రభుత్వం ఒకటి రెండుసార్లు బ్రహ్మానందరెడ్డిగారి టైము నుంచి యీ రోజు వరకు ప్రతి ముఖ్యమంత్రి యిచ్చినటువంటి హామీని మనము ఖాతరు చేయడం లేదనే విషయం అందరమూ గమనించవలసి ఉంది. ఈ పనులు చేయడం వార్ ఫుటింగ్ రోజు లో త్వరగా వీటిని పూర్తి చేస్తేనే కాని ప్రయోజనం ఉండదు. ఈ డ్రయినేజ్ స్కీమ్స్ కొద్దిపాటిగా యెక్కువ రోజులు పాటు చేపట్టడానికి పూనుకొని నెమ్మదిగా పనులు సాగించినట్లయితే మొట్టమొదట చేసినటువంటి పనులు కూడా తిరిగి చేయవలసిన అవసరం ఉంటుంది. కనుక వీటిని మొదట్లోనే గుర్తించడం జరిగింది. మిత్రా కమిటీ రిపోర్టు ప్రకారం ౪౫ కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందన్న స్కీములు యీ రోజున జరుగుతున్న ఖర్చుతో చూస్తే 70 కోట్ల రూపాయలకు తక్కువ కాదని యింకా యెక్కువ అవుతుందని చెప్పడం జరుగుతూ ఉంది. అందుకోసంగాను మొట్టమొదట వేసినటువంటి డ్రెయినేజ్ సెస్‌ను ఆ ౫ సంవత్సరాలనే 9-50 a. m.
కాకుండా తిరిగి మొన్న డిశంబరులో మరొక ౫ సంవత్సరాలకు పెంచడం జరిగింది. పెంచినటువంటి డ్రెయినేజ్ సెస్‌ను కూడా మొత్తం కలుపుకొని చూసినప్పుడు షుమారు ౩౫, ౪౦ కోట్ల రూపాయల కంటె ఎక్కువ రాదని, మిగతా మొత్తమును ప్రభుత్వం భరించుతుందని హామి యివ్వడం జరిగింది. ఇంతవరకు ప్రభుత్వం వారు యివ్వవలసిన మొత్తమును ఏ విధంగాను యివ్వలేదని, అట్లా యివ్వకుండా జాప్యం చేసినట్లయితే డ్రెయినేజ్ వర్క్సుకు పెట్టిన ఖర్చు వృధా అవుతుంది. ఈ డ్రెయినేజ్ స్కీమ్స్‌ను పూర్తి చేయాలి అనుకొన్నట్లయితే ప్రభుత్వం కూడా మాచింగ్ గ్రాంట్‌గా ప్రతి సంవత్సరం రైతుల దగ్గర వసూలు చేస్తున్నటువంటి సెస్‌కు నాలుగు కోట్ల రూపాయలు తక్కువకాకుండా వారు కూడ కంట్రిబ్యూట్ చేసి సంవత్సరానికి 8, 10 కోట్ల రూపాయల వరకు వర్క్స్ తీసుకొనేటట్లు చూస్తేనే కాని డ్రెయినేజ్ స్కీమ్స్ వచ్చే నాలుగైదు సంవత్సరాలలో పూర్తి చేయలేమనేది గ్రహించినప్పుడు, ప్రభుత్వం డ్రెయినేజ్ కొరకు ఈ

సంవత్సరం పెట్టిన మూడుకోట్ల 60 లక్షల రూపాయలు ఏ మాత్రం చాలవని కనీసం యింకో రెండు మూడు కోట్ల రూపాయలు దీనికి కేటాయింపు చేయడం అవసరం అని, ప్రభుత్వం రైతుల దగ్గర వసూలుచేస్తున్న సెస్‌కు సరిపడినటువంటి మాచ్ గ్రాంట్ అయినా యివ్వడం సమంజసం అని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్ట్సులో ఏవిధమైనటువంటి వసూళ్లు లేకుండానే ఆ కార్యక్రమాన్ని చేపట్టి క్రొత్తగా అనేకమైన భూములను సాగులోకి తెస్తున్నప్పుడు నష్టపోతున్నటువంటి రైతుకు వెసులుబాటు కలుగజేయడానికి ప్రభుత్వం తన బాధ్యతను తాను యివ్వవలసిన మొత్తాన్ని యిచ్చి డ్రెయినేజ్ స్కీమ్స్ పూర్తి చేయడం సమంజసం అని భావిస్తున్నాను. తోటి మెంబర్స్ చెప్పినట్లుగా బ్రీచ్ ఆఫ్ అవుతుందనేది కాకపోయినా ప్రభుత్వం తన బాధ్యతను నెరవేరుస్తానని పదే పదే చెపుతున్నది కనుక త్వరలోనే ఆ మొత్తం యిచ్చే ఏర్పాటు చేస్తే ఈ పనులు త్వరలో పూర్తిచేయడానికి, దానివల్ల ప్రయోజనాన్ని పూర్తిగా పొందడానికి ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను.

కొల్లేరు స్కీమును దృష్టిలోకి తీసుకొని చూసినప్పుడు, ఈ కొల్లేరు స్కీము చాల బృహత్తరమైన పథకం. బహుళమైన ప్రయోజనాలను సాధించే స్కీము అనే విషయం కూడా ప్రభుత్వ చెపుతున్నది. దానిక్రింద ఎన్నో వేల ఎకరాలను, సరైన పథకాన్ని ఏర్పాటు చేసినప్పుడు, సాగులోకి తీసుకురావడానికి వీలు అవుతుంది. ఫిషరీస్ డెవలప్ చేయడానికి బర్డ్స్ శ్యాంక్చ్యుయరి డెవలప్ చేయడానికి వీలు అవుతుంది. అక్కడ ఉండే ముంపును కూడ నివారణ చేయడానికి వీలు అవుతుంది, ఈ స్కీము మల్టిపర్పస్‌గా తీసుకొని పూర్తిచేయడం అవసరం. కేంద్ర ప్రభుత్వం దానికి ఉన్న ప్రయోజనాన్ని పూర్తిగా గ్రహించినట్లు కనబడడంలేదు. దానిని గ్రహించి వారిని యింప్రెస్ చేసి కొల్లేరు స్కీము తీసునేటట్లు, వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌గాని, దానికి కావలసిన ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొని త్వరలోనే పూర్తిచేయించుకోవడం అవసరం. ఆ ప్రాంతంలో ఉన్న బలహీన వర్గాలకు, పేద ప్రజానీకానికి, చేపల మీద, అక్కడ ఉన్న భూములపైన ఆధార పడి ఉండే వేలాది లక్షలాది ప్రజలకు వెసులబాటు కలుగచేయడానికి వీలు అవుతుంది. దానిమీద పెట్టిన ఖర్చు వృధా కాకుండా, కావలసినంత రిటరన్ ఉంటుందని అందరికి తెలిసిన విషయమే క్రొత్తగా ఈ మధ్యనే చెరువులు త్రవ్వడం అనేది జరిగింది. ఆ చెరువులలో వచ్చిన ఆదాయాన్ని చూసుకొన్నప్పుడు న్యాయంగా వ్యవసాయాదాయం కంటె ఎక్కువగా వస్తుందని చెప్పాలి ఉంటుంది. వెంటనే ఈ స్కీము యింప్లిమెంటు చేసినట్లయితే వచ్చేటటువంటి రిటరన్ చూసుకొన్నా, ఆ ప్రాంతానికి కలుగజేసే అభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్నా, యిది చాలా డిజైరబుల్ స్కీము అని చెప్పవలసి వస్తుంది.

ఎస్టిమేట్లు శాంక్షన్ చేయడం వీటి విషయంలో పవర్స్ ఆఫ్ ది ఇంజనీర్స్ యిన్‌క్రీజ్ చేయడం చాలా సంతోషించవలసిన విషయం. ఇంత వరకు జరుగుతున్న విషయం ఏమ టే-యిరిగేషన్ గాని, డ్రెయినేజ్ గాని వాటిని రిపేర్ చేయగలిగిన టైము చాల స్వల్పం. ఆ స్వల్పకాలంలో టెండర్స్ పిలవడం

తరువాత ఆ టెండర్స్ ఎక్కువ ఉన్నాయని ప్రభుత్వానికి పంపాలని, ప్రభుత్వం దగ్గర నుంచి వచ్చేవరకు ఆగాలని ఈ విధంగా చేస్తున్న జాప్యం వల్ల చాలా కాలం వృధా అవడం, తిరిగి పనిచేసే కాలం కొద్దిగా ఉండడం, కొద్ది కాలంలో చేయవలసిన పనులు సమర్థవంతంగా చేయటానికి వీలులేక ప్రజలు దగ్గర నుంచి ఏదో రూపంగా ఆందోళన రావడం చూస్తున్నాము. పవర్స్ యింక్రీజ్ చేయడం వల్ల యింజనీర్స్ ఆన్ ది స్పాట్ డెసిషన్ తీసుకోడానికి త్వరగా టెండర్స్ గురించి నిర్ణయం చేయడానికి ఆ పనులు చేపట్టడానికి అవకాశం కలుగుతున్నది అది కూడా చాలా సంతోషించ దగ్గ విషయం.

ఎలక్ట్రిసిటీ పద్దులను చూసినప్పుడు యిదివరకు లేనటువంటి ప్రాధాన్యత యివ్వడం జరిగింది. ఇది చాలా సంతోషించ తగ్గ విషయము యీ చివరన ఎప్పుడూ నీటిపారుదల స్కీమ్స్ పైన, వ్యవసాయంపైన మద దృష్టిని కేంద్రీకరించడం, ఎలక్ట్రిసిటీని నెగ్‌లెక్టు చేయడం జరుగుతున్నది. అందువల్ల మనకురావలసిన యిండస్ట్రియల్ డెవలప్‌మెంట్ రాకపోవడం, కావలసినటువంటి ఎలక్ట్రిసిటి ప్రొడక్షన్ సరిగా లేకపోవడం వల్ల వ్యవసాయానికి సరిపడినటువంటి పంప్ సెట్స్ కనెక్షన్ గాని రూరల్ ఎలక్ట్రిఫికేషన్ లేకపోవడం చూస్తున్నాము. ఈ రోజుకూడా 106 కోట్లు రూపాయలు కేటాయింపు చేసినప్పటికి ఈ కేటాయింపు అంతా పూర్తిగా పరిశ్రమల క్రింద ఉండటం ఎలక్ట్రిసిటి ఉత్పత్తులు చేయడానికి మాత్రమే వినియోగపర్చడటం జరుగుతున్నది. కాని రూరల్ ఎలక్ట్రిఫికేషన్ గాని కావలసిన పంప్‌సెట్స్ కంటె ఎక్కువ పెంపొందించడంగాని ఏ మాత్రం కేటాయింపు అడిషనల్‌గా లేదు. నా కాన్‌స్టిట్యుయన్సిలో గత 10 సంవత్సరాలుగా ఒక గ్రామానికి ఎలక్ట్రిఫికేషన్ జరగలేదు అంటే చాలా బాధాకరంగా యున్నది. అభివృద్ధి చెందిన ప్రాంతాలు అనే పేరుతో ఆ ప్రాంతంలో వున్న వెనుకబడిన ప్రాంతాలను ఆ పాకెట్స్‌ను నెగలెక్టు చేయటం జరిగింది. 106 కోట్ల రూపాయల ఎలక్ట్రిసిటి మీద ఖర్చు పెట్టినా దీనిని ఉపయోగించుకోడానికి కావలసిన యిన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాలి. ప్రతి పల్లెటూరుకు ఎలక్ట్రిఫికేషన్‌కు అవసరమైన ప్రయత్నాలు చేస్తుఉండాలి. ఆ ప్రాంతంలో యింత మొత్తం ఈ ప్రభుత్వం ఎలక్ట్రిసిటి మీద ఖర్చు పెడుతున్నదని తెలియాలంటే వారికి ఏదో విధంగా లైట్ వెలిగే అవకాశం కలుగజేయాలి. గాని ఏదో ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నాము. ఆ తరువాత 10 సంవత్సరాలకు లైట్ వస్తుంది అంటే వినే పరిస్థితులలో ప్రజలు లేరు. వారికి మనం టాంజిబుల్ రిజల్ట్స్ చూపాలి. 106 కోట్ల రూపాయలు కేటాయింపు చేసినారు, సంతోషమే. మరొక 10 కోట్ల రూపాయలు రూరల్ ఎలక్ట్రిఫికేషన్ గాని పంప్ సెట్స్ గాని ఎనర్జైజు చేయడానికి కేటాయింపు చేసినట్లయితే బాగా ఉంటుంది. ఆ విధంగా యింత ఖర్చు పెట్టినప్పటికి కూడ యిది జనరేట్ అయిన రోజున వినియోగించుకోలేము. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కు ఉపయోగపడదు. రేట్స్ గురించి చెప్పాలి. మంత్రిగారు ఎప్పుడు మాట్లాడినా ఎలక్ట్రిసిటి కట్ లేదు. మొత్తం బాగా ఉన్నదని చెపుతూ ఉంటారు. అది ఏమిటని వారిని అడిగినప్పుడు వారు చెప్పేది ఏమంటే—నీవు ఇంతమాత్రమే వాడాలి అని ఏ విధమైన నిబంధన చేయలేదని చెపుతున్నారు. ఇన్ని గంటలు వాడాలి, యిన్ని గంటలకంటె ఎలక్ట్రిసిటి యివ్వము అని చెప్పడం కూడా ఒకవిధమైన కట్ అని మంత్రిగారు భావిం

చాలి. పల్లెప్రాంతాలలో వ్యవసాయ దారులను దృష్టిలో పెట్టుకొని చూసిన ప్పుడు ఏ ఏ గ్రామాలలో వారికి ఎలక్ట్రిసిటీ యివ్వడం అవసరమో, అక్కడ ఎల క్ట్రిసిటి కంటిన్యూగా 10 గంటలు, 12 గంటలు యిస్తేగాని వ్యవసాయదారులకు ఉపయోగపడదని రాజారాంగారు గ్రహించాలని మనవి చేస్తున్నాను. మైనర్ యిరిగేషన్ ప్రాజెక్టు తీసుకోనడం సంతోషించదగ్గ విషయం. 10-00 a. m. మైనరు ఇరిగేషను ప్రాజెక్టులకు సంబంధించి ఎకరానికి ఖర్చు చేసేది రు. 500ల నుంచి రు. 750లకు ఇంక్రీజ్ చేయడం జరిగింది. ఆ విధంగా కొంత మొత్తం కేటాయించారు. మైనరు ఇరిగేషను రాష్ట్రానికి చాలా ముఖ్యమైనది. మేజరు ఇరిగేషను ఉపయోగపడే ప్రాంతాలు కొద్ది మాత్రమే. రాష్ట్రం మొత్తం మీద ప్రతి చోట మైనరు ఇరిగేషను వనరులకు అవకాశం ఉంది. అందువల్ల ఇంకా ఎక్కువ పనులను తీసుకోవాలని పెట్టిన కార్పరేషన్ల ద్వారా ఇంకా ట్యూబ్ వెల్స్, లిఫ్ట్ ఇరిగేషను స్కీములు ఎక్కువ చేసి ఎక్కువ ప్రాంతాన్ని ఆయకట్టు లోనికి తెచ్చే ప్రయత్నం మైనరు ఇరిగేషను మంత్రి గారు చేయాలని మనవి చేస్తూ ఈ సమయం నాకు ఇచ్చినందుకు తమకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీమతి డి. ఇందిర:— అధ్యక్షా, మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. మన రైతు కష్టపడి పండించి తన్ను పోషించుకోవడమే కాకుండా రాష్ట్రాన్ని దేశాన్ని కూడా పోషిస్తున్నాడనడంలో అతిశయోక్తి లేదు. మనం ఎన్నో ప్రకృతి వనరులను నదీ జలాలను కలిగి ఉన్నాం. ఒకవంక కృష్ణానది, వేరొక వంక గంభీ రంగా గోదావరి ప్రవహిస్తుంటే వేరొక వంక ఉలజలా తుంగభద్ర ప్రవహిస్తూ మన రాష్ట్రంలో బీడులను బంజర్లను సస్య శ్యామలమై పంట భూములుగా మారు స్తున్నాయి. నదీ జలాలను చూసి తృప్తి పడడం కంటె ఉన్న నదీ జలాలను సరైన కాలంలో సరైన పద్ధతిలో ఏ విధంగా రైతులకు అందించాలనేది ఆలో చించవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. సర్ ఆర్థర్ కాటన్ మహాశయుని పుణ్యమా అంటూ ఆ నాడు గోదావరి, కృష్ణా ఆనకట్టలు వచ్చి డెల్టా కెనాల్ సిస్టం రావడంవల్ల ఈనాడు లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేస్తున్నాం. ఆ నాటి నుంచి ఉంటున్న ఈ కెనాల్స్ ఇంప్రూవ్ చేయడానికి ఏ విధంగాను ఆలోచించడం లేదు. ఇంతకు ముందు షార్ట్ నోటీసు ప్రశ్నకు సమాధానం చెబుతూ గౌరవ నీయులైన మంత్రిగారు చెప్పారు— డీసిల్టింగ్ అనేది 1945 తరువాత చేపట్టడం జరుగలేదని చెప్పారు. కెనాల్సు మోడర్నైజ్ చేస్తామని ఆఫ్ వాటర్ లేకుండా సిమెంటు లైనింగ్ చేస్తామని గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు పదే పదే ప్రక టనలు చేస్తున్నారు. ఆ విషయం డిమాండులో ప్రస్తావించకపోవడం శోచనీయం. అందువల్ల తప్పకుండా కెనాల్స్ సిమెంటు లైనింగ్ గురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమంది ప్రపంచ బాంకు టీం వారు ఇటీవల నాగార్జునసాగరును దర్శించి కెనాల్ సిస్టంను చూసారు. అక్కడ వ్యవసాయం ఇదే విధంగా కొంత కాలం కొనసాగితే సాయిల్ ఇరోజన్ వల్ల సారవంతమైన భూములు నిస్సారవంతం అవుతాయని భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎడారి కావ డానికి అవకాశం ఉందని చెప్పినట్లు వార్తా పత్రికలలో చూసాము. ఇటువంటి

భయం ఉన్నప్పుడు దీనిని ఏ విధంగా అరికట్టాలనేది ఆలోచించవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. ఈ రోజున కెనాల్ మెయింటెనెన్సుకు రు. 6 లు చొప్పున ఇస్తున్నారు. అందులో రు. 4 లు ఎస్టాబ్లిష్‌మెంటుకు పోతే మిగిలిన రు. 2లు ఏ విధంగాను మెయింటెనెన్సుకు సరిపోదు. దీనికి కనీసం రు. 10 లకైనా పెంచాలని మనవి చేస్తున్నాను. ఇంతకుముందే గౌరవనీయులైన రామనాథం గారు చెప్పినట్లు, నీటి పారుదల ఎంత అవసరమో అదే విధంగా నీటి పారుదల సౌకర్యాలు కూడా అంతే అవసరం అని గుర్తించాలి. దీనికి సంబంధించి 1968లో చట్టం చేసినప్పటికి ఇంకవరకు పనులలో సగం కూడా పూర్తి చేయలేదని అందరికి తెలిసిన విషయమే. దీనిని గురించి ప్రభుత్వం పదే పదే మిగతా డబ్బు మేము భరిస్తున్నామని చెబుతున్నప్పటికి రైతులనుంచి కలెక్ట్ చేసిన సెస్సు తప్ప ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం వెచ్చించలేదు. అందువల్ల ఏ విధంగా రైతుల నుంచి సెస్సు కలెక్ట్ చేస్తున్నామో అదే విధంగా మాచింగ్ గ్రాంటు ఇచ్చి నాలు గైదు సంవత్సరాలలో ఆ కార్యక్రమం పూర్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే హామీ మేరకైనా ఈ రెండు మూడు కోట్ల రూపాయిలై గ్రాంటు ఇస్తా రని ఆశిస్తూ ఆ విధంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు ఎన్నో ప్రాజెక్టు లున్నాయి. రాష్ట్రింలో ఏ వంక వెనుకబడిన ప్రాంతం ఉన్నా దానిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. అదే విధంగా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు గోదావరి వాటర్ డైవర్షన్ స్కీము ఎంతైనా అవసర మని గుర్తించాలి. రాయలసీమ డ్రాట్ ప్రోన్ ఏరియా. శ్రీశైలం ప్రాజెక్టు ఇప్పుడు విద్యుత్ ప్రాజెక్టుగానే ఉంటున్నది. కె. సి. పంత్ గారు చెప్పినట్లుగా, కృష్ణానదీ జలాలు గురించి ట్రిబ్యునల్ తీర్పు వచ్చినట్లయితే దానిని ఇరిగేషను పథకాలకు కూడా మళ్ళించవచ్చును. త్వరగా దీనిని ఆలోచించి ఇరిగేషను పథ కాలకు ఆ నీరును ఉపయోగించిన నాడు కవులు వర్ణించే రాయలసీమ రత్నాల సీమ మాత్రమే కాకుండా సస్య శ్యామలమైన పంట భూమిగా మారగలదని ఆ విధంగా మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు. పండిట్ జవహర్లాల్ నెహూౄ నాగార్జునసాగరు వచ్చినప్పుడు ఒక రైతు అన్నాడట- నీవు పెట్టిన దీపమే ఇది అని. దానికి పండిట్ నెహూౄజీ ఎంతో సంతోషించి ఈనాడు కట్టే ప్రాజెక్టులన్నీ దేవాలయాలని వర్ణించారు. ఆ నాడు ఆ రైతు ఏ ఆశతో అన్నాడో ఆ ఆశలను అడియాసలు చేయకుండా వారు కన్న కలలు ఫలించే విధంగా ప్రభుత్వం సత్వరమే ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగించాలని దానికి వారు చేస్తున్న కృషికి అభినందిస్తూ ఇంకా త్వరగా కృషిచేసి పోచంపాడు, శ్రీశైలం, నాగార్జునసాగరు ప్రాజెక్టుల నిర్మా ణం సత్వరమే పూర్తి చేయవలసిందని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు న్నాను. విద్యుచ్ఛక్తి విషయమై చెప్పాలంటె, మేము పత్రికలలో చూచే దానికి అక్కడకు వెళ్ళి చూసేదానికి చాలా తేడా కనిపిస్తున్నది. ఇకముందు ఎక్కడా పవర్ కట్ ఉండదంటూ పదే పదే పత్రికలలో ప్రకటనలు చదువుతున్నాం. గడ చిన నెల 18, 19 తారీఖులలో నేను తెనాలి వెడితే రైతులు అడిగారు—గ్రామా లలో మేము మనుష్యులం కామా, మాకు విద్యుచ్ఛక్తి అక్కరలేదా అని. ప్రయారటీ పరిశ్రమలకు ఇవ్వవలసిన అవసరం ఉంది. దానితోబాటు గ్రామాలలో

ప్రజానీకం కష్ట సుఖాలు దృష్టిలో పెట్టుకోడం ఎంతైనా అవసరం. వ్యవసాయ సవసరాలకు కూడా విద్యుచ్ఛక్తి ఇచ్చిన నాడు ఇంకా శీఘ్రంగా ఉత్పత్తిని పెంచ గలమని అందరికి తెలుసును. విద్యార్థులకు పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. ఏ గ్రామానికి వెళ్ళినా అర్థరాత్రి 12. ఒంటిగంట వరకు కరెంటు లేదనే తప్ప ఉందని తెనాలి తాలూకాలో ఎవరూ చెప్పడం లేదు. ఇటువంటివి దృష్టిలో పెట్టుకుని గ్రామాలకు అసౌకర్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. పాపిరెడ్డి (కవిగిరి) :— అధ్యక్షా, మైనరు ఇరిగేషను, పవరు పద్దులపై పెట్టిన డిమాండ్లు చూడడానికి తృప్తికరంగానే కనపడుతున్నాయి. కాని ఆచరణలో ఎంతవరకు సాధ్యమవుతుందనే నమ్మకం లేదు. ఇప్పుడే సోదరి ఇందిర గారు చెప్పినట్లుగా, పిల్లకాయలు పరీక్షలకు చదువుకోడానికి కూడా కరెంటు లేకుండా ఉంది. వ్యవసాయం చేసుకునే రైతు సకాలంలో పొలాలకు నీళ్లు పెట్టుకోడానికి కరెంటు లేదు. రాజారాంగారు, తాతారావుగారు ఆశాజన కంగా ప్రకటనలు చేసూంటూరు. వాటిని రాబోయే సంవత్సరాలలో కరెంటు కొరత రాదని నమ్మాలి. ఛేర్మెన్‌గారికి రాజరాంగారికి ప్రత్యేకమైన గ్రిడ్ ఏదైనా ఉందేమో కాని శాసన సభ్యుల హాస్టలులో కూడా విద్యుచ్ఛక్తి ఫెయిల్ అవు తున్నది. రైతులు పొలాల్లో నీరు పెట్టుకోడానికి పంప్ సెట్లకు కరెంటు లేదు. వారిద్దరికి మాత్రమే కరెంటు వస్తున్నదేమో తెలియదు. ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలో మొదటిదైనప్పటికి జనాభాలో రెండవ రాష్ట్రమైనప్పటికి, అభివృద్ధిలో మాత్రం మనం అందరికంటె వెనుకబడి ఉన్నామని చెప్పకతప్పదు. విద్యుచ్ఛక్తి తల సరి వినియోగం—పర్ కాపిటా కన్‌సంప్షన్—తీసుకుంటే మనది 60 యూనిట్లు ఐతే పంజాబు 189, మహారాష్ట్ర 169, గుజరాత్ 154, తమిళనాడు 129, కర్నాటక 120—ఈ విధంగా మనకంటే మూడు రెట్లవరకు ఎక్కువ ఉన్నాయి. జనాభా బేసిస్ పైన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ తీసుకుంటే పంజాబు నూటికి నూరు, తమిళ నాడు 99 శాతం, కేరళ 92 శాతం, పంజాబు 78 శాతం, మహారాష్ట్ర 71 శాతం, కర్నాటక 68 శాతం ఉన్నది. మనం 56 శాతంలో ఉన్నాం. గ్రామాల ఎలక్ట్రి ఫికేషన్ శాతం తీసుకుంటే హర్యానా నూటికి నూరు, తమిళనాడు 98 శాతం, కేరళ 98 శాతం, పంజాబు 67 శాతం, మనది 38 శాతం మాత్రమే ఉంది. ఈ విధంగా లెక్కలను బట్టి చూస్తే మనం ఒరిస్సా వంటి చిన్న రాష్ట్రాల కంటె వెనుక ఉన్నామని చెప్పుకోడం సిగ్గుచేటు. కావలసినంత ధాన్యం మనం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాం. కావలసిన నీటి వనరులున్నాయి. లేబరు ఉంది. బొగ్గు ఉంది. ఇంతగా సహజ వనరులున్నప్పటికి వాటికి ఉపయోగించుకోలేక పోతున్నామంటే-విద్యుచ్ఛక్తి తయారు చేసుకోలేకపోతున్నామంటే, వ్యవసాయం అభివృద్ధి చేసుకోలేకపోతున్నామంటే, పరిశ్రమలు అభివృద్ధి చేసుకోలేకపోతున్నా మంటే. కారణాలు ఏమిటో ఆలోచించుకోవాలని కోరుతున్నాను. శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రపంచ బాంకు రుణం ఇస్తుందని రామగుండం సూపర్ థర్మల్ స్టేషను వస్తుందని ఊహా లోకంలో ఉండడం తప్ప ఎంతవరకు ఆచరణలో వస్తుం దనేది సీరియస్‌గా ఆలోచించాలి. కేంద్రంపై వత్తిడి తెచ్చి ఊహలు నిజం కావ డానికి చర్య తీసుకుంటారని కోరుతున్నాను.

మల్టీపర్పస్ రివర్ ప్రాజెక్టులు, మైనర్ ఇర్రిగేషన్ విషయంలో ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలను చాలా చిన్నచూపు చూస్తోంది. నాగార్జున సాగరు ప్రాజెక్టు కోసం ముఖ్యంగా ప్రకాశం జిల్లాలోని వెనకబడిన ప్రాంతాలు కనిగిరి, దర్శి, పొదిలి, కందుకూరు ప్రాంతాలవారు అహర్నిశలు పనిచేసి రాయబారాలు నడిపి శ్రమపడితే ఆఖరికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు కొంత అనుభవంలోకి వచ్చేసరికి ఈ ప్రాంతాలకు ఒక్క నీటిబొట్టుకూడా రావడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అదేమి అని అంటే అసలు నాగార్జునసాగరు ప్రాజెక్టు స్కీములోనే మా ప్రాంతాలు, మా తాలూకాలు లేవని మన ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇదివరకు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండవ దశలో ఈ ప్రాంతాలన్నిటికీ నీళ్లు వస్తాయని చెప్పారు. పెన్నదాకా నీళ్లు వస్తాయని చెప్పారు, కాని ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు చెప్పడంలో అసలు రెండో దశే లేదు, ఒకటే దశ దాంట్లో ఆ ప్రాంతాలు లేవు అని చెబుతున్నారు. దీనివల్ల మెట్ట తాలూకాలకు చాలా అన్యాయం జరుగుతోంది. మొదటినుంచీ ఏ ప్రాంతాలు అయితే నాగార్జునసాగరు నీటికోసం ప్రయత్నం చేస్తున్నారో ఆ నీళ్లు వచ్చి వాళ్లు బాగుపడతామని ఆశించారో వాళ్ళకు మాత్రం వాళ్ళ ఆశలు అడియాసలు అయినాయి. కేంద్ర ప్రభుత్వం కూడా మా ప్రాంతాలను డ్రౌటు ప్రోన్ ఏరియా ప్రోగ్రామ్‌క్రింద గుర్తించి అన్నిటికంటే వర్షపాతం తక్కువ కాబట్టి క్రానిక్ ఫామిన్ స్ట్రికెన్ ఏరియా క్రింద గుర్తించి డి. పి. ఏ. స్కీమ్స్ కూడా అమలు జరుపుతున్నారు. అటువంటి తాలూకాలలో మైనరు ఇర్రిగేషన్ స్కీములు సక్రమంగా చేయడంలేదు. మేజర్ ఇర్రిగేషన్ స్కీములలో ఉన్న ఫలితం రాబోవడంలేదు. శ్రీమతి ఇందిరాగారు చెప్పినట్లు కొన్ని దశాబ్దాలు పోయినట్లయితే అది సహారా డిసర్టు మాదిరిగా అవుతుంది. అనంతపురం మొదలైన జిల్లాలు ఇప్పుడే డిజర్టులు కాబోతున్నాయని కొంతమంది సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. మద్రాసు నీరు తీసుకుపోవాలని ఒక స్కీము ప్రధాని అంగీకరించారు. ఆ స్కీములో కాలువ తీసుకు పోయేప్పుడు కనిగిరి, పొదిలి, దర్శిల మీదుగా ఆ కాలువ తీసుకు పోయినట్లయితే కనీసం నీళ్లు లేకపోయినా వరదలు వచ్చినప్పుడైనా ఆ వరదల నీళ్ళు అయినా కూడా ఈ కాలువలద్వారా ఉన్న చెరువులు ఫీడ్ చేయడానికి దానిద్వారా కనీసం ఒక్క కారు అయినా ఆ చెరువులక్రింద ఉన్న మాగాణికి అయినా పారుదల చేసుకోడానికి అవకాశం ఉంటుంది. మేజర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టుల క్రింద అసలు పంటల పద్ధతి కూడా మార్చాలి. ఉండేవారికి రెండు మూడు పంటలకు కూడా నీరు ఇస్తూ నీరు లేని వారికి నీళ్ళు లేవని చెప్పడం చాలా హాస్యాస్పదం. చాలా దారుణం అయిన విషయం. కాబట్టి ఈ పేటర్న్ ఆఫ్ క్రాప్స్ మార్చి మెట్ట పైరులు పెడితే ఇప్పుడు ఉన్న ఆయకట్టుకంటే డబుల్ చేయడానికి వీలుంటుంది. ఈ మధ్య మంత్రిగారు కనిగిరి, పొదిలి, దర్శిలో యీమధ్య వర్షాలకు తెగిపోయిన చెరువులు అన్నీ చూచి వచ్చారు. మైనరు యిరిగేషన్ టాంక్స్ జిల్లాపరిషత్‌లో ఉన్నాయి. జిల్లా పరిషత్‌లు డబ్బులేక అవి బాగు చేయించడం లేదు అని అక్కడ వున్న రైతులు వారికి చెప్పారు. అవి అన్నీ మైనర్ యిరిగేషన్ (పి. డబ్ల్యు. డి.) తీస్కు

10-10 a.m.

కోవాలి అని వారు ఏకగ్రీవంగా కోరారు. అందుచేత ఆ చెరువులు అన్నీ పి. డబ్ల్యు. డి. తీసుకొని మైనర్ యిరిగేషన్ క్రింద రిపేరు చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. విజయలక్ష్మి (తుని) :—అధ్యక్షా, యిరిగేషన్ మరియూ విద్యుత్ శాఖా డిమాండును సంపూర్ణంగా బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేస్తాను. మనది వ్యవసాయక రాష్ట్రం. కృష్ణా, గోదావరి తుంగభద్ర మొదలైన జీవనదులు ప్రవహించే విశాల క్షేత్రం. ఇది బాగా అభివృద్ధి చెందాలి అంటే యిరిగేషన్‌కి తరువాత ఎలక్ట్రిసిటీకి కూడా మనం ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి. ఎలక్ట్రిసిటీ డిమాండు 12 1/2 పర్సెంటు పెరుగుతుందని అంటున్నారు. మరి వ్యవసాయానికి, పరిశ్రమలకు, డొమెస్టిక్ పర్పస్‌కి ఉపయోగపడాలి అంటే మన ఉత్పత్తిని దీనికి మూడు రెట్లు పెంచితేనే గాని యిది సాధ్య పడదు. విద్యుచ్ఛక్తి సరఫరా చేసే విషయములో గ్రామీణ విద్యుచ్ఛక్తి కార్పొరేషన్ ద్వారా గ్రామాలకు విద్యుదీకరణ జరగాలి. ముఖ్యంగా మూడు డెవలప్‌మెంటు బోర్డుల ద్వారా 6 పాయింట్ల ఫార్ములాలో దీనిని చేపట్టినారు. కాని దానికి గిరిజన ప్రాంతాలలో ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నారు. ఉదాహరణకు మా కోస్టల్ ఆంధ్ర బోర్డులో యింతవరకు గిరిజన ప్రాంతాలలో యీ గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ ద్వారా శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో చేపట్టారే గాని తూర్పు గోదావరి జిల్లా, మిగిలిన వెనుకబడిన ప్రాంతాలలో దీనిని చేపట్టలేదు. అందుచేత దీనికి ఎక్కువ ప్రాధాన్యత చూపించాలి. ముఖ్యంగా మా తాలూకాలో 52 గ్రామాలకు 28 గ్రామాలు మాత్రం ఇంతవరకు విద్యుదీకరించబడ్డాయి. మిగిలిన 14 గ్రామాలు క్లస్టర్ స్కీములో చేర్చబడ్డాయి. అందులో ముఖ్యంగా 8 గ్రామాలు వాటి తాలూకు హెడ్‌క్వార్టర్స్‌కు ఇంతవరకు విద్యుదీకరణ జరగలేదు. నేను కోస్టల్ ఆంధ్ర డెవలప్‌మెంటు బోర్డులో కూడా పదే పదే ఈ విషయాన్ని తీసుకువస్తున్నాను. ప్రభుత్వం ఏలాటి చర్య తీసుకోలేదు. ఈ 8 గ్రామాలు వ్యవసాయ ఉత్పత్తికి అనుకూలంగా మంచి పొటెన్షియాలిటీ కలిగిన గ్రామాలు కనీసం యిట్లాంటి గ్రామాలనైనా దృష్టిలో పెట్టుకోవాలి అని మనవి చేస్తున్నాను. అంతేకాదు యీ గ్రామీణ విద్యుదీకరణ ఇంకా చురుకుగా సాగాలి. అంటే ప్రతి సంవత్సరం వెనుకబడిన తాలూకాలలో కనీసం తాలూకాకు 4 గ్రామాలు అయినా సరే విద్యుదీకరణ చేసినట్లయితే యీ సమస్య సులభంగా పరిష్కారం అవుతుంది అని నేను మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌కి సంబంధించినంత వరకు ముఖ్యంగా కృష్ణమూర్తి నాయుడుగారిని నేను అభినందించవలసి ఉంటుంది. మేము ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న తాండవ కుడికాలువ ఎక్స్‌టెన్షన్ పన్ను ప్రారంభించడమే కాకుండా కొంత బడ్జెటును దీనికి కేటాయించారు. అందుచేత నేను సంపూర్ణంగా వారిని అభినందిస్తున్నాను. కుడి కాలువను మా తాలూకాలో ఉన్న కోలిమేరు మీదుగా ఎస్. గన్నవరం అనే గ్రామం వరకు పొడిగిస్తేనే తప్ప యీ ప్రాజెక్టు క్రింద ఉన్న మా తాలూకా భాగం అంతా కవర్ అవ్వదు. కొత్త ఆయకట్టుదారులకే కాకుండా పాత ఆయకట్టుదారులకు కూడా న్యాయం చేయాలి. అంటే కాలిమేర మీదుగా ఎస్. గన్నవరం వరకు దీనిని పొడిగించాలి. మిగిలిన యిరిగేషన్ భాగమూ అంతా టేన్ ఫెడ్ టాంక్స్ ఉన్న భాగము. 15

టాంక్స్ ఉన్నాయి. అవి అన్నీ కూడా వర్షాధారము మీద ఆధారపడి ఉన్నాయి.
ఇది పూర్తిగా మేటవేసి సిల్టుతో నిండిపోయి ఉన్నాయి. వెంటనే సిల్టు క్లియర్
చేస్తే తప్ప మాకు అక్కడ వాటరు స్టోరు చేయడానికి సరి అయిన అవకాశాలు
లేకుండా పోతున్నాయి. సిల్టు క్లియరెన్సు కోసం బుల్‌డోజర్సును శాంక్షన్
చేయాలి. మెయిన్‌టెనెన్సు కోసం యార్డుస్టిక్‌కి 7.50 యిస్తున్నారు ఇది ఏ
మాత్రం సరిపోవడం లేదు. దానికి స్పెషల్ కన్సిడరేషన్ ఇచ్చి ఎక్కువ బడ్జెటు
కేటాయించాలి. మా తాలూకాలో మేజరు సోర్సను పంపా రిజర్వాయరు
క్రిందకు కూడా వస్తుంది. ఈ రిజర్వాయరు నిర్మాణం ప్రారంభించినప్పుడు ఒక
పొరపాటు జరిగింది. ఈ పొరపాటు కేవలం యింజనీరింగ్ వారిది. ఒక ఎడమ
కాలువ కూడా త్రవ్వుతామని వారు నిర్మాణం ప్రారంభించిప్పుడు అన్నారు. కాని
యీ ఎడమ కాలువను నిలిపివేసి ఫ్లడ్ ఏరియాలోకి డి 8 కాలువ అని ఒక కాలు
వను త్రవ్వించారు. దానివలన మా తాలూకా ఆయకట్టుకు ఏమాత్రం ఉపయో
గము లేదు. పైగా యీ కాలువ ఫ్లడ్ ఏరియాలోకి పోవడం వలన ప్రాజెక్టు
నుంచి వచ్చే నీరు అంతా కూడా వేస్ట్ అయిపోతుంది. అందుచేత వెంటనే అక్కడ
ఒక హైలెవెల్ చానల్ నిర్మించాలి. ఈ డి 8 కాలువ స్లూయీస్ హెడ్, హాల్
హెడ్ ప్లస్ 79 ఉంటే ఆ టాంక్స్ అన్నీ కూడా ప్లస్ 70 ఉన్నాయి. లెవెల్స్
కుదరక పోవడం వల్ల అది మాకు ఉపయోగకరంగా లేదు. తాండవ రిజర్వా
యరు క్రింద బుద్దవరం వద్ద ఒక అనకట్ట నిర్మించాలని 1962 లో ఒక ప్రపోజల్
వచ్చింది. కాని అక్కడ సాధ్యపడదు. పోతిమేరు వద్ద ఒక అనకట్ట నిర్మిస్తామని
యింజనీరింగ్ డిపార్టుమెంటు వారు ఒక ఎస్టిమేటు పూర్తి చేసి 1968 లో ఒక
కాగితం మాకు పంపించారు. ఇంతవరకు అది పెండింగులోనే ఉండిపోయింది. దానిని
చేపట్టినట్లయితే కుడి ప్రక్క ఎకరాలు ఎడమ ప్రక్క 600 ఎకరాలు ఇర్రిగేట్ అవ్వ
డానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. కాబట్టి తాండవా రిజర్వాయరువద్ద ఈ చిన్న
అనకట్ట తప్పకుండా చేపట్టాలని మనవి చేస్తున్నాను ఇపుడు మన ముఖ్యమంత్రిగారు,
ఇరిగేషన్ మంత్రిగారు చిన్నచిన్న ఇరిగేషన్ పనులు ఎక్కువగా చేపడతాము,
చిన్నచిన్న ప్రాజెక్టులు ఎక్కువగా నెలకొల్పుతాము అని స్టేట్‌మెంట్ ఇస్తున్నారు
కాబట్టి దీనికి ఎక్కువ ప్రాధాన్యత చూపించాలని మనవి చేస్తున్నాను. తాండవ
రిజర్వాయరులో ఉన్న ఎక్సెస్ వాటర్‌ని అంతా కూడా పంపా రిజర్వాయరు 10-20 a.m.
లోనికి మళ్ళించినట్లయితే దీనిని డెవలప్ చేసుకోడానికి ఎక్కువ అవకాశం మాకు
ఉంటుంది. లేకపోతే ఎక్సెస్ వాటర్ అంతా అనవసరంగా సముద్రంలోనికి వెళ్ళి
పోతుంది. కాబట్టి దానిని పంపారిజర్వాయరులోనికి మళ్ళించాలి. పంపా రిజర్వా
యరు ప్రారంభిస్తున్నప్పుడు దానికి సత్యనారాయణ సాగర్ అని పేరు పెడతా
మని నిర్ణయించారు. కాని రిజర్వాయరు పూర్తి అయిన తరువాత ఏమి అను
కున్నారో ఏమో పంపారిజర్వాయరు అనే ఉంచారుగాని పేరు మార్చలేదు.
మాకు సత్యదేవుడు సన్నిధానంలో ఉండడంవల్ల దేవుడుకి ఆగ్రహం వచ్చిందో
ఏమో తరచు మేము కరువు కాటకాలకు గురి అవుతున్నాము. అందుచేత పంపా
రిజర్వాయర్‌కి సత్యనారాయణ సాగర్ అని పేరు మార్చితే సబబుగా ఉంటుందని
మనవి చేస్తున్నాను.

శ్రీమతి శ్రీ రాజ్యలక్ష్మమ్మ (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, ఇరిగేషను విద్యుచ్ఛక్తి డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలను చెప్పదలచుకొన్నాను. నాగార్జునసాగర్ కి ఈ సం. రం కొంత ఎక్కువ డబ్బును కేటాయించడం ముదావహము. దీనివల్ల పనులు చాల చురుకుగా జరుగుతాయి. మనము కంట్రాక్టర్లను, కూలివారిని ఏర్పాటు చేయడంలో కొంత అలస్యమవుటవల్ల పని వెనుకబడుతున్నది. ప్రభుత్వం తగిన చర్య తీసుకొనక పోయినట్లయితే మనము తలపెట్టిన ముఖ్య ప్రాజక్టుల నిర్మాణములో కొంత కాలయాపన జరుగుతుందేమో అని అనుకొంటున్నాను. మా ఏరియాలో నాగార్జునసాగర్ నీరు జూన్ నాటికి 80,000 ఎకరాలకు, డిసెంబరు నాటికి 70,000 ఎకరాలసాగుకు నీరు వస్తుందని మేము భావిస్తున్నాము, కంట్రాక్టర్స్ విషయములోను, కూలీల విషయము లోను ప్రభుత్వము చర్య తీసుకోకపోతే అప్పటికి నీరు వస్తుందా రాదా అనే భయము ప్రజలకు కలుగుతున్నది. నాగార్జునసాగర్ కాలువ క్రిందకు రాని మెరక ప్రదేశాలున్నాయి. వాటికి లిఫ్ట్ ఇరిగేషను సౌకర్యము ద్వారా సహాయ పడాలని కోరుతున్నాను. దీనికి 6 పాయింటు ఫార్ములా క్రింద యిచ్చిన డబ్బు చాలడంలేదు. వెంటనే దీనికి కొంత కేటాయించి లిఫ్ట్ ఇరిగేషను స్కీములకు సహాయపడాలని మనవిచేస్తున్నాను. మున్నేరు ఎగువ ప్రాంతములో లిఫ్ట్ ఇరిగేషను పెట్టడంవల్ల దిగువ ప్రాంతపు రైతులు నీరు చాలక చాల యిబ్బంది పడు తున్నారు. ఎగువ భాగములో నాగార్జునసాగర్ కాలువ మున్నేటిలో కలిపించిన రైతులందరిని కొంతవరకు నిలబెట్టినవారవుతారు కనుక వెంటనే అది జరిపించా లని కోరుతున్నాను. టెయిల్ ఎండ్ గ్రామాలు చాల యిబ్బంది పడుతున్నవి. యల్.యమ్.బి.ల నుంచి లోన్సు తీసుకొని అటు మెట్ట ప్రాంతము కాక, ఇటు మాగాణి ప్రాంతము కాక చాల ఇబ్బంది పడవలసివస్తున్నది. కనుక టెయిల్ ఎండ్ లో కాలువను సరిచేయవలసిన అవసరం వుంది. జలవిద్యుత్తు ప్రాజక్టు అయిన పులిచెంతలను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాను. విద్యుత్తు లేనిదో ఏ ఇతర ప్రాజక్టు మొదలుపెట్టినా ప్రయోజనం లేదు. విద్యుత్ శాఖవారు ఇంకా కొంత బలవత్తరమైన ప్రయత్నము చేసి కేంద్రమునుంచి గాని, వరల్డ్ బ్యాంక్ నుంచి కాని డబ్బు తెచ్చి పూర్తి చేయకపోతే అలస్యమవుతున్నకొద్దీ ఎక్కువ డబ్బు కేటాయించవలసిన అవసరం ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. మా ఏరియాలో సన్నకారు రైతులు చాలమంది బావులకు, చిన్నతరహా మిల్స్ కి అగ్రిమెంట్స్ యిచ్చి ఆర్థిక, రాజకీయ బాధలవల్ల కనెక్షన్స్ తీసుకొనలేకపోయారు. అన్ కనెక్టెడ్ సర్వీసెస్ కి మినమమ్ ఛార్జెస్ రద్దు చేయాలని మరీ, ప్రభుత్వాన్ని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ యన్. వెంకటరత్నం :—అధ్యక్షా, నదులలోని నీరంతా సముద్రము లోకి పోతున్నదని ప్రాజక్టులు కడుతున్నాము. ప్రాజక్టులు కట్టినా చాలా భాగము నీరు వేస్ట్ అవుతోంది. నీటి ఉపయోగమును గురించి నేర్పుకొనవలసిన దానిపైన గవర్నమెంటు ఏమీ శ్రద్ధ తీసుకోవడం లేదు. పంజాబు, హర్యానా రాష్ట్రాలు ఎక్కువ పెర్సంటేజి వాటరును వినియోగము చేసుకొంటున్నారు. మనకు పెర్సం టేజి ఆఫ్ యూసేజి చాల తక్కువగా వుంటున్నది. కోట్ల రూపాయిల ఖర్చుపెట్టి

ప్రాజక్టులు కట్టినా సరియైన పద్ధతిలో నీటిని ఉపయోగించుకొనలేక పోతున్నాము. దానికి స్కీములున్నవని చెబుతున్నారు. ఇంతవరకు ఏ స్కీము అమలు పరిచినట్లు లేదు. కనీసము స్టెబిలైజేషను జరగలేదు. కొత్తగా కాలువలు వచ్చిన చోట టెయిల్ ఎండ్‌లో వున్న కొన్ని గ్రామాలను చేర్చారు టెయిల్ ఎండ్‌లో ఆయకట్టులో చేర్చినవాటికి నీరు రాదు. ఆయకట్టులో చేర్చని గ్రామాలకు నీరు వస్తున్నది. ఏ గ్రామానికి వస్తున్నది, ఏ గ్రామానికి రావడంలేదు పరిశీలించి ఆయకట్టు స్టెబిలైజేషను చేయవలసిన అవసరం వుంది. నీరువచ్చే గ్రామాలను ఆయకట్టులో చేర్చడం, నీరు రాని వాటిని మినహాయింపు చేయడమనేది జరగాలి. నా నియోజకవర్గంలో కొర్నిపాడు, లాం గ్రామాలు కాలువకు టెయిల్ ఎండ్‌లో వున్నాయి. కాలువ వచ్చినప్పటినుంచి వెట్ ఇర్రిగేషనుకు అనుకూలముగా పొలాలను బాగు చేసుకొనడానికి యల్.యమ్.బి.లు డబ్బు యిచ్చారు. ఆ డబ్బుతో మాగాణికి అనుకూలముగా చేసుకొన్నారు. పల్లము చేశారు కాబట్టి డ్రై క్రాప్స్ పండవు. నీరు రాదు కాబట్టి వెట్ క్రాప్స్ పండవు. ఆయకట్టులో చేర్చారు కనుక వెట్ అసెస్‌మెంటు యివ్వాలని రెవిన్యూ డిపార్టుమెంటు వారు లాండ్ రెవిన్యూ వసూలు చేస్తున్నారు. నీరు యివ్వండి, వెట్ అసెస్‌మెంటు కడతామని రైతులు 8 సంవత్సరాలుగా పిటిషన్స్ పెట్టుకొంటున్నారు. ఈ పాటికి 1000 పిటిషన్స్ అయిన కలెక్టరుకు పెట్టివుంటారు. ఇంతవరకు వారి బాధ తీర్చినవారు లేరు. లాం గ్రామమునకు మురుగునీరు వస్తున్నది కాబట్టి వారికి నీరు అక్కర్లేదు అంటున్నా మురుగు వస్తున్నది కాబట్టి వెట్ అసెస్‌మెంట్ వేస్తామంటున్నారు. నీరు అనవసరముగా ఇస్తున్నారు. పంటలు పాడైపోయినవని చెప్పినా ఏమీ మార్గము కన్పించడం లేదు. ప్రభుత్వము ఎంతో ప్రోగ్రెసివ్‌గా చేస్తున్నది. మన అదృష్టము కొద్దీ మంచి మంత్రులు దొరికారు ప్రజలనుంచి విజ్ఞప్తులు వెడితే వింటున్నారు. ఉన్న లోపాలను మాత్రం చెబుతున్నాను. చేసినంతవరకు బాగా చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీకి సంబంధించి నేషనల్ పాలిశీలోనే చాల పెద్ద లోపము వుంది. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎలక్ట్రిసిటీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఎవరి ఉపయోగం కోసము ప్రొడ్యూస్ చేస్తున్నారు అంటే ధనికుల కోసము, పరిశ్రమలకు ఉపయోగపడే పద్ధతిగా వుంది తప్ప మామూలు కన్‌స్యూమర్స్‌కి, అగ్రికల్చరిస్టులకి పనికివచ్చే పద్ధతిలో కన్పించడం లేదు. ఇండియా మొత్తముమీద వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రొడ్యూస్ చేసిన పవర్‌లో 61.7 శాతం పరిశ్రమలకు పోతున్నది. మిగిలినది మిగతావారు పంచుకోవలసి వస్తున్నది. పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌కు ఎన్ని సౌకర్యాలు కల్గిస్తునా. తక్కువ రేటును విద్యు 10-30 a.m చ్ఛక్తి ఇస్తూవున్నా వారి వద్ద ఫిల్ఫరేజ్ జరుగుతూనే వుంది, మంత్రిగారు 8.9 పైసల నుండి 11 పైసలకు పెంచామని చెబుతున్నారు. ఇది మన స్టేటులోనే కాదు, అది నేషనల్ పాలసి కనుక అలా చేశారు. కన్స్యూమర్ నుండి 36, 40 పైసలు వసూలు చేస్తున్నారు. ఎగ్రికల్చర్‌కు అయినా తగ్గించండి అని అడిగితే ఏము రూరల్ ఎలక్ట్రిఫికేషన్ పనులు ఎక్స్‌టెండ్ అవుతున్నాము. అని పల్లెలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తున్నప్పుడు ఆ ఖర్చులు భరించాల్సివుంటుంది కనుక తగ్గించడానికి వీలులేదని అంటున్నారు, పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌పై రేటును పెంచవచ్చును కదా. వారిపై పెంచి పేదవారిపై తగ్గింపవచ్చు. మన ప్రస్తుత పాలసి

వున్నవారికే సహాయం చేసే పాలసీగా వుంది. కన్స్యూమర్సును చాలా ఇబ్బంది పెడుతున్నారు. ఎక్కడైనా ఒక కన్స్యూమర్ రిస్ట్రిక్షన్ వున్న రోజుల్లో ఒక యూనిట్ ఎక్కువ వాడితే సిబ్బంది వచ్చి ఇబ్బంది పెట్టిన కేసులు వున్నాయి. వనపర్తి 6 లక్షల రూపాయల విలువ చేసేంతగా ఫిల్ఫరేజ్ చేస్తే ఏం చేశారు? ఆ ఆఫీసర్స్ ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. బిల్స్ పే చేయటానికి పెడితే అక్కడ లిమిటెడ్ అవర్స్. అయిదు నిమిషాలు ఆలస్యం అయినా బిల్స్ తీసుకోరు. వారు కట్టటం మర్చిపోతే వెంటనే వచ్చి కరెంట్ కట్ చేస్తున్నారు. ఇటువంటి సాధకబాధకాలను చెప్పుకున్నా వినేవాడు లేదు. కన్స్యూమర్ వెల్ఫేర్ చూడటానికి అనేక సూచనలు ఇదివరకే చేయటం జరిగింది. కన్స్యూమర్ పట్ల ఎలక్ట్రిసిటీ బోర్డు షైలాక్ పాలసి మాదిరి కాకుండా లిబరల్‌గా వుండాలనిచేస్తున్నాను, ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార దృష్టితో నడుస్తున్నది కాని ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో నడపడం లేదు. అటువంటి దృష్టిని మార్చుకోవాలని మనవిచేస్తున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి చిన్న చిన్న ట్యాంక్స్ చాలా వున్నాయి. మంత్రిలు కూడ మంచివారు వున్నారు. కాని ఈ విషయంలో కోఆర్డినేటెడ్ స్కీమ్స్ లేవు. చాలమంది పేదలు టాంక్ బెడ్స్ ఆక్రమించుకున్నారు. ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రశక్తి వచ్చినప్పుడు అనే స్థలాలు వారికి ఇస్తే ఆయకట్టుకు ఇబ్బంది కలుగుతుంది. నా నియోజకవర్గానికి సంబంధించిన వాటి గురించి పిటిషన్ ఇచ్చాను. అక్కడ చెరువుల క్రింద బ్రేక్ చేసిన వాటిని పూడ్పించి ఆ ఆయకట్టుకి నీరు ఎలా చేయాలి టాంక్స్‌ను మరమత్తు చేయాలని కోరుతున్నాను.

**Sri A. Sriramulu (Eluru);** -Mr. Speaker. we are considerin to-day, two important subjects, Irrigation and Power. I have said i this House more than one occasion there is total anarchy in Irrigatio planning. Every time when we get this budget. we are told that th Government has spent 10 to 15 crores on Nagarjunasagar Project an the balance of work should be done is nearly 100 crores. This, w have been seeing for the past two years, Last time I request th Minister to present a performance budget. Unfortunately it has no been done. That is I don't wish to get into this subject of Irrigation because it is the main source of Irrigation. Everybody here will b exercising in futility if we try to comment upon Irrigation either o planning or on execution. So, I wish to confine myself to powe which is perhaps more important than Irrigation. I have some hop because, to-day I am trying to make some comments on the administra tion of Electricity Board and the way how subject is hanging at th Government level. I am doing this with the hope that atleast som of the suggestions will receive attention of the Electricity Board an also of our Power Minister. Firstly we are asked to vote for Rs. 10 crores, Rs. 25 crores to be spent by the Government and Rs. 81 cror to be spent by the Electricity Board. We are not able to understan the activities of the Board works contemplated by the Board, the wa the Board is conducting its management and its affairs. I invite yo kind attention to Section 61 of the Electricity Act. This is a Centr Enactment The Electricity Board and also our State Governme are also governed by this Act. According to Section 61, in Februa each year the Board shall submit to the State Government a stateme

in the prescribed form of the estimated capital and revenue receipts and expenditure for the ensuing year. This shall include a statement of salaries and so on and so forth. The State Government as soon as may be after the receipt of the said statement, cause it to be laid on the Table of the House and the said statement shall be open to discussion but shall not be subject to vote. The object of the particular section is to enable the Legislaure to have a correct appreciation of the working of the Electricity Boarde. Every year in February the Electricity Boord will have to submit its financial statement to the Government and the Government in turn will have to place a copy of the financial statement on the Table of the House as soon as possible. I am sorry to bring to your notice that on 4-2-76 the annual Financial Statement for 1975-76 has been placed and for the year 1976-77 it has not been placed and I don't except our Power Minister to place it before the session ends before this year ends. That is why we hve been deprived of the right to understand the working of the Electricity Board. I don't know how there can be flagrant violation of a statuatory obligation on the art of the Government· I want the Power Minister to explain this as to why this particular statutory obligation cast upon him under section 61 of the Electricity Supply Act is not followed. These rules are made by the Board voluntarily and it is the obligation of the Board to implement and respect the rules which it has formulated. An annual report of the operations will have to be placed as soon as March is over or at any ratebefore September of that particular year. Till now such report is placed on the Table. That is how we have been kept in the dark all hese years. I consider that this is a matter of privilage. It is showing utter disregard to the statutory obligations and dignity of this House. The power Minister will have to explain, because, it is his responsibility.

Now let us look at the Electicity Board. I am sorry to make a comment. We have the power Board without adequate Power. We have Power Minister who is absolutly powerless. We have the Ministry which has an ambitious progamme of industrialization with a power breakdown, load shedding and all sorts of things connected with it. This, in a netshel, is the position of power in this particular State to-day. Even yesterday there was load-shedding but the reports are so inspiring and our Minister's statement is also so inspiring and exhilarating that the power position is going to be very satisfactory. Does not matter. Let us look at the constitution of the Board. The has to be constituted by the Government in a particular fashions. Very recently in the conference of power Ministers held in Delhi, it has been agreed that ths Board will have to be streemlined and professionalised. It means more and more technical persons will have to be put on the Board The appointment, the constitution of the Board in the State has been done on an adhoc basis and no permanent arrangement seem to be made either to streemline the Board or to professionlise it. This is a very important factor which should have received the attention of the Governmedt, because in the 20 point programme of the 10-40 a.m.

Prime Minister one point relates to stremlining and professionalising and increasing electricity as far as the total economic development is concerned. As far as the information is avialable with me, let us look at the financial position of the Board as to whether.This Board is really capable of taking upon itself the responsibility of spending Rs, 81 crores usefully and reach the targets This is a matter which this House is very much concerned and it should be informed. The fixed assests of the Board are of the value of Rs. 340 crores and all these are represented by barrowings, assets transfered by Government to the Electricity Board, loans given by the Government to an extent of Rs. 158 crores, public barrowings of Rs. 57 crores REC loan of Rs. 130 crores Voluntary loans of Rs. 3 crores and LIC loans of Rs. 18.5 crores (by mortgaging all our assets), It means the Electricity Board has absolutly no capital of its own. It is simply surviving and it want to flourish on barrowed capital. This is something which Iam not able to understand as to why the Government should not take an initiative to invite equity capital as to why this should not be run as a commercial undertaking, as to why the Government should simply burden this Board with unbearable loans. This is the point which the Governmsnt will have to seriously consider. Whether any commercial undertaking can survive on borrowed capital indefinetly with any hope of progress. The interest due to the Government on loans let by it Rs.34.63 crores and the accumulated losses upto 74 comes to Rs. 34 crores. It means, the Electricity Board to-day is intend to the tune of Rs. 68 or Rs. 70 crores, While this is the position, I expect the Electricity Board to think of a dynamic financial management. We have a Member, Accounts, and he will have to advice the Electricity Board on financial planning, on execution and ways and means of raising resources or improving the economy of the Board. Unfortunately though the Member, Accounts, has been there, the Electricity Board has appointed another gentleman as financial adviser. This is obsolutely unnecessary, unwarranted and they are trying to create more tiers between the decision taking authority and people who offer subjects for decision. It means, the Member, Accounts is not exercising the responsibility that has been cast upon him and he is trying to simply pass it on another gentlemen. To say that the Board is not having a dynamic financial management, I quote one illustrative example. On 1-4-74 the Board was having a balance of Ks. 8.66 crores. It is not a wise policy of any undertaking to have any cash balance, This amonnt of Rs. 8.66 crores should have been usefully invested either on rural electrification Programme or on some other project. Unforunately that cash balance was there. The Board seems to take pleasure in depositing the amount in bank and drawing a small interst while by

mortgaging its own assets it has been borrowing from L.I.C. at fantastic rate of Interest. I am quite sure that on 1-4-74 also the cash balance must be of the order of Rs. 9 crores or Rs. 1/2 crores. This is certainly not a wise policy of financial management. Coming to personel management we have vacancies of 5 or 6 posts of Superintending Engineers, about 20 posts of Divisional Engineers, about 150 posts of Assistant Engineers about 250 posts of Junior Engineers in addition we have 30 posts of Deputy Chief Accountant which are vacant Chief Accountants posts are about 5 and accountants about 1/3rd. So many posts have been kept vacant and if it is the intention of the Board to reduce the staff, some other arrangements will have to be made and keeping the posts vacant for such a long time will not improve the effiiciency of the Board, on the other hand it will adversely affect, its working. I want the Power Minister to tell me. While all these vacancies have been kept vacant one Superintendent Engineer who was to retire in 1974 was given extension of service. On more than one occasion the Chief Minister has made a policy statement that no extension would be given to persons retiring from service but extension was given and during extension he was promoted and later he was re-employed. I am only quoting one example of contrast while so many faosts haye been kept vacant. In this particular cadre a sort of special pvour seems to have been extended. It would be very interesting for the members of this House to knowas to why this special favour or special concession has been given.

Coming to the performance, let us look at the rural electiification programme. In 1970-71. 994 villages were electrified, in 1972-73, 1158 villages were electrified, in 1972-73, 592 villages were electrified, in 1973-74, 418 and in 1974-75, 217 villages were electrified. This is the progress which we have been able to achieve. Right from 1971-72 when it was 1,158 we have now come down to 217. It means, we are coming down and we are not going up. It will be very interesting to know that under the Six Point Formula six crores of rupees were provided for village electrification. The Electricity Board is not able to spend anything more than Rs. 1 1/2 crores. The balance has been diverted for some other purpose. The Minister will have to explain to this House as to how this special grant which has been earmarked for rural electrification under Six Point Formula has been diverted on someother project. Now, Sir, I come to stores purchase. Our stores has been depleted. There is no material in stores. Absolutely stores are not available.

Coming to tariff, I do not know why the Electricity Board is so crazy to increase 40%. According to section 67 of the Electricity Act, the Board can only pay an interest to the Government even when there is a surplus after meeting its expenses. It must be the 10-50 a.m.

interest of the Government to insist on a revision of the tariff, so that the Electricity Board is in a fit condition, fit position to pay interest to the Government. I wonder as to why the Electricity Board should take this initiative of revising the tariff with a view to pay interest to the Government and ultimately who is being penalised? It is the consumer that is being penalised. It is the industry which is getting penalised. It is going to be a sort of disincentive for the growth of industry. The Board and the Government together will have to review the situation with a view to bring it down. because it hasabsolutely no rationale. It may be argued that the price of coal has gone up. Again that is an inherent contradiction. The Singareni colleries is a public sector concern and it simply go on escalating the price of coal and the Electricity Board is going on escalating its own tariff and ultimately this is going to become a vicious circle and since that is also a public sector concern and this is also a public-sector concerned, a sort of co-ordination in regard to pricing policy must be evolved, otherwise, our economy will collapse. Now, the Chairman of the Electricity Borad is trying to modernise the administrative set-up of the Electricity Board. For this purpose they have taken the service of the Administrative Staff College and they have paid a consultancy fees of Rs. 5 lakhs. I very much wonder why such a huge amount has been paid for the service of the Administrative Staff College. Does not matter even if it is an expensive affair. According to the Electricity Board Act the Board can oppoint consulting engineers. It cannot appoint consultancy services for administrative reform. However, if an investment of Rs. 5 lakhs is likely to result, is likely to bring forward better results it can be understood. The main feature of the reform that is contemplated is computerisation, automation. We have a huge force and a huge number of educated unemployed persons roaming about in the streets. This is going to create a sort of Law and Order problem. This is leading to a sort of tension. When that is the background, is it desirable, or is it advisable on the part of Electricity Board to immediately jump to computerisation or automation and deprive or cut down the employment potential that is generated by wasting this money. I want the power Mintster tell me by investing nearly Rs. 100 crores, what is the additional employment potential he is going to generate? Every rupee that we invest and work must certainly bring forward some sort of an additional employment potential. Now, finally the wages paid to the staff of the Eleetricity Board are far less than those paid to counterparts in the Government service. This aspect has to be looked into. Finally I suggest that the equity per capital must be invited and since projects execution is getting delayed, I suggest setting-up

of a Construction Corporation for power projects so that Corporation can speedily execute. Decentralisation of power now the Chairman of the Board is taking upon himself to much of the responsibility and he is straining himself. It is absolutely essential that the power should be decentralised and many others will have to shoulder this responsibility. Regarding reduction of tarrif and workers' participation, this is very essential feature and in States like Maharashtra it has already been implemented. It must be implemented in our State as well. Wage revision, stopping of automation these are some of my suggestions which I offer with the hope that atleast these suggestions will be considered by the Power Minister and the Electricity Board. Thank you.

కుమారి యం. కమలమ్మ (నక్రేకల్):—అధ్యక్షా, నీటిపారుదల శాఖ మంత్రిగారు, ఎలక్ట్రిసిటి మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను. ఒక సామెత వుంది. అమ్మను అడిగితేగాని అన్నం పెట్టదని. పిల్ల ఏడిస్తేగాని పాలు యివ్వదని. మా నల్లగొండ జిల్లా పరిస్థితి : మాకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు వుంది. కాని నేను ఎన్నిక అయినప్పటినుండి నాగార్జున సాగరు హైలెవలు ఛానల్ గురించి చెబుతూ వచ్చాను, పోయిన సంవత్సరము ముఖ్యమంత్రిగారు, తప్పకుండా దానిని సర్వే చేయించి దాని స్వరూపం ఎలా వుంటుందో చూస్తామని చెప్పారు, రాజారావుగారికి అప్పగించామన్నారు. కాని యింతవరకు ఏమీ లేదు, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింది 9.2 లక్షలు రావలసి వుంది. కాని లోకలైజేషన్ అయిన తరువాత కూడా 7. 2. లక్షలకు వచ్చింది. యింకా 2 లక్షలు రావలసివుంది 10 టి. యం. సి. నీరు రావలసినటువంటిది. హైలెవల్ ఛానల్ వస్తే దాని ద్వారా మాకే గాదు ఖమ్మం జిల్లాకు కూడా సౌకర్యం కలుగుతుందని మనవి చేస్తున్నాను. దానికి యీ రోజు తప్పకుండా జవాబు చెప్పవలసిన అవసరం వుంది. లేకపోతే మళ్లీమళ్లీ ఏదో రూపములో చెప్పవలసి వస్తుంది, శ్రీశైలం గురించి, జూలై 70 లో కృష్ణా ట్రిబ్యునల్ వచ్చినప్పుడు మొట్టమొదట స్కీము ఏమంటే 250 మైళ్ల పొడవు ఎడమ కాలవ రావలసిన పరిస్థితి వుండినది, ఆ ఎడమ కాలవలో మాకు 1.50 టి. యం. సి. నీరు రావలసివుంది, అది పట్టించుకోకుండా 40 టి.యం.సి.తో కుడి కాలవ గురించి సర్వే చేస్తున్నారు. నల్లగొండ జిల్లా రాళ్ల ప్రదేశం, వెనుకబడిన జిల్లా. కృష్ణా బేసిన్‌లోనే ఆ నీరును వాడకుండా ఎక్కడో పెన్నారు వరకు తీసుకువెళ్లడానికి సర్వే చేస్తున్నారు. తెలంగాణాలో నీటి సౌకర్యం లేదని ప్రతి వారికి తెలుసు, కాబట్టి దీనిని మరచిపోవడం మంచిది గాదు, ఒకసారి చెప్పినప్పుడు 80 మైళ్ల టన్నల్ కావాలన్నారు, సీ లెవల్ 8.25 వుంటే నల్లగొండ వచ్చేసరికి 7.50 కు తగ్గు వస్తుంది, మూసి ప్రాజక్టులో వర్షం పడినప్పుడే మా మూసి నిండుతుంది. అప్పటివరకు నిండదు. 120 మైలు మీద క్రాసింగ్ చేయవలసి వస్తుంది. శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ 120 మైలు క్రాసింగు అయి మూసీ నదిలో పడుతుంది, యిప్పుడు మూసీ నది ఎండిపోయినది. ఐడిల్ ప్రాజక్టుగా వుంటున్నది. వెంటనే సర్వే చేయించి ఎంతవరకు సాధ్యపడుతుందనేది చూడాలి, నేను పి యు సి లో మెంబరుగా వుండి పంజాబు వెళ్లినప్పుడు అక్కడ 10-50 a.m.

టన్నల్‌ను చూశాను. జీలం చినాబ్ నదులను కలుపుతున్నది, 50 కి. మీ. వుంది ఆ టన్నల్, ఎలా చేశారంటే నేషనల్ ప్రాజక్టు అంటారు. మనది నేషనల్ ప్రాజక్టు ఎందుకు కాకూడదు ? సెంట్రల్ గవర్నమెంటు మీద వత్తిడితీసుకు వచ్చి యిది ఎందుకు చేయకూడదు ? మాకువచ్చే నీటి సౌకర్యాన్ని వదలిపెట్టి కుడి కాలవ సర్వే చేయించడం ధర్మం గాదు. వెంటనే శ్రీశైలం ఎడమ కాలవను సర్వేచేసి ఏదో ఒక స్వరూపానికి తీసుకురావలసి వుంటుంది. పది కి. మీ. కావచ్చు, వంద కి.మీ. కావచ్చు, ఏదైనా స్వరూపం తీసుకువస్తే బాగుంటుంది. మా నల్గొండ జిల్లాలో ఏడు ప్రాజక్టులు వున్నవి, కాని ఏ ప్రాజక్టులో నీరు లేదు. నాగార్జున సాగరు వెడుతుంది, ఒక తాయీకాను పూర్తిచేసి యింకొక తాలూకాలో సగం పోతుంది. మా జిల్లాకే గాదు ఖమ్మం జిల్లాకు కూడా సౌకర్యం వుంటుంది. పోచంపాడు ప్రాజక్టు వచ్చినప్పుడు మొట్టమొదట వేసుకున్నది, కుడి కాలవ మూసీలో పడాలని, అది చేయలేదు. వరంగల్‌కు తీసుకువెడుతున్నారు, మొట్టమొదట ప్లానింగులో మాకు సంతృప్తికరంగా చూపించారు. రెండవసారి తుడిచివేశారో ఏమి చేశారో తెలియకుండా పోతున్నది, దయచేసి, నాగార్జునసాగరు, శ్రీశైలం, పోచంపాడులకు సంబంధించిన నేను చెప్పినటువంటి పాయింట్సు అన్నింటికి మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను. ఇక కరంటు విషయం, మా గ్రామాలకు సంబంధించి ఒక పోల్, రెండు పోల్స్ అయితే సరిపోయే పరిస్థితి వుంది, తొందరగా వేయమంటే పోల్ వుంటే వైరు వుండదు, వైరు వుంటే పోలు వుండదు, స్మాల్ ఫార్మర్సు డెవలప్‌మెంటు స్కీము క్రింద దీనిని తీసుకొని ఒకటి, రెండు పోల్సు వుండే చోట టేకప్ చేస్తే బాగుంటుంది, గ్రామం ప్రక్కనుండి లైను వస్తుంది, ప్రజలు కరంటు వచ్చిందని సంతోషపడుతారు. కాని వెంటనే యివ్వరు, లైను వచ్చిన తరువాత కూడా ఒక సంవత్సరము పొడిగింపు చేస్తారు, అలాగ కాకుండా వెంటనే ఆ గ్రామానికి వచ్చినప్పుడు పూర్తిగా యివ్వడానికి ప్రయత్నం చేయాలని చెబుతూ యీ డిమాండును బలపరుస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి బి. కళావతి (మాడుగుల) :—అధ్యక్షా, ఇరిగేషను మీద ఎలక్ట్రిసిటి మీద ప్రవేశపెట్టినటువంటి డిమాండ్సును బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను మేజరు యిరిగేషను ప్రాజక్ట్సు ఎప్పుడో మొదలు పెట్టినవి వున్నవి, కొత్తగా మొదలుపెట్టినవి లేవు. ఎంతో కాలమునుండి కృష్ణా గోదావరి నదీ జలాలకు సంబంధించి వున్న తగాదాలను ధైర్యంగా ముందుకు వచ్చి పరిష్కరించినందుకు ముఖ్యమంత్రిగారికి నా అభినందనలు తెలుపుతున్నాను. పోతే విశాఖపట్నం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నది. వ్యవసాయ రంగములో అభివృద్ధి చెందలేదు. పారిశ్రామికంగా యింకా అభివృద్ధి చెందాలంటే గోదావరి వాటర్సు డైవర్షన్ స్కీమును చేపట్టాలి. ఆ డైవర్షన్ స్కీము రాని ఎడల పారిశ్రామికంగా గాని, మనుష్యులకుకూడా నీటి కొరత ఏర్పడి, ఎటువంటి అభివృద్ధి చెందలేకుండా వుంటుందనేదానిలో సందేహం లేదు. పోతే రామపాదసాగరు ఎక్కడ వుంది, కొత్తగా వచ్చింది గాదు, గోదావరి మీద కాటన్‌దొర బ్యారేజ్ కట్టి గోదావరి వాటర్సును వుపయోగించడం జరిగింది, మళ్ళీ ఆ గోదావరి వాటర్సును

ముట్టుకోవడం లేదు, ధైర్యంగా శ్రీ వెంగళరావుగారు గోదావరి వాటర్సు డైవర్షన్ స్కీము చేపట్టాలి. మేజరు ప్రాజక్టుల గురించి చెప్పాలంటే కొన్ని పూర్తి అయినవి. కొన్ని పూర్తి కావలసి వున్నవి: కెనాల్సు కట్టుకోలేకుండా వున్నాం, మేడ కట్టుకొని మెట్లు కట్టుకోలేని స్థితిలో వున్నాము మనది సర్‌ప్లస్ స్టేట్, కేంద్ర ప్రభుత్వానికి బియ్యం పంపుతున్నాం, ఏదో ఒక రంగములో పైకి రావడానికి వీలుంది. పారిశ్రామిక రంగములో పైకి రావడానికి కష్టం అయితే వ్యవసాయ రంగములో అభివృద్ధి చెందాలని కోరుతున్నాము. హార్యానాలో ప్రతి సెంటు పంట భూమిగా మారినట్లున్నది. మనకు మూడు జీవ 11-00 a.m.
నదులు వుండి ఎండు భూములు వుంచుకుంటే మన ప్రజలకు బాధగా వుంటుంది. అందుచేత సరైన పద్ధతులలో స్కీమ్సు చేబట్టి ప్రతి సెంటు భూమిని పంట భూమిగా తయారై సస్యశ్యామలంగా ఉండేట్లు మన ప్రభుత్వం చూడాలని కోరుతున్నాను. దీనికి ఏదైనా సరైన ప్లాను ఒకటి తీసుకోవాలి. దీనికి సంపూర్ణమైన, సమగ్రమైన నీటిపారుదల పథకాన్ని చేపట్టాలని కోరుతున్నాను. ఇప్పుడు విశాఖపట్టణం జిల్లాలో మాకు 5 చిన్నచిన్న నదులు ఉన్నాయి. అందులో రైవాడ రిజర్వాయరు ఒకటి. దానిని గురించి నేను పదేపదే చెప్పడం జరిగింది. క్రిందటి సంవత్సరమే ఈ రైవాడ రిజర్వాయరు శాంక్షను చేసి ఫౌండేషను స్టోను వేయడమే కాకుండా కొంత డబ్బు శాంక్షను చేసారు. అదే విధంగా బుద్దేరు నదిమీద కోణావరి రిజర్వాయరుకు ఫౌండేషను స్టోను వేయడంతోపాటు కొంత డబ్బు కూడా శాంక్షను చేసారు. ఈపరిస్థితులలో నేను ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ మంత్రిగారికి అభివందనములు తెలియజేస్తున్నాను. కాని ఇక్కడ విషయం చెప్పాలి. ఎటువంటి మేజర్ ఇరిగేషను ప్రోజక్ట్సు కట్టడానికి వీలులేని విశాఖపట్టణం జిల్లాలో ఉన్న చిన్నచిన్న వనరులను మేము సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉంది. జమీందారీ ఇనామ్సు అబాలిషన్ యాక్టు జరిగిన తరువాత అక్కడున్నటువంటి టాంక్సు అన్నీ టేక్ ఓవర్ చేసి సరైనటువంటి ప్రిస్క్రైబ్డ్ స్టాండర్డ్సుకు తీసుకొని రావడం జరగలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 28 సంవత్సరాలైంది. మాకు సుమారు 8 వేల టాంక్సు వరకు ఉన్నాయి. అందులో కనీసం 200, 300 టాంక్సు అయినా ప్రిస్క్రైబ్డ్ స్టాండర్డ్సుకు రాలేదని చెప్పడానికి చింతిస్తున్నాను. అందుకు వీటికి అడిషనల్ ఫండ్సు ప్రొవైడ్ చేసి ఇన్‌వెస్టిగేషనుకు డిపార్టుమెంటు వేసి ఈ టాంక్సు అన్నింటిని రిపేరు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. లేకపోతే అక్కడ ఎటువంటి సదుపాయం కలుగదని మనవి చేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో మాకు అండర్ గ్రౌండు వాటర్ సర్వే చాలా అవసరం. దీనిని గురించి కూడా క్రిందటిసారి చెప్పడం జరిగింది. దీనికి ఒక డివిజను వేసారు. ఒక లక్ష ఎకరాల గురించి చేస్తున్నారని తెలిసింది అది సరిగా పని చేయడం లేదు. త్వరితగతిని ఈ అండర్ గ్రౌండు వాటర్ సర్వే విశాఖపట్టణం జిల్లాలో పూర్తిచేసి సరైనటువంటి వాటర్ ప్రజలకు అందజేయాలని కోరుతున్నాను. శ్రీమతి ఇందిరాగాంధీగారి పుణ్యమా అంటూ మాకు 6 పాయింట్సు ఫారమ్యులా క్రింద కొంత ఫండ్సు ఇచ్చారు. ఇంతవరకు డబ్బు లేకుండా కొన్ని స్కీమ్సు చేపట్టలేదు. ఇప్పుడు డబ్బు వుండి కూడా కొన్ని

స్కీమ్సు చేపట్టలేకపోతున్నాము. ఇలాగ ఎందుకు జరుగుతున్నదో ఇరిగేషను డిపార్టుమెంటు చూడవలసిన అవసరంఉంది. There is no coordination between the regular section and special investigation department· లాస్టు ఇయర్ లో 5, 6 లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేదు. తయారైనటువంటి స్కీము లేక ఆ డబ్బు ఖర్చుపెట్టలేదు. ఇది డిపార్టుమెంటుకు చాలా చిన్నతనం. అది డిపార్టుమెంటుయొక్క ఇన్ఎఫిషియెన్సీని తెలియజేస్తుంది. కనుక తప్పకుండా కోఆర్డినేషను రెండు డిపార్టుమెంట్సు మధ్య ఉంచి వచ్చే సంవత్సరం ఎన్ని స్కీమ్సుకు ఎంత డబ్బు అవుతుందో ఇన్వెస్టిగేషను డిపార్టుమెంటువారు ఇన్వెస్టిగేషను చేసి రెగ్యులర్ సెక్షనుకు అందజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాగ చేస్తేనే మన దేశం మన రాష్ట్రం ముందుకు పోతాయి. రెగ్యులర్ సెక్షను వారిని అడిగితే స్పెషల్ ఇన్వెస్టిగేషను డిపార్టుమెంటు ఉంది అంటారు. స్పెషల్ ఇన్వెస్టిగేషను వారిని అడిగితే ఇంకా రాలేదని - రెస్పాన్సిబిలిటీ అవాయిడ్ చేసే పద్ధతిలో కాకుండా సరైన రెస్పాన్సిబిలిటి తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈవిధంగా స్కీమ్సు సిద్ధం చేయకుండా డబ్బు లాప్సు చేసే విషయంలో ఆఫీసర్సు మీద రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ అప్ చేసే విధానం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. తరువాత ఎలక్ట్రిసిటీ బోర్డు గురించి కొన్ని విషయాలు చెప్పవలసి ఉంటుంది. 2 కోట్లు రు. లు ఫిల్పరేజి మీద, 26% లైన్ లాసెస్ మీద ఉంది. ఇది ఇలాగ ఉండగా టారిఫ్ ఇన్క్రీజు చేయాలని, ఎక్కువ డబ్బు కట్టాలని ప్రజలను ఇబ్బంది పెట్టడం బాగుండలేదని మనవిచేస్తున్నాను. 2 కోట్ల రు.లు ఫిల్పరేజి మీద పోతున్నదంటే అది డిపార్టుమెంటుకు మంచిది కాదు. అన్నీ చక్క దిద్దుకొన్న తరువాత ఇటువంటివి—టారిఫ్ ఇన్క్రీజు చేస్తే బాగుంటుంది. మాడుగుల నియోజక వర్గానికి సంబంధించి మాకు చెరకు అధికంగా పండుతుంది. అగ్రికల్చర్ కు, ఇండస్ట్రీసుకు విబేధాలు కల్పిస్తూ ఎక్కువ టారిఫ్ కట్టమన్నారు, మోటరు అగ్రికల్చరుకు ఉపయోగించుకొంటున్నారు, అదే విధంగా క్రషింగుకు ఉపయోగించుకొంటున్నారు. కనుక న్యాయమైన పద్ధతిలో ఆలోచించి ఈ రేట్లు ఫిక్స్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మనం 20 పాయింట్సు ప్రోగ్రాం ఇంప్లిమెంటు చేస్తున్నప్పుడు పేద ప్రజలకు, రైతులకు ఏదో చేయాలనుకొంటున్న సమయంలో ఉన్నటువంటి రైతులకు చేయవలసినటువంటి పని మానివేసి ఉన్నటువంటిది తీసివేయడం అసలు బాగుండలేదు. కొన్ని వందల సంవత్సరాల నుంచి నీటిపారుదల అనుభవిస్తున్నటువంటి రైతులను ఆ నీటిపారుదల అనుభవించకుండా అడ్డు వేసే ఆర్డర్సు ఈ డిపార్టుమెంటువారు వేసి 20 సూత్రాల పథకానికి ఒక గొడ్డలిపెట్టుగా ఉండే పనులు చేయడం బాగుండలేదు. చోడవరంలో ఒక సంఘటన ఉంది. అది విపులంగా చెప్పవలసిన పనిలేదు. అది మంత్రిగారికి, డిపార్టుమెంటువారికి నేను తెలియజేసాను. ఇటువంటి తప్పుడు ఆర్డర్సు జారీ చేయకుండా జాగ్రత్తగా ఆలోచించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. కొన్ని చిన్న చిన్న గ్రామాలలో పెద్ద భూకామందులు వారి ఆజమాయిషీ చెలాయిస్తున్నారు. పట్టర్సు తాళాలు వారే ఆర్గనైజు చేస్తూ ఎకరావికి ఇంత డబ్బు చొప్పున తీసుకొంటున్న సంఘటనలు ఉన్నాయి. ఆ విషయంలో నాకు ఒక టెలిగ్రాం వచ్చింది. ఇది ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషను

మంత్రిగారికి కూడా పంపిన టెలిగ్రాం. కావాలంటే కాపి నా దగ్గర ఉంది. ఇటువంటి సంఘటనలు లేకుండా ఇరిగేషను డిపార్టుమెంటువారు ఎప్పటికప్పుడు జాగ్రత్త పడుతూ ప్రజల అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ కె. వి. కిషన్‌రావు (చేవెళ్ళ) :—అధ్యక్షా, ఈ రోజున ప్రవేశపెట్టిన డిమాండ్సును బలపరుస్తున్నాను. గోదావరి నదీ జలాల వివాదంలో మన ముఖ్య మంత్రిగారు తీసుకున్నటువంటి నిర్ణయం చాలా అభినందనీయమైనటువంటిది. దీని వల్ల ఆదిలాబాద్ జిల్లాలో కడెం ప్రోజక్టు ద్వారా ప్రజలకు పెద్దఎత్తున మేలు జరుగుతుంది. అక్కడున్నటువంటి కడెం ప్రోజక్టు 1958 లో తెగిపోవడం మళ్ళీ 1964 లో కనస్ట్రక్టు చేయడం జరిగింది. కాని అక్కడున్నటువంటి ప్రజలకు నీటిపారుదల సౌకర్యం జరగడం లేదు. ఇప్పుడు ఆ సౌకర్యం జరుగకుండా బాధపడుతున్న ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేసే అవకాశం ఉంది. ఆ తీర్పుతో అక్కడక్కడ ఫౌండేషన్ స్టోన్సు వేస్తున్నారు. పోచంపాడు నార్తు కెనాలుకు కూడా వచ్చేనెలలో ఫౌండేషన్ స్టోన్ వేయాలని అనుకొంటున్నారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. ఫౌండేషను స్టోను వేయడంతో సరిపోదు. దానిని సక్రమంగా తొందరగా పూర్తి చేసే అవకాశం కలిగించాలని ముఖ్యమంత్రిగారిని, మీడియం ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను. మా ప్రజలు 10, 15 సంవత్సరాలనుంచి చాలా కష్టపడుతున్నారు. దానికి మా ప్రజల తరఫున సహకారం కావాలంటే ముందుకు వస్తామని మనవి చేస్తున్నాను. ఇది అతిత్వరలో పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. ఇదే సందర్భంలో కడెం ప్రాజక్టును గురించి మళ్ళీ చెప్పాలనుకుంటున్నాను. కడెం ప్రోజక్టును ప్రికేరియస్ సోర్సెస్ క్రింద ట్రీట్ చేయాలని అర్జీలు పెట్టుకొనడం, చీఫ్ ఇంజనీరు గారు రికమెండు చేయడం జరిగింది. ఇరిగేషన్ సెక్రటరీగారిని నేను కలవడం జరిగింది. గోదావరి నదీజలాల తీర్పు వచ్చిన సందర్భంలో దానిని చేయడానికి వీలులేదని అన్నారు. అది నాకు అర్థం కాలేదు. పోచంపాడు నార్త్ కెనాలు వచ్చే సందర్భంలో ఇది ఎందుకు చేయకూడదో నాకు అర్థం కాలేదు. కాబట్టి దీనిని పునరాలోచించాలని కోరుతున్నాను. దీనిని ఎలాగైనా ప్రికేరియస్ సోర్సు క్రింద ట్రీట్ చేయాలని కోరుతున్నాను. నీరు సరిగా సప్లయి కాని పరిస్థితి ఉండడం వల్ల రైతులు ఇబ్బంది పడుతూ వచ్చారు. అందుచేత దానిని దృష్టిలో ఉంచుకొని ప్రికేరియస్ సోర్స్ క్రింద దీనిని చేయాలని కోరుతున్నాను. ఈ విషయం గురించి మంత్రిగారి సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. ఇదే సంద్భంలో మా దగ్గర ఆసిఫాబాద్ తాలూకాలో ఒక మీడియం యిరిగేషన్ చలమల ప్రాజక్టు సర్వే చేశారు; ఎస్టిమేటు చేశారు. దీనికి టెండర్స్ పిలిచి యివన్నీ అయిన తర్వాత దినిలో మాడిఫికేషన్ చేయాలనే సంకల్పంతో ఆ పని ఆపు చేయడం జరిగింది. దీనిని యీ సంవత్సరం 76—77 లో చేయడానికి తల పెట్టినట్లు లేదు. ఈ స్కీము క్రింద బీదప్రజలు, వెనుకబడిన జాతుల వారు 11.10 a.m. చాలామంది ఉన్నారు. కనుక దీనిని యీ సంవత్సరంలో మంత్రిగారు చేపట్టాలని కోరుతున్నాను. ఇదే సందర్భంలో సి. ఇ. లకు గాని, ఎస్. ఇ. లకు గాని

అధికారాలు పెంచారు. చాలా సంతోషం. కొత్త సర్కిల్స్‌ను కూడా క్రియేటు చేశారు. ఇవి చేసినంతమాత్రాన సరిపోదు; ఎస్.ఇ. లను కూడా పోస్టుచేయవలసి వుంది. కరీంనగరంలో కూడా సర్కిల్ ఎస్.ఇ. ని పోస్టు చేశారు. మాకు తెలిసినంతవరకు ఆ ఎస్.ఇ. మార్పు చేశారు. యింకొక ఎస్.ఇ. ని అక్కడ పోస్టు చేయలేదు. పనులు సక్రమంగా జరగాలన్నప్పుడు ఎడ్మినిస్ట్రేటివ్‌గా వెంటనే ఎస్.ఇ. పోస్టు ఫిలప్ చేసే చర్యలు తీసుకోవడం అవసరం. తర్వాత లిఫ్ట్ యిరిగేషన్ కార్పొరేషన్ ఒకటి యేర్పాటుచేశారు. అది సంతోషకరమైన విషయం. ఇది చేసినంతమాత్రాన సరిపోదు. ఈ సంవత్సరం రాష్ట్రంలో తీసుకున్నవి 5 స్కీములే ఉన్నాయా? యీ సంవత్సరం యింకా 14 స్కీములు తీసుకోడానికి తలపెట్టారు. దీనితో సరిపోదు, ఎక్కువ స్కీములు తీసుకొని యెక్కువ ఆయకట్లు సాగయ్యేటట్లు చేయాలంటే ఒక సి.ఇ. హోదాతో ఒకరిని నియమించాలని కోరుతున్నాను. మనము మీడియం యిరిగేషన్ విషయం తీసుకొనడం చాలా సంతోషకరమైన విషయం. రెవెన్యూ రిట్రెనింగ్ 1 పర్సెంటు తగ్గించారు. దీనిని వెనుకబడి ప్రాంతాలకు యెక్కువ సౌకర్యం తీసుకువచ్చి దీనిని ప్రవేశపెట్టినటువంటి మంత్రిగారిని అభినందించక తప్పదు. ఇంక ఎలక్ట్రిసిటీ పద్ధుని తీసుకొన్నట్లయితే దీనిని గురించి కృషిచేస్తున్న బోర్డును, మంత్రివర్యులనుకూడా అభినందించక తప్పదు. మనకు డబ్బు కొరత ఉన్నా కాని, ఉన్న డబ్బులోనే మన జనరేషన్ పెంచుకొని యెక్కువ గ్రామాలను ఎలక్ట్రిఫికేషను చేయాలనుకున్నప్పుడు ఎడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న కొన్ని లోపాలను సరిదిద్దవలసిన అవసరం చాలా ఉంది. తాతారావుగారు ఎలక్ట్రిసిటి బోర్డ్ చైర్మన్ చాలా గట్టి మనిషి చాలా గట్టి చర్యలు తీసుకుంటామని అంటున్నారు. కాని మీరు ఎడ్మినిస్ట్రేటివ్‌గా పై లెవెలులో కాని, క్రింది లెవెల్‌లో కాని ఆలోచించినప్పుడు గ్రామాలలో అక్కడ ఉండేవారికి ఉండే కష్టాలను సంబంధించుకొని ఎలక్ట్రిసిటీ మీద చాలా విరక్తి చెందుతున్నారు, ఎందుచేత నంటే ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు యీ నెలలో బిల్లు యిస్తె అది కట్టకపోతే మరి దానికి 6 నెలల తర్వాత డిమాండు నోటీసు వస్తుంది. ప్రజలు ఆ బిల్ కట్టినది తెలియదు, కట్టనిది తెలియని పరిస్థితి ఉంది. ప్రజలు డిపాజిట్టు కడితే దానిని వారు వారిపేర జమకట్టకుండా ఉండడం యిటువంటివి చాలా అనర్థకాలకు దారి తీస్తున్నాయి. దయచేసి దీనిని రెవెన్యూ డిపార్టుమెంటువారు స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉంది. గ్రామాలలో పోయి చూస్తె 6 నెలలకు కట్టిన బిల్స్ కూడా మరల బిల్స్ వస్తున్నాయి. వారు కట్టిన డబ్బు వారి ఎకౌంటులో చేరడం లేదు. అందుచేత యిటువంటి లోపాలు జరగకుండా దీనిని కూడా స్ట్రీమ్ లైన్ చేయవలసిన అవసరం ఉంది. గ్రామాలలో ఎలక్ట్రికల్ లైన్స్ వేసి 15, 16 సంవత్సరాలు అయిపోయి చాలా నష్టాలు జరుగుతున్నాయి. వీటిని బలం చేయవలసిన అవసరం ఉంది. అందువల్ల వీటిని హారియానా పేట్రన్ క్రింద యీ స్కీమ్స్ తీసుకొని విలేజ్ లెవెల్ వరకు 1975-76 సం.లో పూర్తి చేస్తామని అన్నారు. అందుచేత యీ 1976-77 లో అయినా యీ స్కీమును తీసుకొని పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నారాయణరెడ్డి (కదిరి):— ఈ రోజు ప్రవేశపెట్టిన నాలుగు డిమాండ్సును బలపరుస్తూ మీ ద్వారా కొన్ని సూచనలు చేయదలుచుకున్నాను. మనది వ్యవసాయకమైన రాష్ట్రం. దీనిలో కొన్ని ప్రాంతాలలో నదులు ఉండడం, కొన్ని ప్రాంతాలలో నదులు లేకపోవడం ఏ సౌకర్యాలు లేకపోవడం స్వతసిద్ధంగా జరుగుతోంది. అయితే నదులు ఉండే ప్రాంతాలలో కొన్ని ప్రాజెక్టులు కట్టడం, కొన్ని కాలువలు త్రవ్వడం యిటువంటివాటికి కొన్ని కోట్లు ఖర్చుపెడుతూ ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలు కేవలం చెరువుల పైనే ఆధారపడి ఏ నాటి జలాలు, ఏ విధమైన సౌకర్యాలు లేకుండా ఉన్న ప్రాంతాలు చాలా ఉన్నాయి. వీటిని ఏ కొద్దిమంది రాజుల కాలంలో జాగీరుదార్ల కాలంలో ప్రతి గ్రామానికి చెరువు త్రవ్వినారు. ఆ కాలములో 10 యకరములకు ఒక చెరువు, 15 యకరములకు ఒక చెరువు ఉండేది. ఆ రోజులలో యీ త్రవ్వినటువంటి చెరువులలో 6 నెలలు, 8 నెలలు నీళ్ళు ఉండి రెండు పంటలు పండేవి. ఆ కాలంలో మన రైతులు యీ చెరువుల మీదనే ఆధారపడి పంట పండించేవారు. ఆ కాలంలో నిర్మించిన చెరువులు ఏ విధమైన మార్పు లేకుండా అట్లాగే వున్నాయి. ప్రాజక్టుల పైన ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యం మంచిదే. కాని యీ దౌర్భాగ్యం నోచుకోని ఏ నదీ జలాలు లేకుండా అనుకూలం లేకుండా పూర్వ కాలంలో యెవరో కట్టిన చెరువుల పైనా ఆధారపడి ఉన్న ప్రాంతాల గతి యేమిటి? దీనికి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించవలసి ఉంది. నూరు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయండి కాని యీ రాష్ట్రంలో రాయలసీమలో అనంతపురం జల్లా చిత్తూరుజిల్లాలో కొన్ని చెరువులపైన బావుల పైన ఆధారపడి ఉండేవారికి ఏ మాత్రం సౌకర్యం చేయకుండా 10, 15 సంవత్సరాల నుంచి అవి రివైవ్ కాకుండా ఉన్నాయి. ఉదాహరణకు ఆ చెరువులు యెట్లా ఉన్నాయంటే కొన్ని పంచాయితీ క్రింద, కొన్ని పి. డబ్ల్యు. డి. కి చెందినవి ఉన్నాయి. నా నియోజకవర్గంలో కొన్ని చెరువులు తెగిపోతే వాటి విషయం చూసేదెవరని అడిగితే అవి మా లిస్టులో లేవని పి. డబ్ల్యు. డి. వాళ్ళు మా లిస్టులో లేవని పంచాయితీ వాళ్ళు అంటారు. అదృష్టవశాత్తు మంత్రిగారు అక్కడకు వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకువస్తే 200 ఎకరాలు పైబడినవి పి.డబ్ల్యు.డి ని తీసుకోమని 200 ఎకరాలు లోపల ఉన్నవి పంచాయితీ డిపార్టుమెంటును తీసుకోండని నిర్ణయం చేశారు. ఏదైనా యిటువంటి పరిస్థితి వచ్చినప్పుడు యిదివరకున్న ఆ చెరువులకు రివైవ్ చేసే గతి ఉండేది కాదు. అక్కడ ఎటునుంచి నదిజలాలు కాని నీటి సౌకర్యం కాని లేదు. అందుచేత అక్కడ ఉన్న ప్రతి చెరువును రివైవ్ చేయించి పూర్వంవలనే ఆ చెరువులలో 6 నెలలు, 8 నెలలు నీళ్ళు ఉండేటట్లుగా వాటిని పూడిక తీయించి మరమత్తు చేయించాలి. ముఖ్యంగా అనంతపురం జిల్లా కొండ ప్రాంతాల ఉత్తరతీర, దక్షిణతీర ప్రాంతాలు మడకశిర, హిందూపురం, కదిరి పెనుకొండ ఏ విధంగాను ఉపయోగం లేకుండా ఉన్నాయి. ఆ ప్రాంతాలు యెక్కువగా చెరువుల పైన ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. అక్కడ ఉన్న చెరువులను రివైవ్ చేయించి యింకా వేరే అవసరమయిన చోట్ల క్రొత్తగా చెరువులను నిర్మించాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో ధర్మవరంలో వేరూతు ప్రాజక్టు ఒకటి ఉంది. దానిని 64 అడుగులు యెత్తు కట్టినారు. దాని అయకట్టు

9 వేల యకరములు. ఆ 64 అడుగులు నీరు నిలిస్తే మైసూర్ స్టేటులో కొంత
11-20 a.m. ప్రాంతం మునిగిపోతుందనే ఉద్దేశంతో దానిని అబ్జెక్షన్ పెట్టి యిప్పుడు దానిని 60 అడుగులవరకు నీరు నిలుపుదల చేయడం వల్ల యీ 9 వేల యకరాలకు ఆ నీరు చాలకుండా 6 వేల యెకరములకు మాత్రమే నీరుసరిపోతోంది, నా కాన్స్టిట్యూయన్సిలో ధర్మవరం ఏరియాలో వేరూరు ప్రాజెక్టు యున్నది. ఆ ప్రాజెక్టు ఆయకట్టు 9 వేల ఎకరాలు, ఆ ప్రాజెక్టు 64 అడుగులు ఎత్తు కట్టారు. 64 అడుగులు నీరు నిలిపితే మైసూరు స్టేట్‌లో కొంత ప్రాంతం మునిగిపోతుందని నిలిపి వేసినారు. 60 అడుగులు మాత్రమే నింపినారు. 9 వేల ఎకరాలు సాగుకు వస్తుంది. 9 వేల ఎకరాలలో మూడు వేల ఎకరాలకు నీరు చాలకుండా యున్నది. దానికి నేను ఒక సూచన చేస్తున్నాను. వేరూరుకు 8 మైళ్ల దూరములో రెండు కొండలు ఉన్నాయి. పుట్టానుమ అనే ప్రాజెక్టు కట్టడానికి వీలు యున్నది. ఆ ప్రాజెక్టు నుంచి 6 వేల ఎకరాలు సాగుకు అనుకూలం అవుతుంది. బాలెన్సింగ్ రిజర్వాయరు కట్టవలసిందని మనవి చేస్తున్నాను.

ఎలక్ట్రిసిటి చార్జీలు పెరిగిపోయినాయి. రైతులు చాల ఆందోళన చేస్తున్నారు. రైతులు పండించే ధాన్యం ధరలు తగ్గినాయి. ఎలక్ట్రిసిటి చార్జీలు పెరిగినాయి. ఇంధనం ఖర్చు, కూలి ఖర్చు ఉద్యోగుల వేతనాలు పెరిగిన మూలంగా చార్జీలు పెరిగినాయి బోర్డ్ పరిస్థితి ఏ మాత్రం బాగా లేదు. బోర్డ్ పరిస్థితి సమీక్షించి పెంచినాము అంటారు. రైతులకు ఎరువుల ధరలు పెరిగినాయి, ఎలక్ట్రిసిటి చార్జీలు పెరిగినాయి. ఆయిల్ చార్జీలు పెరిగినాయి. గుడ్డల ఖరీదులు పెరిగినాయి. వారు ఎవరి మీద విధించాలి. ప్రభుత్వం సబ్సిడైజ్ చేయండి. అబ్కారి. గుఱ్ఱపు పందాలు వీటి మూలంగా డబ్బు వస్తుంది. సబ్సిడైజ్ చేసి రైతులకు తగ్గించండి. ఎలక్ట్రిసిటి బోర్డ్‌కు నష్టం వస్తుంది కాబట్టి చార్జీలు పెరిగినాయి. రైతుకు పెరిగింది అనేది ఎవరు యోచిస్తారు? అతను సేద్యం వదలుకొనే పరిస్థితి వస్తున్నది. మా ప్రాంతంలో సెనగకాయ ఎరుకోక వదలి వేశారు. కూలీల రేట్లు పెరిగినాయి. ధరలు తగ్గి పోయినాయి. కాటన్ ధర తగ్గిపోయింది, కాని గుడ్డ ధర పెరిగింది. ఈ విధంగా అయితే రైతు ఏ విధంగా తట్టుకుంటాడు. ఒకటి రెండు సంవత్సరాలలో సేద్యం మానుకొనే పరిస్థితి వస్తున్నది. ఇండస్ట్రీస్ పైన పెంచండి. ఈ రోజు స్మగ్లర్స్‌ను పట్టుకొని కొంత నిలవలను పట్టుకుంటున్నారు. ఆ డబ్బు కోట్లాది యున్నది. సెంట్రల్ గవర్నమెంట్ తో యోచించి మన రాష్ట్రానికి కొంత వచ్చేటట్లు చేసి ఎలక్ట్రిసిటి బోర్డ్‌కు సబ్సిడైజ్ చేసి రైతుల మీద బాధ లేకుండా చేయాలి,

శ్రీ ఎన్. అనంతరెడ్డి (ఇబ్రహీం పట్టణం) :—అధ్యక్షా, రు. 106 కోట్లతో ప్రవేశ పెట్టిన విద్యుచ్ఛక్తి డిమాండ్‌ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచు కొన్నాను. పోయిన సంవత్సరం ఈ బడ్జెట్‌ను యోచిస్తూ ప్రభుత్వం వారు సిస్టమ్ యింప్రూవ్‌మెంట్ క్రింద వచ్చేసంవత్సరం చాలవరకు డబ్బు కేటాయించి, సిస్టమ్ యింప్రూవ్ చేసే దాని వల్ల చాల లాభాలు కలుగుతాయని యికముందు బ్రేక్ డౌన్స్ గాని, లో వోల్టేజి గాని లైన్ లాసెస్ గాని, యిటువంటి యిబ్బందులు

లేకుండా చేస్తామని హామీ యిచ్చారు. అది ప్రభుత్వానికి జ్ఞాపకం చేస్తున్నాను. ఈ రోజు డిమాండ్ చూసినట్లయితే ఆ సిస్టమ్ యింప్రూవ్‌మెంట్ గురించి చేపట్టినట్లుగా కనపడడం లేదు. దానిని మానుకొన్నారో, డ్రాప్ చేశారో అనే అనుమానం కలుగుతున్నది. దీనిని గురించి ఏమి ఆలోచిస్తున్నారు. దానిని మానుకొన్నారా, యింకా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి రాబట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయా. అది వివరంగా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొన్ని ప్రాంతాలలో కేవలం బావుల పైననే వ్యవసాయం ఆధారపడి యున్నది. ఇవ్వాళ రేపు, చిన్న రైతుల దగ్గర నుంచి చిన్నదో, పెద్దదో ఎలక్ట్రిసిటి మోటారు పెట్టుకొన్నారు. రైతులంతా పరోక్షంగా ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ మీద ఆధారపడి యున్నారు అటువంటి సమయంలో అక్కడ జరుగుతున్నది ఏమిటంటే-ఒక్కొక్క సారి ట్రాన్స్‌ఫారమ్ కాలిపోతే 15 రోజులవరకు బిగించడం ఆలస్యం జరుగుతున్నది. సీరియల్ ఆర్డర్‌లో రిపేర్ చేస్తున్నాము. చెడిపోయింది ఏదైతే మొట్టమొదట వస్తున్నదో అది మొట్టమొదట తీసుకొని సీరియల్ ఆర్డర్‌లో తీసుకుంటున్నాము. క్రమ పద్ధతిలో తీసుకుంటున్నాము అంటారు. ఈ ట్రాన్స్‌ఫారమ్ బాగు అయి వచ్చేవరకు చేలు ఎండిపోతాయి. ఆ సామాన్యమైన సత్యాన్ని ఎలక్ట్రిసిటి బోర్డ్ గ్రహించాలని మనవి చేస్తున్నాను. అటువంటప్పుడు కొన్ని ట్రాన్స్‌ఫారమ్స్ స్పేర్‌లో పెట్టాలి. 20, 30, అయినా ఎస్.ఇ.డి.ఇ. క్రింద పెట్టండి. ఇటువంటి యిబ్బందికరమైన పరిస్థితి వచ్చినప్పుడు స్పేర్‌లో ఉన్న ట్రాన్స్‌ఫారమ్ వాడుకొని రిపేర్ అయి వచ్చేవరకు అవి పనికి వస్తాయి. మరొక విచారకరమైన పరిస్థితి ఏమంటే-లైన్ లాసెస్ 25, 30 వరకు మన ప్రాంతంలో ఉన్నాయి. ఈ బరువు రైతు పై పడుతున్నది. దీని ఫలితంగా 8 పైసల నుంచి 12 పైసలు, 12 పైసల నుంచి 16 పైసలవరకు పెంచవలసిన పరిస్థితి వచ్చినది దీనిని అరికడుతూ మన చేతిలో పని మనం చేస్తే రైతు పడే భారాన్ని అరికట్టగలుగుతాము. మినిమమ్ చార్జెస్ అని ప్రవేశపెట్టారు. ప్రతి హార్స్ పవర్‌కు మూడు రూపాయలు చొప్పున విధిస్తున్నారు. ఈ విధంగా రాబడితేగాని బోర్డ్‌కు వచ్చే నష్టాలు పూరించుకొనే వీలులేదని ఒక బోర్డు ప్రొసీడింగ్స్ యిష్యూ చేసినారు. కాంట్రాక్టెడ్ లోడ్ నుంచి కాంట్రాక్టెడ్ లోడ్‌కు తగ్గించి అప్పటి నుంచి విధించుకోవచ్చునని, డేట్ ఆఫ్ అప్లికేషన్ నుంచి విధించుకోవచ్చునన్నారు. గ్రామాలకు వెళ్ళే కమ్యూనికేషన్స్ అన్నీ యింగ్లీషులో వస్తూ ఉంటాయి. అక్కడ రైతులకు చదువు రాదు.

(Qorum Bell)

డేట్ ఆఫ్ అప్లికేషన్ తీసివేసి ఎప్పటి నుంచి బోర్డు ప్రొసీడింగ్స్ అయినవో అప్పటి నుంచి ఆటోమాటిక్‌గా తగ్గించే ప్రయత్నం చేయాలని తద్వారా బీద రైతులకు మేలు చేసిన వారం అవుతాము. విద్య ఉన్న వారికి లాభం అవుతుంది. పేద ప్రజలకు లాభం కాకుండా పోతుంది. కనుక ఎప్పటి నుంచి అయితే బి.పి. యిష్యూ అయినదో అప్పటి నుంచి కాంట్రాక్టెడ్ లోడ్ నుంచి కాంట్రాక్టెడ్ లోడ్‌కు తగ్గించి మూడు రూపాయలు విధించే ప్రయత్నం చేయాలి. కెపాసిటర్స్ రైతులు పెట్టుకోవాలి అన్నారు. ధర హెచ్చుగా ఉన్న విషయం అందరికి తెలుసు. ఎలక్ట్రిసిటి బోర్డే మూడు ఉమ్మడిగా పెట్టి 4, 5 కిస్తుల పైన రైతుల దగ్గర వసూలు చేసుకుంటే బాగా ఉంటుంది. వోల్టేజి ఉన్న కాలంలో మోటార్స్

ఉన్న వారు రెండు విధాలుగా నష్టపడుతున్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా నియోజకవర్గానికి సంబంధించి క్రానిక్ కేసు ఒకటి యున్నది. చాల లెన్తి ఫీడర్‌లో యున్నది. చింతల పల్లిలో ఫీడర్ ప్రతి సంవత్సరం పోతున్నది. ఎలక్ట్రిసిటీ బోర్డు దృష్టికి తీసుకువచ్చాము. ఆ ఫీడర్ సప్లయి చేస్తున్నది చాల లో వోల్టే ఉంటుంది. ఎండా కాలం వచ్చినప్పుడు 10, 15 మోటార్స్ కాలిపోతూ ఉంటాయి. బోర్డు వారి దృష్టికి ఈ విషయం 10, 15 సార్లు తెచ్చారు. ఇంతవరకు దానిని సరిచేయలేదు. ఇప్పటికైనా దానిని సరి చేయాలని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

11-30 a. m.

శ్రీ పి. చెంచురామయ్య :— అధ్యక్షా, ఇరిగేషను, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలబరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మైనరు ఇరిగేషను అనేది మన రాష్ట్రంలో చాలా ముఖ్యమైనది. నెల్లూరు జిల్లా ఎక్కువగా మాగాణి ప్రాంతమని సాధారణంగా చెప్పుకుంటూంటారు. కాని నెల్లూరు, కావలి తాలూకాలో కొంతభాగం తప్ప మిగతా జిల్లా అంతా మెట్ట ప్రాంతమే అని చెప్పకతప్పదు. నెల్లూరు జిల్లా అంటే కోస్తా ప్రాంతమని కోస్తా ప్రాంతానికి సంబధించినదని ఈ నాటికి ప్రభుత్వం విస్మరించిందని చెప్పకతప్పదు. ఉదయగిరి తాలూకా నెల్లూరు జిల్లాకు చివరి తాలూకా, కడప జిల్లాకు సరిహద్దు ప్రాంతం. తరుచు కరువు కాటకాలతో కుమిలిపోయే ప్రాంతం కూడా. అక్కడ 180 వేల జనాభా ఉన్నా ఈ నాటికి 10 వేల ఎకరాలైనా సాగు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నాం. ఇటీవలనే గండిపాలెం ప్రాజెక్టును ఇతర మైనరు ఇరిగేషను పనులను ప్రారంభించినందుకు ఇరిగేషను శాఖామాత్యులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గండిపాలెం ప్రాజెక్టు మా తాలూకా ప్రజలు ఏ నాటి నుంచో కన్న కల. మన ముఖ్యమంత్రిగారు, ఇరిగేషను మంత్రిగారి దయా దాక్షిణ్యాల వలన దానిని ఈ నాటికి చేపట్టడం జరిగింది. దీనిక్రింద 850 ఎకరాలు సాగులోనికి వస్తాయని మొదటి ఎస్టిమేటు ప్రకారం చెప్పారు. మెట్ట సేద్యం క్రింద ఈ నాడు తీసుకుని 20 వేల ఎకరాల వరకు సాగులోనికి వచ్చే అవకాశం కనిపిస్తున్నది. ఇంతకు ముందు ఏర్పరచిన తూములు కేని హైలెవెలు ఛానెలు కాని ప్రొవైడ్ చేస్తే 20 వేల ఎకరాలే కాక ఇంకా సాగులోనికి రావడానికి అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. ఒక ఎకరం మాగాణి రెండెకరాల మెట్టకు సమానం. మెట్ట ప్రాంతాలకు మైనరు ఇరిగేషను కంటె వేరే శరణ్యం లేదు. మొదటినుంచి మెట్ట ప్రాంతాలు జమీందారీ వ్యవస్థలో ఉన్న ప్రాంతాలు. అక్కడ ఉంటుంటే చెరువులు కూడా శిథిలావస్థలో ఉండి పూర్తి ఎబాండన్ ఐపోయాయి. వీటిని టేకప్ చేసి రిపేర్లు చేస్తే చాలా ప్రయోజనకరంగా ఉండగలదు. ఇన్వెస్టిగేషన్ డివిజన్ అనేది పటిష్టంగా ఉండాలి. అది బాగా పని చేయాలంటే దానికి సంబంధించిన ఉద్యోగులకు సరైన వేతనం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. తరువాత వేరే చోటికి పోవాలనే ఉద్దేశ్యంతో సరైన ఇన్వెస్టిగేషను చేయకుండా ఉంటున్నారు. అందువల్ల సరైన స్కీములు తయారు చేయడానికి అవకాశం లేకుండా పోతున్నది.

ఈ నాడు చేపట్టిన స్కీములు తొందరగా పూర్తి ఐపోతాయి. క్రొత్త స్కీములు చేపట్టి నిధులు సక్రమంగా ఖర్చు కావాలంటే ఇన్వెస్టిగేషను డివిజను పటిష్టంగా ఉండాలి. అక్కడ ఉద్యోగులకు సరైన ఇన్సెంటీవ్స్ ఇస్తేనే కాని వారు బాగా పని చేయడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను. ఇక విద్యుచ్ఛక్తి విషయం. మా తాలూకాలో 106 గ్రామాలుంటే 10 గ్రామాలకంటె ఎక్కువ ఈ నాడు విద్యుచ్ఛక్తి సరఫరా కాలేదు. ఎంత శాతం విద్యుద్దీకరణ జరిగిందో తీసుకుని దానిని బట్టి ఇతర గ్రామాలకు విద్యుచ్ఛక్తి లేని వాటికి న్యాయం చేకూర్చాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :— అధ్యక్షా, ఇరిగేషను, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రులిద్దరూ చాలా అదృష్టవంతులని అనుకుంటున్నాను. ఈ సంవత్సరం చాలా డబ్బు వారికి సంప్రాప్తమైనది. ఒకరికి 106 కోట్లు, మరొకరికి 140 కోట్లు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— వారికేమైనా కావాలా ?

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :— నాకు కూడా అందులో వాటా కావాలి. చాలాకాలంగా ఇరిగేషను మంత్రిగారితో చెబుతూ వచ్చిన జంజావతి స్కీముకు 10 లక్షలే ఇచ్చారు. 40 లక్షలు చెప్పారు. అది సుమారు 10 కోట్లు స్కీము. ప్రస్తుతం 6 కోట్ల రూపాయిల ఎస్టిమేటు వేసారు. ముఖ్యమంత్రిగారు భువనేశ్వర్ లో సాధించిన ఎగ్రిమెంటుకు వారిని పూర్తిగా అ భి నం దిం చా లి. అభినందిస్తూ దానికి తగినంత డబ్బు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. 40 లక్షలు ఏ విధంగాను చాలదు. ఒరిస్సా ఏరియాలో ఇన్వెస్టిగేషన్ కంప్లీట్ చేయాలని కోరుతున్నాను. అక్కడ సముద్రం లెవెలుకు 510 అడుగుల ఎత్తున గోడ కట్టుకోడానికి అవసరమైన ఎగ్రిమెంటు ఉంది. దానిని పూర్తిగా ఎక్స్‌ప్లాయిట్ చేసి భవిష్యత్తులో తగాదాలకు అవకాశం లేకుండా బొబ్బిలి, పార్వతీపురం తాలూకా ప్రజలకు నీరు అందేట్లు చేస్తారనే నమ్మకం నాకు ఉంది. సాలూరు తాలూకాకు నా నియోజకవర్గానికి సంబంధించిన ఈదుల గండిగాం స్కీముకు ఎప్పుడు పునాదిరాయి వేస్తారో ఇప్పుడు ఎనౌన్స్‌మెంటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ స్కీము 30-40 సంవత్సరాలుగా క్రిందా, పైనా ఎక్కడ కట్టాలి అనే ఆలోచనలతో ముందుకు పోకుండా ఉండిపోయింది. నేను ఇటీవల నా నియోజక వర్గంలో టూరు చేసినప్పుడు ప్రజలు మాకు నీరు వస్తుందా అని అడుగుతున్నారు. ప్రస్తుతం 2500 ఎకరాలకు వచ్చేట్లు ఉంది. ఇప్పుడుండే పరిస్థితి కాక ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉందని శుభవార్త వింటున్నాను. దానిని ధృవపరచి తప్పనిసరిగా ఎడమ కాలువ, కుడి కాలువలకు నీరు పూర్తిగా తెచ్చి అక్కడ ప్రజలను సంతృప్తి పరచాలని కోరుతున్నాను. దానిని బొబ్బిలి తాలూకాకు కూడా తీసుకువెళ్ళవలసి ఉంది. వారు కూడా మన సోదరులే. ఈ రెండు స్కీములు తొందరగా చేస్తామని హామీ మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను. మరొక విషయం, డబ్బు చాలా వచ్చింది. అది సద్వినియోగం కావాలి. నాకు తోచేది ఏమిటంటే—కంట్రాక్టర్లు మధ్య ఉన్నంతకాలం డీప్ కట్, స్ట్రెయిట్ కట్, అంటూ గొడవలు వస్తూనే ఉంటాయి. కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అని ఏర్పాటు చేసారు.

దానిని బలపరచి కావలసిన ధనం ఇచ్చి ఎక్కువ అనుభవం చేకూర్చి తద్వారా పనులు జరిగేట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. మైనరు ఇరిగేషను, ఎలక్ట్రిసిటీ ఒక్కొక్క దానికి రెండు నిముషాలు మాత్రం తీసుకుంటాను. మైనరు ఇరిగేషను ముఖ్యంగా కావలసింది. మంత్రిగారు ఎందువల్లనో మా ప్రక్కకు రావడం లేదు. ఆయన పొడుగ్గా ఉన్నారు కనుక ఇక్కడనుంచే చూడగలుగుతున్నారేమో తెలియదు కాని ఆయన మా ప్రక్కకు రావడంలేదు. ఒక్క శ్రీకాకుళం జిల్లాలో 18 వేల చెరువులున్నాయి, జమీందారీ కాలంనుంచి ఉన్నవి. 1800 సంవత్సరం నుండి ఉంటున్నవి. అన్నీ నెగ్లెక్ట్ ఐపోతున్నాయి. కొండలనుండి వచ్చిన నీరు, ఇటీవల కాలంలో ఒండ్రుతో నిండి పూడ్చుకుపోతున్నాయి. వాటిని రీస్టోర్ చేస్తే గోదావరి క్రింద ఐనంత ఇరిగేషన్ అవుతుంది.
11-40 a. m అంత డబ్బు అక్కరలేదు. దీనికి 13 కోట్లు ఇచ్చారు. అది చాలదు, 20 కోట్లు అయినా కావాలి. మామూలుగా చిన్న చిన్న కంట్రాక్టర్లకు ఇస్తారు. వారు త్రవ్విన భూమే మళ్ళీ త్రవ్వుతుంటారు. అవి లెక్కలు వేస్తారు. ఒక్క సారి, చెరువుక్రింద 15, 20 ఏళ్లలో ఎన్నిసార్లు పని జరిగింది అనేది లెక్కవేసి ఆ చెరువు గట్టుమీద ఎంత మన్ను పడిందో ఎస్టిమేటు వేస్తే దాని బండారం అంతా బయట పడుతుంది. ఏమీ పని జరగడ లేదు. అందుచేత గవర్నమెంటే బుల్ డోజర్లు ట్రాక్టర్లు పెట్టి రెస్టొరేషన్ స్కీమ్స్ ఒక మిలిటరీ ఆపరేషన్‌గా జరిపి శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలలో పని జరిగేటట్లుగా చేయాలి. ఎలాట్ మెంటు ఎక్కువ చేయవచ్చు. టెంపరరీ డైవర్షన్ చేయవచ్చు. అక్కడ అండర్ గ్రౌండు వాటర్‌కి చాల అవకాశం ఉంది.

రిగ్స్ మేన్యుఫ్యాక్చర్‌కి మనం ఎటెంప్టు కూడా చేయడంలేదు. 25 ఏళ్ళు తరువాత గూడా ఇంకా రిగ్స్ మాన్యుఫ్యాక్చర్ చేయలేని స్థితిలో ఉన్నాము. దానికి మనం సిగ్గుపడాలి. విద్యుచ్ఛక్తి విషయంలో ట్రాన్సిమిషన్స్ కంప్లీట్ ఫైల్యూర్. వీరు కొన్న మెటీరియల్ లోపభూయిష్టమైనది. ప్రతి మున్సిపాలిటీ వారు కంప్లయింటు చేస్తున్నారు. మున్సిపాలిటీవాళ్లు వేసే ట్యూబ్‌లైట్లు వేసి రెండు రోజులలోనే పోతూ ఉంటాయి. ప్రతి వీధిలోనూ ఇదే కంప్లయింటు కొన్న మెటీరియల్ సరి అయినది కాదు. ట్రాన్స్‌మిషన్ సరిగా లేకపోవడంవల్ల 25 పర్సంట్ పోతుంది. అంటే ఇంతా కష్టపడి జనరేటు చేసి ఇంతడబ్బు పెట్టి లాభంలేదు. ఎలక్ట్రిసిటీ తెప్పు విషయమై ఎన్నోసార్లు మిత్రులందరూ చెబుతూనే ఉన్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఎబాలిష్ కావాలి అది ప్రత్యేకంగా ఉండవలసిన పనిలేదు. ఇర్రిగేషను, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ఏ విధంగా డిపార్ట్‌మెంట్లుగా ఉన్నాయో, అగ్రికల్చర్ ఏ విధంగా ఒక డిపార్టుమెంటుగా ఉన్నది అదే విధంగా ఎలక్ట్రిసిటీ కూడా ఒక డిపార్టుమెంటుగా ఉండాలి; ఇండస్ట్రీస్ అగ్రికల్చర్‌కి ప్రతిదానికి ఎలక్ట్రిసిటీ అవసరం. అటువంటిదానిని ఒక ప్రత్యే కమర్షియల్ ఇన్‌స్టిట్యూషన్ చేశారు. దాంట్లో స్టాఫ్ విపరీతంగా పెరిగిపోయింది ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్నది, తప్పుడు ఖర్చు జరుగుతున్నది. కొనుబడిలో చాలావరకు తప్పులున్నవి. అందుచేత పవరు మినిష్టరుగారు నిజమైన పవర్ మినిష్టరుగా అధికారం వహించాలి. కంప్లీటుగా లెజిస్లేచర్‌కి బాధ్యత వహించేటటువంటి మినిష్టరుగా అవతరించాలి.

Sri K. Subbarao (Proddatur)While supporting the Demands) on Irrigation and power I may say it is heartening to note that a major allocation was made to Irrigation and Power. but I submit that priorities have not been properly fixed, For instance, the century-old K. C. canal which is the hope for Kurnool and Cuddapah districts in the traditionally famine stricken Rayalaseema region is utterly neglected; it is in a state of utter disrepair and poor maintenance because since its inception no major improvements have been effected and so Cuddapah district is not getting its share of 1/3 of the water from the canal and on the whole 1/5 of the ayacut is suffering from inadequacy of water supply from the K.C. canal. To improve this water supply position in the K.C. canal which is the first of its kind in the whole of Rayalaseem since ages, the most important thing is the construction of a balanc, ing reservoir at Aligurun. The regulation of water in K.C. canal-especially in Cuddapah district can be improved and more so in the tail-end area, only by the construction of this balancing reservoir. Necessary funds have to be allotted for starting this scheme early. It is a pity that Rs. 5 lakhs has been alloted for investigation in 1974-75 but it is pathetic that the allotment has been lapsed for reasons best known to the Irrigation Department. I request the Irrigation Minister to see that the investigation is completed and the work is started before the end of 1976.

Another point which I would like to submit to the Irrigation Minister is with regard to betterment levy. Betterment levy is done without effecting any improvement to the canal system. This is disheartening to the ayacutdar because of the damage done to commercial and dry crops.In spiteof it,betterment levyis imposed andthe Government has launched a big drive for collecting arrears of loans. At least for a temporary period this may be discontinued so that it will not prove a dead-weight to the ayacutdar Especially if the collection of betterment levy is continued and pursued it will cause a great hardship to the already suffering ryots. At least for the present the collection of betterment leave should be stopped.

Regarding power, of course it is the core for the development of either agriculture sector or industrial sector. Unfortunately it seems as though 50% of the projects have not been completed according to schedule; the cost of these projects has been ten-fold and we are finding lack of funds for their completion. Already the failure of power is being felt by the public and ultimately it effects the working of the industries as well as the agriculture pump sets and agricultural operations. It is rather sickening that this power shortage is very acute and according to the statements given by the Minister and the Chairman, A.P.S.E. B. our position may improve by 1980 if everything goes on well. We hope so. But if determined

steps are taken and if funds are made available either from the State funds or Central funds or from the foreign financiers or the oil producing countries, to finance the Srisailam project, much of the shortage of power in our State will be relieved and it goes a long way in the growth of industrial development and also the agriculture sector.

The latest announcement by the Government of the 25 per cent concession in respect of all newly started industries is not yet clearly notified, but this concession should be extended to all the industries particularly in backward areas irrespective of the type of industries.

11-50 a. m. In my native town, proddutur which is having a big industrial complex. which has grown and which is growing in industrial complex and shortly we are having two Solvent Extraction Plants, Cotton Seed complex and Milk Powder Unit also will be started. The Cement F.ctory at Erraguntla was taken up by the Cement Corporation of Indin. Power demand will be heavy at Proddutur and the 133 K. V. Station which is supposed to have been included in the Fifth Five Year Plan and its location is given at Mydukur. If 133 K. V. station is located at proddutur it helps the growth of industrial complex. With all these big and Medium scale industries coming up very soon, there will be good growth of industrial complex. There is no much variation in line length between Cuddapah and Mydukur and Cuddapah and Proddutur. The recent tariff concession, I will emphasise that it should be given to all the industries in the backward areas. With these few words I thank very much for having given me this opportunity.

యమ్. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఈ మూడు డిమాండ్లు ఎక్కువ మొత్తము కేటాయించిన డిమాండ్లు. ప్రధానమైన డిమాండ్లుకూడాను. ముందు ఇర్రిగేషను అడ్మినిష్ట్రేషను మీద కొన్ని సలహాలు యివ్వవలసి ఉంటుంది. మైనర్, మీడియం మేజర్ ఇర్రిగేషనుకు ప్రత్యేకముగా చీఫ్ ఇంజనీర్స్ వున్నారు. వారు ముగ్గురు హైదరాబాదులోనే వున్నారు. ఒకరి వర్క్ పైన ఇంకొకరి వర్క్ ఓవర్ లాప్ అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. కనుక ముగ్గురు చీఫ్ ఇంజనీర్లను మూడు జోన్స్ కి ఏర్పాటు చేసి మొత్తము ఇర్రిగేషను అంతా వారి కంట్రోలులో పెడితే వర్క్ అవడానికి, ప్రజలకు అందుబాటులో వుండడానికి అవకాశము వుంటుంది. ప్రజలకు అందుబాటులో వుండేవిధంగా చేస్తామని అన్నారు. వెంటనే చేయాలని కోరుతున్నాను. తెలంగాణా, రాయలసీమ, సర్కార్స్ మూడు జోన్స్ కి ముగ్గురు చీఫ్ ఇంజనీర్లను పెట్టి వారి హెడ్ క్వార్టర్స్ అక్కడే పెట్టి అన్ని ఇర్రిగేషన్ వర్క్స్ వారి కంట్రోల్ లోనే పెట్టాలి. పంచాయతీరాజ్ కి సంబంధించిన ఇర్రిగేషను కార్యక్రమాలు కూడ వాటి క్రిందనే పెట్టాలి. లేకపోతే చాల ఇబ్బందిని ఎదుర్కొనవలసివుంటుంది. సాగర్ ప్రాజక్టు అధికారులను అడగవలసిన పరిస్థితి వుండడము, వారినుంచి పర్మిషన్ వచ్చేటప్పటికి ఫండ్స్ అయిపోయే పరిస్థితి వస్తున్నది. కనుక అడ్మినిస్ట్రేషను సెట్ అప్ లో మార్పు తీసుకురావలసివుంటుంది. నాగార్జున సాగర్ కి సంబధించివున్న నీటిని దృష్టిలో పెట్టుకొని లోకలైజేషనులో ఇర్రిగేషన్ డ్రై, వెట్, పెర్మనెంటుడ్రై అన్ని రకాలుగా వేశారు. ఆనాడున్న పరిస్థితులనుబట్టి రైతులకు అనుకూలముగా లేకుండా ఈ లోకలైజేషను జరిగిన పరిస్థితులున్నవి.

సీపేజి వాటరు వస్తున్న పరిస్థితులలో మాగాణిక్రింద చేయవలసి వచ్చింది. మొదట 5 సం. లు ఎవరికి వీలున్నచోట వారు నీటిని వినియోగించుకొని సాగు చేయవచ్చునని అన్నారు. దాని ఫలితంగా అనేకమంది లోకలైజేషనుకు భిన్నముగా సాగు చేసిన ప్రాంతాలు వున్నాయి. నా అంచనా ప్రకారం, ఇంజనీర్స్ యిచ్చిన అంకెల ప్రకారముగా చూస్తే ఏ మేజరు కాలువ క్రింద చూసినప్పటికి వెట్ క్రింద కేటాయించిన విస్తీర్ణానికి సరిపోని పరిస్థితి వుంది. మాగాణిగా వున్నప్పటికి 7, 8 సం. లు మాగాణి సాగుచేయకుండా ఇర్రిగేటెడ్ డ్రై చేస్తున్న పరిస్థితే వుంది. అక్కడున్న సీపేజి భూమియొక్క పరిస్థితి, ఇదివరకు వేల రూ.లు ఖర్చు పెట్టి మాగాణిగా కన్వర్టు చేసిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రిలోకలైజేషను చేయవలసిన అవసరము వుంది అని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. కాలువ వారిగా కమిటీలను వేసి ఎంత మాగాణి క్రింద వుండాలి, ఎంత ఇర్రిగేటెడ్ డ్రై క్రింద వుండాలి. ఎంత డ్రై క్రింద వుండాలనేది పరిశీలింపచేసి నిర్ణయించాలి. వీలున్న భూములను ఐ.డి. క్రింద మార్చే ప్రయత్నము చేయాలి. అందువల్ల మేజరు కాలువ వారీగా కమిటీని ఏర్పాటు చేయడం అవసరమని మనవిచేస్తున్నాను. లోకలైజేషను ప్రకారం ఎవరైనా డబ్బు ఖర్చు పెట్టి సాగుచేస్తే పెనాల్టీలు వేసే పరిస్థితి వస్తున్నది. మొత్తము మీద నీరు వుపయోగపడవలసిన అవసరం వుంది. ఆ రూపములో లోకలైజేషనుకు చర్యలు తీసుకోవాలి. వాటరు రెగ్యులేషను విషయంలో ప్రభుత్వము ప్రతిపాదనలు చేస్తున్నది. టెయిల్ ఎండ్‌లో వున్న వాటికి డ్రౌట్ వచ్చినపుడు, వర్షాలు లేనపుడు నీరు అందని పరిస్థితి వల్ల నాట్లు పడడము ఆలస్యమయ్యే పరిస్థితి, వర్షాలు ప్రారంభమైన తరువాత వున్న నీటితో మొత్తము పైరంతా పాడైపోయే పరిస్థితి వుంటున్నది. అప్పుడు నీరు సరిపోక కాదు. రెగ్యులేట్ చేయడములో వున్న లోపము వల్లనే జరుగుతున్నది. నాగార్జునసాగర్ నిర్మాణము జరిగినతరువాత నీరులేని అనేక చిన్న నదులలో సీపేజి వల్ల, గ్రెడేషన్ ఎక్కువ వుండుటవల్ల, ఐ.డి.కి. పెట్టిన నీరు వాగులలోకి రావడం వల్ల ఈ వాగులన్నీ పెరెనియల్ రివర్స్ అయినాయి. అవి వున్నచోట ఆనకట్టల నిర్మాణము, రెగ్యులేటెడ్ రిజర్వాయర్స్ కడితే టెయిల్ ఎండ్ భూములకు నీరు అందడానికి వీలుంటుంది. పల్నాడు తాలూకాలో బొగ్గువాగు ఆనకట్ట కట్టాలి. సత్తెనపల్లి తాలూకాలో ఎద్దువాగు ఆనకట్ట 50,000 ఎకరాలకు సరిపోయే విధంగా 4 చోట్ల ఆనకట్టలు కట్టాలి. పిల్లేరు, నాగులేరు పెరినియల్ రివర్స్ అయినవి. ఈ వాగులకు అక్కడక్కడ ఆనకట్టలు కట్టడము ద్వారా రెగ్యులర్‌గా నీటిని సప్లయి చేసే పరిస్థితి ఏర్పడుతుంది. లిప్టు ఇర్రిగేషన్‌కు చాలా అవకాశాలు వున్నాయి. ప్రభుత్వం లిప్టు ఇర్రిగేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. సంతోషం ఒక వైపు ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రాజెక్టులు కడుతూ వాటి క్రింద ఒక మోతాదులో వాటర్ రేట్ వేస్తుంటే పరకమైన ఆనకట్ట కట్టటానికి వీలులేని. పర్మనెంట్‌గా డ్రైగా వున్న ప్రాంతాలలో లిప్టు ఇర్రిగేషన్ స్కీము పెట్టాలంటే అటు కార్పొరేషన్, ఇటు ప్రభుత్వం కూడా వాటర్ రేట్ విధిస్తున్నది. ఆ లిప్టు ఇర్రిగేషన్ స్కీములకు అయ్యే డబ్బు రైతులే భరించవలసివుంది. అందుచేత రైతులు భూములను [illegible] 12-00 noon

ఇస్తే చేస్తామని అంటున్నారు. ఇది సమంజసమా అని అడుగుతున్నాను ఎకరానికి 90.100 రూపాయలతో పాటు లిఫ్టు ఇర్రిగేషన్ స్కీముకు అయ్యే మొత్తం ఖర్చు సూపర్-విజన్ చార్జీలు, ఇన్వెష్టిగేషన్ చార్జీలతో సహా ఎకరానికి 25 రూపాయలు కట్టాలనటం సమంజసం కాదు. వారిని అభివృద్ధి చేయటానికి ఇది తోడ్పడదు కనీసం ఆస్కీముకు అయ్యే ఖర్చులో 50 పర్సెంటును ప్రభుత్వం భరించి మిగిలిన 50 పర్సెంటును రైతులు భరించాలంటే కొంత ఆలోచించవచ్చు. కనుక ప్రభుత్వం 50 పర్సెంటు ఖర్చు భరించాలని కోరుచున్నాను. సిక్స్‌పాయింట్ ఫార్ములా క్రింద కొంత డబ్బు ఇస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలలో ఆనకట్టను అభివృద్ధి చేయటానికి, ఆనకట్టలు కట్టడానికి ఆడబ్బు ఖర్చు పెట్టాలని చెబితే అనం వెంకట రెడ్డిగారు 5,6 సంవత్సరాల నుండి పెండింగ్‌లో వున్న స్కీములకు, స్పిల్ ఓవర్ వర్క్సు పూర్తి చేయటానికి ఖర్చు చేస్తున్నారు. సిక్స్‌పాయింట్ ఫార్ములా క్రింద వచ్చిన డబ్బు ఖర్చు పెట్టలేని పరిస్థితి రావటం దురదృష్టకరమైన విషయం. ఈ డబ్బు లాప్స్ అయ్యేది కాదని చెప్పవచ్చు అయినా ఎందుకు ఖర్చు పెట్టలేక పోయారని అడుగుతున్నాను. అనేక స్కీములు ప్రవేశ పెట్టాము. వాటికి ఇన్వెష్టిగేట్ చేయటానికి వీలులేదు. ఇన్వెష్టిగేషన్ డిపార్టుమెంటు ఒకటి ఒకదానిపై ఒకటి ఓవర్‌లాపింగ్ అయ్యే పరిస్థితులు వుండటం వల్ల సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద వచ్చిన డబ్బు ఖర్చు పెట్టలేకుండా వున్నాము. పలనాడు తాలూకాలో కవుతల వాగు చేయలేక పోయాము. డెవలప్ మెంట్ కమిటి చైర్‌మెన్ వున్నారు. వారు నెలకు 25 రోజులు కాంప్‌లో వుంటూ వుంటారు. క్యాబినెట్ హోదాలో వున్నారు సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద వచ్చిన డబ్బు ఎందుకు ఖర్చు పెట్టలేక పోతున్నారో అర్థం కావటం లేదు. కవుతలవాగు వాగిలేరు స్కీములు ఒక సంవత్సరం క్రింద డెవలప్ మెంటు బోర్డులో సాంక్షన్ అయితే ఇంతవరకు కట్టలేని పరిస్థితి వుంది. వెంటనే వాటికి ఆడబ్బు ఖర్చుచేసి పూర్తి చేయాలని కోరుతున్నాను.

ఇక, డ్రయినేజి విషయం వుంది. మురుగు నీటి పారుదల సౌకర్యాలు కలుగచేయటం ప్రధాన సమస్యగా వుంది. దీనికి సంబంధించి రెండు బిల్లులు తీసుకు వచ్చారు. కృష్ణా, గోదావరి డెల్టాలలో డ్రయినేజి పన్ను వేశారు. మురుగు నీటి పారుదల సౌకర్యాలు కల్గుతాయని ప్రజలు సంతోషించారు. ఈ పన్ను వేసేది లేదు, కేంద్ర ప్రభుత్వం నుండి, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి మిగిలిన డబ్బు తెచ్చి ఈ స్కీములు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రైతాంగం ఏటా కట్టే 6 కోట్ల రూపాయలు మురుగు నీటి పారుదలకు ఖర్చు చేస్తామని చెప్పారు. ఈ నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఇచ్చింది, కేంద్రం ఏమి ఇచ్చిందని అడుగుతున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగం నుండి ఎంత డబ్బు వసూలు చేశారో అంతకు సమానమైన డబ్బును మాచింగ్ గ్రాంటుగా ఇచ్చి ఈ డ్రయినేజి స్కీములు అమలు చేయాలి. అత్యవసరం అయిన కొల్లేరు, నాచు, తమ్ము పేరుకొని భూములన్నీ నాశనమయ్యే పరిస్థితులు వున్నాయి కనుక వీటికి అవసరమైన డబ్బు ఇచ్చి పూర్తి చేయాలని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాలో

ఎర్రకాలువపై డామ్‌కు ముఖ్యమంత్రిగారు పునాది రాయి వేసినా ఇంతవరకు ప్రారంభంకాలేదు. అలాగే నల్లమడ స్కీము వుంది. వీటికి ఎక్కువ డబ్బు ఇచ్చి త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను. ఆయకట్టు డెవలప్‌మెంటు రోడ్స్‌ను వరల్డు బ్యాంకు నుండి డబ్బు వస్తే వేస్తామంటున్నారు. గురజాలనుండి నాలుగు మైళ్ళ దూరంలో వున్న పులిపాడుకు ఎరువుల కట్ట తీసుకు వెళ్ళాలంటే రోడ్డు లేక పోవటంవల్ల నెత్తిమీద పెట్టుకొని మోసుకెళ్ళ వలసి వస్తున్నది. ఆయకట్టు డెవలప్‌మెంటు రోడ్స్‌కు సెపరేట్ డిపార్టుమెంటు పెట్టి పనులు చేయించాలి. అలాగే కనీసం గ్రావెల్ రోడ్స్ అయినా వేసి ఇంటర్ విలేజీ రోడ్లు వేయాలని కోరుతున్నాను.

ఇక పవర్‌కు సంబంధించి రాజారాం గారి దృష్టికి కొన్ని విషయాలు తీసుకు రావలసియుంది. 15 రోజుల కొకసారి భార్య ముఖం చూడటానికి ఇంటికి వెడితే తెల్లవారు ఝామునే చూడాలి తప్ప రాత్రి 6 నుండి 10 గంటల వరకు చూసే అవకాశమే లేదు. ఎందుకంటే విద్యుచ్ఛక్తి వుండదు ఆదే హైదరాబాదు, సికింద్రాబాదుల్లో చూస్తే విపరీతమైన డెకొరేషన్స్, కలర్డు బల్బులు సినిమాహాల్సుకు లగ్జరి విద్యుచ్ఛక్తి వాడు తున్నారు. పల్లెలలో పరీక్షలకు పిల్లలు చదువుకోవాలంటే 6 నుండి 10 వరకు కరెంటు వుండదు. గురజాల తాలూకా హెడ్ క్వార్టర్స్ అయినా అక్కడ రోజుకు రెండు గంటలు కూడా కరెంటు వుండదు ఇండస్ట్రీస్‌కు కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు. కూలీలు వచ్చి కరెంటు లేక వెళ్ళి పోతూవుంటారు. పగలు ఇండస్ట్రీస్‌కు ఇచ్చి రాత్రులు 6 నుండి 12 వరకు ఇండ్లకు సప్లయిచేయండి టౌన్స్‌లో 6 గంటలకే షాప్స్ మూసి వేయమనండి రెండో ఆట సినిమాలు ఆపేయండి. ఇటువంటి వన్నీ చేసి పల్లెలలో రాత్రులు 6 నుండి 10 గంటల వరకూ ఇవ్వండి. పలనాడు క్లస్టర్ స్కీమ్స్ ఎప్పుడో పాస్ అయినా ఇంతవరకూ ఇంప్లిమెంటు కాలేదు. వాటిని దృష్టిలో పెట్టుకోవాలి. శ్రీశైలంకు సంబంధించి పబ్లిక్ సెక్టారులో ఆంధ్ర ప్రదేశ్ కన్‌స్ట్రక్షను కార్పొరేషను ఒక దానిని పెట్టాము. దానిని బలపర్చవలసిన బాధ్యత మన మీద వుంది. దానికి కాకుండా, హిందుస్థాన్ కన్‌స్ట్రక్షను కంపెనీ నుండి టెండర్స్ పిలచి అందులో నష్టమైన ఐటమ్స్‌ను ఎలిమినేట్ చేసి ప్రైవేటు కంపెనికి ఇచ్చే పరిస్థితి కన్పిస్తున్నది. పబ్లిక్ సెక్టారులో వున్న ఆంధ్రప్రదేశ్ కన్‌స్ట్రక్షను కార్పొరేషనుకు ఇస్తే అక్కడి ఇంజనీర్లకు, అధికార్లకు లాభాలురావు, లంచాలురావు అని ప్రైవేటు కంపెనికి ఇవ్వాలను కొంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాజారాంగారు దీనికి స్పష్టమైన సమాధానం చెప్పాలి. ఆంధ్ర ప్రదేశ్ కన్‌స్ట్రక్షను కార్పొరేషనుకు ఇవ్వటానికి పూనుకొంటారో లేదోచెప్పాలి, ట్రాన్స్‌మిషన్స్ చాలకుండా విద్యుచ్ఛక్తి సరిగా సప్లయి కావటంలేదు. ట్రాన్స్‌మిషన్స్ ఎక్కడ తక్కువ వున్నాయో అక్కడకు పంపిస్తూ గ్రామాలలో రాత్రి 6 నుండి 10 వరకు కరెంటు ఇస్తాను. తేనే ఫిర్యాదును ఇక ముందు రానివ్వను అనే హామీని రాజారాంగారు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసి కొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, రాజారాంగారు, తాతారావు గారు వ్యక్తిగతంగా చాలా మంచివారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభిమానం చూర

గొన్నారు. సాంకేతిక నిపుణులుగా అభిమానించుకొనవచ్చు. కాని ఈనాడు ప్రజలు తీవ్రమైన అసంతృప్తికి గురి అయ్యారు. రాజారాంగారు ఇదే వేదిక నుండి, ఈ శాసనసభలో మినిమం గ్యారెంటికి మేము వత్తిడి చేయము, మాలో లోపం వుంది. సకాలంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేని కారణంచేత గత మూడు సంవత్సరాలుగా మినిమం గ్యారెంటిని వేవ్ చేస్తున్నామని స్పష్టంగా ప్రకటించారు. ఎసంబ్లి ప్రొసీడింగ్స్ చూస్తే ఆ ప్రకటన స్పష్టంగా కన్పిస్తుంది. కాని ఎలక్ట్రిసిటిబోర్డు నష్టంలో వుందని, ఎక్యూమిలేటెడ్ లాస్ 37 కోట్లు వుందనే ఉద్దేశంలో చేసిన
12-10 p.m. వాగ్దానానికి భిన్నంగా మినిమం గ్యారెంటి కట్టాలని ఇన్సిస్ట్ చేస్తున్నారు. కరెంటు సప్లయి చేసేటపుడు మీటర్లకు ఎడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్స్ మూడు నెలలు ఏవరేజ్ వేసి కట్టమని వత్తిడి చేస్తున్నారు హార్స్ పవర్‌కు మూడు రూపాయలు కట్టమని వత్తిడి చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వమునకు యివ్వవలసిన బాకీని రైట్ ఆఫ్ చేసి, రైతులకు సబ్సిడి యిస్తేనేగాని ఏమీ లాభములేదు. కాని ఈ రకముగా కమ్మర్షియల్‌గా చూస్తేమాత్రం ఈ బీద ప్రజానీకము తీవ్రముగా యిబ్బందులు పాలు కావలసివస్తుంది. ఈ బీద ప్రజానీకానికి ప్రభుత్వము వారు అండగా ఉండాలి. ఎలక్ట్రిఫికేషన్ ఆఫ్ విలేజెస్ విషయములో రూరల్ ఏరియాస్‌ను దృష్టిలో పెట్టుకొని మాత్రమే ఈ ఎలక్ట్రిఫికేషన్ జరగాలి. ఇతర రాష్ట్రాలకు యీ ఎలక్ట్రిసిటీని యిచ్చేటపుడు మన రాష్ట్రము యొక్క అవసరాలను చూచుకొని మాత్రమే యివ్వాలి. ఇక న్యూ విలేజస్ ఎలక్ట్రిఫికేషన్ విషయములో కె. సి. పంత్‌గారు వ్రాసిన ఒరిజినల్ లెటర్‌ను ముఖ్యమంత్రిగారికి పంపించడము జరిగింది; వారు ఏమన్నారంటే ఎలక్ట్రిఫికేషన్ ఆఫ్ హరిజన వాడాస్, గిరిజన వాడాస్ విషయములో ప్రయారిటీ యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు పంపించినట్లు తెలుస్తోంది. ఒక హరిజన వాడను కూడా మీరు ఎలక్ట్రిఫికేషన్‌కు తీసుకోలేదు. స్పీకర్ సెక్షన్స్‌కు ప్రాధాన్యము యివ్వకుండా ఈ ఎలక్ట్రిఫికేషన్ జరుగుతోంది. మన ప్రోగ్రాములు హరిజన, గిరిజన వాడలను కలుపుకుంటూ యికముందైనా వేసుకోవాలని, అందుకు కేంద్ర ప్రభుత్వమును వత్తిడిచేసి డబ్బు రాబట్టాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వము వారు నిధులు యిస్తామని సరైన టైములో నిధులు యివ్వడములేదని అంటున్నారు. ఈ విషయములో మంత్రిగారు తగు శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ఈ నిధులను సెంట్రల్ గవర్నమెంటు నుంచి, వరల్డు బ్యాంకునుంచి, సౌదీ అరేబియా నుంచి తీసుకురావడానికి ప్రయత్నాలు చేయవలసినదిగా కోరుతున్నాను. మన మంత్రులు విదేశాలకు యాత్రలు వేసుకొని వెడుతున్నారు. మన రాజారాం గారు. తాతారావుగారు వరల్డ్ బ్యాంకు నుంచి ఈ నిధులను తీసుకువచ్చేందుకు తగు కృషి సలుపవలసినదిగా కోరుతున్నాను. ఖర్చులు తగ్గించుకొని టార్‌జెట్స్‌ను రీచ్ కావాలని కోరుతున్నాను. ఇక సూపర్ థర్మల్ స్టేషన్ల విషయములో కె. సి. పంత్‌గారు పత్రికలలో ఒక ప్రకటన చేసారు. రామగుండం థర్మల్ స్టేషన్ విషయములో ఒక ప్రకటన చేసారు. రాష్ట్ర ప్రభుత్వము, ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా ఈ విషయములో తగు శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ఇక కోస్టల్ ఫిషరీస్ ఏరియాలలోని విలేజెస్‌ను పూర్తిగా

విస్మరించడము జరిగింది. కోస్తల్ స్టోరేజ్ ఫ్యాక్టరీల అవసరాలు తెలుసుకొని వారికి రెమ్యూనరేషన్ అయ్యేట్లు చూడాలని ప్రభుత్వమును కోరుతున్నాను. ఇక ఫిషర్‌మెన్ వాలంటరీ లోను కంట్రిబ్యూషన్ అసలే కట్టడములేదు అంటున్నారు. వాలంటరీ లోను కంట్రిబ్యూషన్ అడగకుండా ఈ జాలర్లకు లోనులు మంజూరు చేయాలని కోరుతున్నాను. మనం ఎంతో పబ్లిక్ లోన్సు ఫ్లొట్ చేస్తున్నాము. కాని వారికి ఆ లోనులు అందుతున్నాయా అనేది చూచుకోవలసినదిగా కోరుతున్నాను. ఈ లోనుల విషయములో కూడా రిజర్వు బ్యాంకు వారు, కేంద్రప్రభుత్వము వారిదగ్గరనుంచి రావడములేదు అంటున్నారు. కాబట్టి వారిదగ్గరనుంచి 10 శాతము నుంచి 20 శాతము విద్యుద్దీకరణకు ఖర్చు చేసే మార్గాలు చూడాలని కోరుతున్నాను. ఈ సభను తృప్తిపరచడానికి రాజారామ్‌గారు వాగ్దానము చేసారు. అసలు కేంద్రప్రభుత్వము వారు యింకా ఎక్కువ శాతము రెమ్యూనరేషన్ వచ్చేట్లు చూడమని అంటే మేము అడ్డు పడ్డాము అని రాజారామ్‌గారు అంటున్నారు. యిప్పుడు 20 శాతము రెమ్యూనరేషన్ వస్తేనే ఎలక్ట్రిసిటిని వేస్తామని అంటున్నారు. 20 శాతము రెమ్యూనరేషన్ వచ్చే విలేజెస్ ఎన్ని ఉంటాయని అడుగుతున్నాను. ఇక అండర్ గ్రౌండ్ వాటర్ స్కీములకు యీ ఎలక్ట్రిసిటిని యివ్వాలంటే మీరు గ్యారంటి కొరకు ఎడిషనల్ సెక్యూరిటి డిపాజిట్లు కట్టాలని వారు అంటున్నారు. యిది ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను. 12-16 హెచ్.పి. యూనిట్ ఒకటి పెడితే ప్రజానీకం అంతా కూడా సంతోషిస్తారు. ఈ పన్నులన్నీ వేస్తే **last straw on the Camel's back** గా తయారవుతుందిగాని ప్రయోజనము ఉండదు. ట్రాన్స్‌ఫార్మర్స్ అక్కడ కాలిపోతున్నాయి. అట్లా ఎందుకు కాలిపోతున్నారయో చూడాలని కోరుతున్నాను. అక్కడ ఉన్న ఎలక్ట్రిసిటి ఆఫీసర్సును సంప్రదించి ఇంజనీర్లను సంప్రదించి వెంటనే వాటిని రిప్లేస్ చేయించాలని కోరుతున్నాను. లేకపోతే అక్కడ పైరులు ఎండిపోయే పరిస్థితి వస్తోంది. తాతారావుగారు, రాజారామ్‌గారు కాలిపోయినా వాటిని గురించి పరిశోధన చేసి వాటిని రిప్లేస్, చేసి రైతులను ప్రజానీకమును బాధలనుండి తప్పించవలసినదిగా కోరుతున్నాను. ఎక్కడెక్కడయితే క్రొత్తగా కనెక్షన్లు అడుగుతారో అక్కడ క్రొత్త మీటర్లు కంజ్యూమర్సే కొనుక్కోమని డిపార్టుమెంటు వారివద్ద మీటర్లు లేవని అంటున్నారు. కాబట్టి జిల్లాలవారిగా మీరు ఎంతమందికి మీటర్లు యిచ్చినారు ? ఎంతమందికి మీటర్లు యివ్వబోతున్నారు అనేది యిక్కడ మాకు తెలియపరచవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. మీరు మీటర్లు లేవు అనకుండా కొత్తగా కనెక్షన్‌లు యిచ్చేవారికి మీటర్లు సప్లయి చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయములో మీరు తప్పకుండా బాధ్యత వహించాలని కోరుతున్నాను. మరి రాష్ట్రప్రభుత్వము యీ విధముగా యీ కార్యక్రమాలను డబ్బులేదని, మీటర్లు లేవని స్థంభింప చేస్తే మీరు ఈ విద్యుచ్ఛక్తి కార్యక్రమముల విషయములో ఏ విధముగా టార్గెట్సు ఎచీవ్ అవుతారని అడుగుతున్నాను. పది సంవత్సరాలు అగ్రిమెంటు పీరియడ్ అయిన తరువాత ఆ అగ్రిమెంటుల టెరమ్స్ అండ్ కండిషన్స్ విషయములో పునరుద్ధరణకు పూనుకుంటున్నారు. అది ఎట్లా సాధ్యము అవుతుంది అని అడుగుతున్నాను.

12-20 p.m. రాజారాం గారిని ఒకసారి ఈ సభలో ప్రశ్నిస్తే జీవితాంతము వరకు ఆ అగ్రిమెంటుకు లైఫ్ వుంటుంది అన్నారు, ఎట్లా వుంటుంది? అదిసైం బౌండు అగ్రిమెంటుకదా? పది సంవత్సరాలు మినిమం గ్యారంటీ అగ్రిమెంటులో వుంటుంది, మరి పది సంవత్సరాలు అయిన తరువాత మినిమం గ్యారంటీ యిన్‌సిస్ట్ చేస్తున్నారు, ఈ విషయాలు పరిశీలనచేసి న్యాయం కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద, విద్యుచ్ఛక్తిబోర్డు మీద వుంది. ఇక నాగార్జునసాగరుకు మూడున్నర కోట్లు మాత్రం ఈనాడు సెంట్రల్ ఎసిస్టెన్స్ లభించింది, ఈ డబ్బుతో ఆ ప్రాజక్టును ఎలా పూర్తిచేయాలో ఒకసారి ఆలోచించండి, యిదికూడా అనేక షరతులతో, యిబ్బందులతో కూడినటువంటి సెంట్రల్ ఎసిస్టెన్స్. ఈ సంవత్సరానికి యిచ్చినటువంటి మూడున్నర కోట్లకు ఎందుకు షరతులు పెట్టారు, నాకు అర్థం కావడం లేదు. జాతీయ ప్రాజక్టు కావలసిన నాగార్జునసాగరుకు మూడున్నర కోట్లు యిచ్చి యిట్లా షరతులు విధించడం న్యాయమైన విషయం గాదు, ఎప్పటికి పూర్తిచేస్తారో అర్థంకాని పరిస్థితి. వరల్డు బ్యాంకు టీం విజిట్ చేశారన్నారు, ఎటువంటి నిర్ణయం చేసిందో తెలియదు, యిక కనిగిరి, పొదిలి, దర్శిలకు నాగార్జునసాగరు రైటు కెనాల్ ఫీడ్ చేయవలసిన అవసరంవుంది. మొదట వేసుకున్న బృహత్తర ప్రణాళికలో వుంది, అయితే యింకా గుండ్లకమ్మ ఎక్విడెక్ట్ కార్యక్రమం పూర్తికాలేదు, ఆ తాలూకాలకు పారించ వలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదవుంది. అవి వెనుకబడిన తాలూకాలు. కృష్ణావాటరు రాయలసీమ, నెల్లూరు జిల్లాకు సరఫరా చేయడానికి సుముఖత వెల్లడించినందుకు ముఖ్యమంత్రి గారికి, కృష్ణమూర్తినాయిడు గారికి తప్పకుండా కృతజ్ఞతలు అందజేయాలి, వీలుంటే కృష్ణా పెన్నారును లింక్ చేయగలిగితే శ్రీకాకుళం నుండి మదరాసు వరకు కోస్తా ఆంధ్ర ప్రాంతం, రాయలసీమకు పుష్కలంగా నీరు అందించిన వ్యక్తులు అవుతారు, జాయింటు వెంచరులో సోమశిల ప్రాజక్టును తీసుకునే అవకాశాన్ని అన్వేషించాలి. సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్స్ వస్తుంది, కేంద్రములో సుబ్రమణ్యంగారు వున్నారు, తమిళనాడు ఆంధ్ర జాయింటు వెంచరులలో సోమశిల ప్రాజక్టును తప్పకుండా ఆర్థిక బాధలు లేకుండా త్వరగా పూర్తిచేసుకోడానికి అవకాశాలు వున్నవి. ఫస్ట్ ఫేజ్‌లో నెల్లూరు జిల్లా నాన్‌డెల్టా తాలూకాలకు నీటి వనరుల సదుపాయం కల్పించాలి, ఈ సంవత్సరానికి సోమశిలకు రెండు కోట్లు కేటాయించారు, ఈ విధంగా కేటాయిస్తే ఆ యిచ్చేది ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులకు సరిపోతుంది. కనీసం 5 సంవత్సరాలలో ఫస్ట్ ఫేజ్‌పూర్తిచేసుకోడానికి అవకాశాన్ని ప్రసాదించాలి, కాలవా డ్రేనేజి స్కీము గురించి రాజారాంగారు ఎన్ని ఆదేశాలు యిచ్చినప్పటికి క్రింది నుండి ఎస్టిమేట్సు రావడం లేదు, నెల్లూరు జిల్లాకు సంబంధించి యిది మంచి ప్రణాళిక. అది అమలు జరిగితే వీకరు సెక్షన్సుకు యిచ్చినటువంటి బంజరు భూములకు సౌకర్యం కలుగుతుంది, మురుగు నీరు బయటకు పంపడానికి వీలుంటుంది, దానిని వెంటనే మంజూరు చేయాలి, [illegible] రాజారాంగారు చెప్పిన కండ్లేరు మీద రాపూరు గూడూరు తాలూకాలకు సంబంధించి నీరు పారించే పథకం ఫైనలైజ్ కాలేదు, కనపూర్ కాలవ బెనిఫిట్స్ గూడూరు తాలూకాకు ఎక్స్‌టెండు చేయాలని కోరుతున్నాను, వెంటనే

దానిని యిన్వెస్టిగేట్ చేయించాలి, యిక లిఫ్ట్ యిరిగేషను పథకాలను యిరిగేషను డెవలప్‌మెంటు కార్పొరేషను తీసుకున్నది, రైతుల కొరకు ముందు వుండి యీ యిరిగేషను కార్పొరేషను యిన్వెస్టిగేట్ చేయడం లేదు. రైతులు అప్పు తీసుకుని భరిస్తే తప్ప యీ స్కీములు అమలు జరిగే అవకాశం లేదు. యీనాడు స్వర్ణముఖిలో మామిడి కాలవలో యిన్‌ఫిల్ట్రేషను వెల్స్ వేసే స్కీమును యిరిగేషను డెవలప్‌మెంటు కార్పొరేషను టేకప్ చేయాలి. గూడూరు సూళ్లూరుపేట ఏరియాలో నీటి వసరులు కల్పించాలంటే 15 రోజులు యిన్వెస్టిగేట్ చేసి అంతులేకుండా వెళ్లినటువంటి సందర్భాలు వున్నవి. రైతులతో సంప్రదింపులు లేకుండా వారు పారిపోయిన సందర్భాలు వున్నవి. పోతే డిస్క్రిమినేషను గురించి చెప్పాలి. ఇలా లేకుండా చేస్తామని ముఖ్యమంత్రిగారు ఆనం వెంకట రెడ్డిగారు వాగ్దానం చేశారు. తెలంగాణ ఏరియాలో వంద ఎకరాల ఆయకట్టు వున్న అన్ని యిరిగేషను సోర్సెస్ పి. డబ్లు. డి. లో చేరాయి. రాయలసీమ కోస్తలో ఆంధ్రలో 200 ఎకరాలు వుంటేనే పి. డబ్ల్యు. డి. అంటున్నారు. ఎందుకు యీ డిస్క్రిమినేషను? సమైక్యవాదులుగా వుంటున్నాము. యీ డిస్క్రిమినేషను వుండడం ఏమిటి? అది న్యాయం గాదు. పోతే ఇనాం ఎబాలిషన్ యాక్టు. జమీందారీ ఎబాలిషన్ యాక్టు అమలు అయిన తరువాత మాజీ యినాందారు, మాజీ జమీందారు గ్రామాలలో వుండే యిరిగేషన్ సోర్సెస్‌ను పి. డబ్ల్యు. డి. ఎందుకు స్వాధీనం చేసుకోలేదు. దాని గురించి ఆలోచించాలి, యిక కొత్త వర్క్సును టేకప్ చేయమని కేవలం స్పిల్‌ఓవరు వర్క్సుకే ప్రాధాన్యం యిస్తామని చెప్పడం న్యాయం గాదు. సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద బేక్‌వర్డు ఏరియాస్ క్రింద నిర్ణయించబడిన అన్ని ప్రాంతాలలో కొత్త పనులు మైనరు యిరిగేషను క్రింద ప్రారంభించాలి. కమ్యూనిటి యిరిగేషను వెల్స్‌కు ప్రాధాన్యం యివ్వండి. ముఖ్యంగా హరిజనులకు, గిరిజనులకు యిచ్చే బంజరు భూములకు కమ్యూనిటి యిరిగేషను వెల్స్, ఫిల్టర్ పాయింట్సువల్ల ఎంతో సహాయకారిగా వుంటాయి. వాటికి ఎక్కువ ఖర్చు చేయండి. యిక తూపులి ఆనకట్ట విషయం. ఆనెం వెంకటరెడ్డిగారు, గోపాలకృష్ణగారు వినాలి. అది ఎ. సి. సుబ్బారెడ్డిగారి కాలములో మంజూరు అయిన పథకము. ఆనాడు అవసరమని మంజూరు చేసిన పథకము. పి. వి. నరసింహారావుగారు శంఖుస్థాపన చేసిన పథకము. వారికి ముందు యింకెవరైనా శంఖుస్థాపన చేసి వుండవచ్చు. యీనాడు వున్నట్లుండి 8 లక్షల పథకము ఎవరో కాంట్రాక్టరు పుణ్యమా అంటూ, టెండరు పిలిస్తే తట్ట మట్టి తోటి వెళిపోతే, ఎస్టిమేటు రివైజ్ అయి 11 లక్షలు తయారు అయితే యిది అన్‌రెమ్యునరేటివ్ అని, స్పిల్‌ఓవరు వర్కు కాదని, కొత్త పని అని చేయడం లేదు. పైగా వున్నట్లుండి యీ స్కీము అనవసరము అన్నారు. ఎ. సి. సుబ్బారెడ్డిగారికి అవసరమని ఎందుకు కనబడింది. పి. వి. నరసింహారావుగారికి అవసరమని ఎందుకు కనబడింది. ఎందుకు పునాది రాయి వేశారు, యిప్పుడు దానిని డ్రాప్ చేస్తున్నామంటే సమంజసముగా వుంటుందా ఆలోచన చేయాలి. స్వర్ణముఖిలోకి వచ్చే నీటిని స్టోరు చేయడానికి తూపిలి ఆనకట్ట వుపయోగపడుతుంది. [illegible]నికి భిక్ష పెట్టినటువంటి వ్యక్తులు అవుతారు. వెంటనే దానినైన

యాక్షన్ తీసుకోవాలి. ఇక మాగ్జిమం వాటర్ లెవల్ సమస్య. 5, 10 సంవత్సరాలుగా చెరువుల క్రింద ఎబౌ ఎఫ్ టి ఎల్ సాగు చేసుకుంటున్న వీకరు సెక్షన్సుకు చెందినవారు వున్నారు. వారందరికి డి ఫారం పట్టాలు యిచ్చినటువంటి సంఘటనలు వున్నవి. ఉన్నట్లుండి మాగ్జిమం వాటరు లెవల్ పైన వుండే డి ఫారం పట్టాలు మంజూరు చేయడానికి, పర్మనెంటు పట్టాలు యివ్వడానికి లేదని నిర్దేశించినట్లయితే ఎంతవరకు న్యాయంగా వుంటుంది ? రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించినట్లు అన్పించడం లేదు. యింజినీర్లవద్ద నుండి వచ్చినటువంటి ఆదేశాలు, క్రింద వున్న వుద్యోగులు రెవిన్యూ డిపార్టుమెంటు కంకరెన్సు యివ్వకున్నా అసిస్టెంటు యింజినీర్లు, ఎగ్జిక్యూటివ్ యింజినీర్లు నిరాకరించినందున, ఎబౌ ఎఫ్ టి ఎల పట్టాలు యివ్వకుండా చేస్తామంటే వారి గతి ఏమి కావాలి ? అందుకని ఎబౌ ఎఫ్ టి ఎల్ సాగు చేసుకుంటున్న రైతాంగానికి డి ఫారం పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్):—అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. మెదకు జిల్లాలో గజ్వేల్లి తాలూకాలో ఎన్నో చెరువులను, కుంటలను రైతులకు, వెనుకబడిన షెడ్యూల్డ్ కులాలవారికి, గిరిజనులకు సహాయపడాలని సర్వే అయితే చేస్తున్నారు, గాని అసలు పని అవడం లేదు, నెహ్రూగారు వున్నప్పుడు నాగార్జునసాగరు పోచంపాడు లాంటి ప్రాజక్టులకు శంఖుస్థాపన చేసారు. దానివల్ల యిప్పుడు ఎంతో మంది బ్రతుకుతున్నారు. మా వద్ద రాచగుట్ట గురించి చెప్పాను, దాని క్రింద 1170 ఎకరాల ఆయకట్టు వుంది. సర్వే చేశామంటున్నారు. ఛీఫ్ యింజినీరు గాని ఎస్. ఇ. గాని తొందరగా శ్రద్ధ తీసుకొని చేస్తే బాగుంటుంది. తరి భూములు చేసుకొని బీదవారు బాగుపడడానికి వీలుంటుంది. పేద ప్రజలు తరి చేసుకుంటారు. వ్యవసాయదారునికి విద్యుచ్ఛక్తి లేకపోతే

12-30 p. m. నానా ఇబ్బందులు పడుతున్నారు. కనుక వారికి విద్యుచ్ఛక్తి సక్రమంగా సరఫరా చేయాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటిలో లొల్లలు జరుగుతున్నాయి. అవి లేకుండా చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వం వారు డిపార్టుమెంటువారికి తగిన కేటాయింపులు చేయకపోతే ఈ కరెంటు విషయంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. మా తాలూకాలో ఎన్నో మోటార్లు తెచ్చుకున్నారు. వాటికి మిత్తులు తగులుతున్నాయి. మా తాలూకాలో తునికి అనే గ్రామం ఉంది అక్కడివారు 20 మోటార్లు తెచ్చుకున్నారు. కాబట్టి వారికి తగు సహాయం చేయాలని కోరుతున్నాను. అక్కడ కొడిగల్ల అనే గ్రామం ఉంది. ఆ చెరువు కట్టలు కిరీ సంవత్సరాల క్రితం కొట్టుకు పోయినవి. ఇప్పుడు ఈ 20 సూత్రాల పథకం మంచి అయినా కొంత డబ్బు కేటాయించి దానిని బాగుచేయించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, ఈ రోజున మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్సు మొత్తం అన్ని డిమాండ్సుకన్నా ఎక్కువ డిమాండు చేసి తీసుకొంటున్న విషయం మీకు తెలియనిదికాదు. మన పవర్ మినిష్టరుగారి

98,75,79,000 రూ. లు తీసుకొంటున్నారు. మీరు ఇన్ని కోట్ల రూపాయలు తీసుకొంటున్నారు, ఇన్ని కోట్ల రూపాయలు ఈ సంవత్సరం ఖర్చు చేస్తున్నారు కదా—గ్రామీణ ప్రాంతాల పరిస్థితి ఏమీ బాగుపడడం లేదు. ఏ గ్రామానికి ఎలక్ట్రిసిటీ ఇవ్వడంలేదు, అంటే మంత్రిగారు బాధపడతారు. ప్రాజెక్టులు కట్టే దానికి ఇందులోనుంచే ఇవ్వాలి, మునిగిపోయేవారికి ఇందులోనుంచే కాంపెన్సేషన్ ఇవ్వాలి అందుచేత ఏ గ్రామానికి కూడా కొత్తగా ఎలక్ట్రిసిటీ ఇచ్చే పరిస్థితులు లేవని మంత్రిగారు అంటారు. ఈ గొడవ అంతా సామాన్య ప్రజలకు తెలియడం కష్టం. ప్రజలు సౌకర్యాలు కావాలని కోరతారు. తన వ్యవసాయానికి బావులనుంచి నీరు తోడుకోడానికి కరెంటు కావాలని, లైట్లు కావాలని కోరడం సహజం. మంత్రిగారు చెప్పే సమాధానాన్నిబట్టి గ్రామాలకు ఈ సంవత్సరం కొత్తగా అయితే ఎలక్ట్రిఫికేషను ఇచ్చే పరిస్థితి లేదని తెలుస్తున్నది. ఇన్ని స్కీమ్స్ వేసి నారూరల్ ఏరియాలను డెవలప్ చేయకుండా మీరు ఎప్పుడూ ఏవో సాకులు చెబుతూ ప్రజలను అణుస్తూ ఉంటే అది సమంజసమైన విషయం కాదని మంత్రిగారు అర్థం చేసుకోవాలి. తెలంగాణాను అమ్ముకొని ఇక్కడ మంత్రులుగా ఉండడానికి ఈ మంత్రి వర్గం ఉండడానికి ఆస్కారం చేసిన 6 సూత్రాల పథకం ఫండ్సు కూడా మీరు సకాలంలో ఖర్చుచేసి ప్రజలకు ఏదైనా సౌకర్యాలు కలుగజేసారా అంటే అది కూడా లేదు. మీకు ఏరకమైన ఫండ్సు వచ్చినా ఫండ్సు చాలడం లేదు, మెటీరియల్సు లభ్యం కావడం లేదంటే ప్రజలు ఎంతవరకు క్షమిస్తూ ఉండాలో మీరే సమాధానం చెప్పాలి. మొన్న 4వ తేదీ నుంచి 280 మెగావాట్సు పవర్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితిలోకి మనం వచ్చాము. మనం నిర్ణయించుకున్న ప్లాను ప్రకారం అవి పూర్తి అయ్యేప్పటికి శ్రీ రాజారాంగారు కాని వారి కుమారులు కాని బ్రతికి ఉంటారనే నమ్మకం లేదు. మన మనమల కాలానికి పూర్తి అవుతుందో లేదో కూడా చెప్పలేము. ఈ మందకొడితనంతో ఈ ప్రాజక్టు ఎప్పటికి పూర్తి అవుతుంది. విదేశాలు డబ్బు ఇస్తే వరల్డు బ్యాంక్ డబ్బు ఇస్తే పూర్తి చేసుకోగలుగుతాము. విదేశాలనుండి ఎందుకు, ఆ విదేశాల నుండి ప్రభుత్వాలు ఎదురు చూడడం ఎందుకు, కాదు మన దేశంలో డబ్బు ఉంది. ఇక్కడే అప్పు తీసుకునే పరిస్థితి ఉండి కూడా చేయడం లేదు. ఎవరైతే ఇండస్ట్రియలిస్టులున్నారో, ఎవరికి ఈ పవరుతో ఎక్కువ అవసరం ఉందో అటువంటి భాగ్యవంతుల దగ్గర నుంచి మీరు అప్పు తీసుకోవడానికి వీలుంది. మీకు కావలసిన ఎలక్షను ఫండ్సు కోటానుకోట్లు వసూలు చేసుకోవడానికి వీలుంది కాని ప్రజలకు అవసరమైన పనుల కోసం వసూలు చేయడానికి వీలులేదా? ఈ ఫండ్సును మీరు ఉచితంగా తీసుకోవడం లేదు. మీరు అప్పుగా తీసుకోవచ్చు. అలాగ తీసుకొని దీనిని తొందరగా పూర్తి చేస్తే బాగుంటుంది. 1976-77 కు 300 మెగావాట్లు, 1977-78 కి 310 మెగావాట్లు, 1978-79 కి 420 మెగావాట్లు కన్నా ఎక్కువ ఉత్పత్తి చేయాలని అనుకొంటున్నాము. ఈ మాత్రం అయినా చేయగలిగితే మంత్రిగారు మంచివారనే పేరు తెచ్చుకుంటారు. కాని నాకైతే అనుమానం. మన మంత్రులు కాని అధికారులు కాని చాలా మంచివారు, అసెంబ్లీలోనే అధికారులు చాలా ప్రతిష్ఠాత్మకమైన

పని చేస్తున్నారని అంటున్నప్పుడు మేమూ అనాలి. ఆఫీసర్లు మంత్రులను అంటారు, మంత్రులు ఆఫీసర్లను అంటారు. శాసనసభలో మంత్రులు అంటున్నప్పుడు బయట అనుకోనడంలో ఆశ్చర్యం ఏమి ఉంది? ఇక దౌర్భాగ్యులు ఎవరంటే ప్రజలు. ఎవరైతే టాక్సు రూపేణా డబ్బు పేచేస్తున్నారో వారు చెడ్డవారన్నమాట.

12-40 p.m.

వాళ్లను గుర్తించే పరిస్థితిలో వాళ్ళ కోర్కెలు వినే పరిస్థితిలో లేరని చెప్ప డానికి విచారిస్తున్నాను. ప్రజల సమస్యను అర్థం చేసుకొని మీరు కాని అధికారులు యితరులు కాని యెవరైనా సరే వేల రూపాయలు తీసుకుంటూ సౌకర్యాలు [illegible] విస్తున్నారో మీరు ప్రజలకు ప్రతి సంవత్సరము కొంతయినా సౌకర్యం చేయించ [illegible] నికి పోయినప్పుడు ప్రజలెంత బాధపడుతున్నారో ఆలోచించండి. వారు మిమ్ము దూషించక పోవచ్చు. నేను ఖచ్చితంగా చెప్పాలంటే ఏ మంత్రిగాని, యే అధికారి కాని యీ రోజు ప్రజలతో దూషణ పొందనివారు లేరని చెప్పడానికి సాహసిస్తు న్నాను. మీ ముందు చెప్పే సాహసం లేకపోవచ్చు. కాని యిలాంటి ప్రజల గురించి మీరు సులభంగా అనుకోవచ్చు. ఈ రోజు భారతదేశంలో సెంట్రల్ గవర్న మెంటు మన్ననలకు మీరు ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా సహాయపడుతూ ఆంధ్ర ప్రదేశ్ నుంచి పార్లమెంటు మెంబర్స్ కాని లేదా ప్రభుత్వం కాని యెక్కువగా తోడ్పాటు చేస్తున్నప్పుడు మీకు గెట్స్ యెక్కడకు పోయినాయని చెబుతున్నాము. మీరు పదవులను నిలబెట్టుకోడానికి నిజంగా యీ రాష్ట్రానికి కావలసిన సౌకర్యాలు కొరకు సెంట్రల్ గవర్నమెంటు మీద వత్తిడి తెచ్చి మీరెందుకు డబ్బు తీసు కొనిరారు అని అడుగుతున్నాము. చిన్న చిన్న రాష్ట్రాలు కోటానుకోట్ల రూపా యలు తీసుకొని వెళుతున్న ఉత్తర రాష్ట్రాలు దక్షిణ ప్రాంతాన ఉన్న మద్రాసు మీకన్న యెన్నో రెట్లు డబ్బు తెచ్చుకోగలిగినాయి. కాని యింత విశాల మైన మన రాష్ట్రానికి యింత విశాలమైన మన మంత్రివర్గం దీని విషయంలో కృషి చేయడం లేదు. మీ స్వంత విషయంలో యెన్నైనా చేసుకోవచ్చు. 24 గంట లలో 22 గంటల కాలం మీ కొరకు ఉపయోగించుకోండి. మిగిలిన రెండు గంటలు మన రాష్ట్రం కొరకు వినియోగించుకోండి. అప్పుడు రాష్ట్రం బాగుపడు తుంది. రాష్ట్ర పురోభివృద్ధి చేస్తామని మీరు బ్రహ్మాండమైన సభలో [illegible] చెప్పుకొనే పొగడ్తలు పొగడ్తగానే ఉండిపోతాయి. కాని అవి ప్రజలకు మాత్రం సహాయపడవు. మనకున్న గ్రామాలలో మీరిచ్చిన పోటు ప్రకారము 10664 గ్రామాలలో ఎలక్ట్రిఫికేషన్ చేసినట్లు చెప్పారు. ఈ పద్ధతి ప్రకారం దాదాపు 38 పర్సెంటు యీ గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ ఇచ్చినట్లయింది. మనము [illegible] పర్సెంటు ఈ గ్రామాలకు ఎలక్ట్రిఫికేషను చేస్తే [illegible] గ్రామాలకు [illegible] [illegible] [illegible] చెప్పటానికి 10, 15 సంవత్సరాలలో అయినా మొత్తం గ్రామాలలో ఎలక్ట్రిఫికేషన్ [illegible] [illegible] గురించి [illegible] 75 [illegible] ఇచ్చినట్లు ఉంది. కాని యింతమందిలో 2 [illegible] మీ ప్రాణాలమీద యేడుస్తూనే ఉంటారు. వేసవికాలం వచ్చితే [illegible]

వద్దనివాళ్లు ఉంటనే ఉండరు. మీరిచ్చినవి వారికి సరిపోవు. వారు పంటలు పండించుకోవడానికి వారికి స్కీము ఫిక్స్ చేసి పూర్తిగా నీరు యిచ్చి వారికి సౌకర్యం కల్పిస్తున్నారంటే అది లేదు. మనము దాదాపు బావుల ద్వారా కాని ట్యూబ్ వెల్స్ ద్వారా కాని 8.4 లక్షల హెక్టార్ల సేద్యం చేస్తున్నాము. కనీసం అర్ధం అయినా బావులలో నీరు ఎలక్ట్రిఫికేషన్ సహాయంతో తీసుకోడానికి అవకాశం కావాలి. ఇటువంటి పరిస్థితులలో విస్తీర్ణంగా నీరు యివ్వడానికి శక్తివంతమైన పవర్ మీరు కేటాయించడం అవసరం. ఒక సంధర్భంలో రైతులకు ఎలక్ట్రిఫికేషన్ యివ్వకపోతే రైతులు చాలా నష్టపడతారు. ఇప్పుడేమో కోర్టుకు వెళ్ళడానికి లేకుండా చేశారు. కనుక సరిపోయింది. కాని, యెటువంటి నష్టం వచ్చినప్పటికి మీమీద ప్రభుత్వం మీద నష్టపరిహారానికి దావాలు వేయవలసిన పరిస్థితి ఉంటేదేమో కాని యీ రోజులలో ఉన్న అధికారాలు అన్నీ తీసివేశారు. పెద్దవాళ్ళు చంపినా విచారణ లేకుండా కాన్‌స్టిట్యూషన్ ఎమండ్ చేశారు. బలిమెల ప్రాజెక్టు గురించి చెప్పవలసింది ఉంది. ఈ బలిమెల ప్రాజెక్టు కట్టాలనుకున్నప్పుడు సంజీవరెడ్డిగారి కాలంలో మన ముఖ్యమంత్రిగారు. ఆ ముఖ్యమంత్రిగారు యిద్దరూ కలసి దీనిని 24 కోట్ల రూపాయలతో కట్టడానికి ఒడంబడిక జరిగింది. సంజీవరెడ్డిగారు ఒక చోటు చూపించి యిక్కడ కట్టినట్లయితే డబ్బు యెక్కువయినా కాని మేము సిద్ధంగా ఉన్నామని అంటే ఆ ముఖ్యమంత్రిగారు ఒప్పుకోలేదు. ఇప్పుడెక్కడయితే బలిమెల ప్రాజెక్టు కట్టారో అక్కడ కట్టేదానికి ఇప్పుడు ఖర్చు అవుతున్న దానిలో యెక్కువ అవుతుంది మేము దానిని భరించలేమని సంజీవరెడ్డిగారంటే దానిని మేము భరిస్తాము యిప్పుడు యెస్టిమేటెడ్ అమౌంటు లో 50 పర్సంటు మీరు యివ్వవలసిందిగా మిగిలినది యెంత యెక్కువయితే అంత డబ్బు మేము భరిస్తామని ఒక అగ్రిమెంటుకు వచ్చి వారు 16 కోట్ల రూపాయలు మనతో తీసుకున్నారు. దాదాపు వారు ఆ స్కీము పూర్తి చేశారు. ఆ లోగా కొందరు ముఖ్యమంత్రులు వెళ్ళిపోయిన తర్వాత యీ రోజున కున్న నందినీశతపతి గారు యీ పాయింట్ లేవదీసి కేంద్రం వరకు తీసుకువెడితే వారు ఒకపర్యాయం వారితో అగ్రిమెంటు ప్రకారం అర్ధం డబ్బు మీరు తీసుకున్నారు తీసుకున్న తర్వాత మీరు యెక్కువగా క్లెయిమ్ చేయడానికి యెక్కడ ఉంది అని అన్నారు. ఈ పరిస్థితులలో ఒక రోజున హఠాత్తుగా పేపర్లో మన ముఖ్యమంత్రిగారు భువనేశ్వరం వెళ్ళడం అక్కడ సంప్రదించడం, వాళ్ళు యెవరైతే యెక్కువగా ఖర్చు పెట్టారో దానిలో షేర్ తీసుకోవాలని దాదాపు 14 కోట్ల రూపాయలు అధికంగా యివ్వడానికి అంగీకరించారని చూశాము. ఈ రకంగా ఒక పర్యాయం అగ్రిమెంటు తీసుకున్న తర్వాత వారికి సౌకర్యంగా యేర్పడడానికి కట్టుకున్న స్థలంలో మన మంచితనాన్ని చూపెట్టడానికి యీ బలిమెల ప్రాజెక్టుకు 14 కోట్ల రూపాయలు యివ్వడానికి అంగీకరించారే ఆ 14 కోట్ల రూపాయలతో యిప్పుడు నిర్మాణంలో మన ప్రాజెక్టుల మీద ఖర్చుపెడితే తొందరగా అవుతుంది. దీనికి మంత్రిగారు తమ సమాధానములో చెప్పాలని కోరుతున్నాను. క్లస్టర్ స్కీము విషయంలో కొన్ని

ప్రపోజల్స్ మంత్రిగారు శ్రద్ధ తీసుకొని పంపించడం జరిగింది. క్లస్టర్ స్కీమ్స్ గ్రామాలలో యెక్కడ శాంక్షన్ అయినాయో తెలియడం లేదు. ఈ క్లస్టర్ స్కీమ్స్ 1975-76 లో శాంక్షన్ అయి 1976-77 లో నిర్మాణం కావలసినటువంటిది దాని గురించి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. అన్ని యిక్కడనే ఖర్చు చేస్తూ ఇవి రూరల్ యేరియాకు యేమీ యివ్వలేక పోతున్నాము. దీనికి కొంత క్రియాత్మకమైన చర్యలు తీసుకొని రూరల్ యేరియాను దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనన్ని యెక్కువ గ్రామాలను ఎలక్ట్రిఫై చేయాలని, వీటికి అవసరమయితే కొన్ని కోట్ల రూపాయలు పబ్లిక్ నుంచి రుణాలు తీసుకొని ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. యిరిగేషన్ వ్యవహారం యిది ఒక సముద్రం. ఈ సముద్రంలో యే ఫైల్ యెక్కడ ఉంటుందో తెలియదు. దీని గురించి చెప్పాలంటే ఒక విషయం గురించి ముఖ్యమంత్రిగారు యెస్టిమేటెడ్ అమౌంట్ తెలుసుకుందామని మూడు పర్యాయాలు సి.ఇ. జనరల్ ఆఫీస్‌కు వ్రాస్తే ఆ ఫైల్ యెక్కడకు పోయిందో తెలియదు. ఎట్లా పోయిందో కాని బహుశ అది పాత కాగితాలు అమ్మేదానిలో పోయిందేమో. ఆ ఫైల్ కనీసం రిజక్టు చేయడం కాలేదు. ఉన్న ఫైలును ముట్టడం లేదు. బహుశ దీనిమీద క్వశ్చన్ ఉంది. దీనికి కూడా సమాధానం చెప్పాలి. మన సేఫ్ పెరుగుతోంది కాని పనులు సక్రమంగా జరగడం లేదని చెప్పడానికి చింతిస్తున్నాను. ఏ ఫిఫ్త్ ప్లానులో కాని, నార్మల్ ప్లాన్ స్కీము సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రకారం మనము యేదైనా తీసుకున్నప్పుడు ఒక్కొక్క సంవత్సరం వరకు యిన్‌వెస్టిగేషన్ చేయని స్కీములు ఉన్నాయి. కాని మా ఉర్దూలో అంటారు బహూమీద మంజూరీ. ప్రభుత్వం మంజూరు చేస్తుంది. సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రకారం యిటువంటి స్కీమ్స్ శాంక్షన్ అవుతాయి. యిది డిపార్టుమెంటు నుంచి యిన్‌వెస్టిగేట్ చేసి ఎస్టిమేషన్ తయారు చేయడానికి చాలా కాలం పడుతుంది. కొన్ని కొన్ని చెప్పాలంటే సిక్స్‌పాయింట్ ఫార్ములాలో శాంక్షన్ అయినవి ఒకటిన్నర సంవత్సరం అయినా దానివైపు చూడడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పైరవీకి హద్దు లేకుండా ఉంది. ఈ పైరవీలు చేస్తున్న పనులు దృష్టిలో చూస్తే అంధేరాప్రదేశ్ అనే పేరు పెడితే బాగుంటుందేమో అన్న పరిస్థితి వచ్చింది. కోటానుకోట్ల రూపాయలు యీ సర్వీసెసుమీద ఖర్చుపెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు దానకర్ణులు ప్రతి సంవత్సరం 30 కోట్ల రూ.లు యిచ్చినాము, తీసుకోండి అంటారు: ఈ తింటున్న కోలదీ వారు పనులేమైనా చేస్తున్నారా అంటే
12-50 p.m. మొద్దుబారుతనం యెక్కువ అయింది. మేము చేయనప్పుడే యిట్లా చేస్తున్నారు. ఇంకా చేయకుండా ఉంటే యింకా బాగా చేస్తామని యిస్తారేమోనని వారికి గ్యారంటీ దొరికినది. హృదయ విదారకమైన పరిస్థితులు జరుగుతున్నాయి. 10 వేలు, 20 వేలు ఎస్టిమేట్ శాంక్షన్ చేయాలంటే దానికి తగిన డిప్యూటీ ఛీఫ్ ఇంజనీరు దగ్గర పెట్టనిదే ఈ రోజు కూడ శాంక్షన్ కావడం లేదు. ఇట్లా అనేకం జరిగినాయి. స్పెసిఫిక్ కేసెస్ యిచ్చాము. ఆ మంత్రులే బంధువులు, కులస్థులు. వారి ఫ్రెండ్స్ బంధువులు, కులస్థులు అయినా కారణం చేత తెలిసికొని వారు ఎవరెవరు ఉన్నారో వారందరిని తీసివేయడానికి బదులు వారందరిని రక్షిస్తున్నారు. వారికి మీకు

సంబంధాలు ఉన్నాయని అనవలసి వస్తున్నది. ఈ బడ్జెట్‌లో యిన్నికోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రజల కొరకు ఈ పని కావాలని శాంక్షన్ తీసుకొని ఆ డబ్బు కేటాయించినప్పుడు ఆ సంవత్సరంలో ఖర్చు పెట్టకపోతే ఎందుకు ఖర్చు చేయలేదు, ఎందుకు వారి మీద చర్య తీసుకోలేదని ఆ డిపార్టుమెంట్ వారిని అడుగుతున్నారా ? ఎందుకు యిన్ని కోట్ల రూపాయలు యిస్తున్నారు ? ఎందుకు లాప్స్ అవుతున్నాయి ? ఎందుకు ఆ డబ్బు వాపసు వస్తున్నది? అటువంటి వారి మీద చర్య తీసుకోకపోతే యింకెవరి మీద చర్య తీసుకుంటారు. మైనర్ యిరిగేషన్ విషయంలోగాని, మేజర్ యిరిగేషన్ విషయంలోగాని జరుగుతున్నజాప్యాన్ని అరికట్టాలి. ప్రజలకు 'సేవ చేయడం కొరకు వారు యిక్కడ ఉన్నారు. ఈ పరిస్థితులలో ఏ అధికారి అయితే యిటువంటి పనులు చేస్తున్నారో, ఎవరు సక్రమంగా పనులు చేయడం లేదో వారి మీద చర్య తీసుకోవాలి. ఇంకా కొందరు అధికారులు ఉన్నారు. చాలమంచి వారు: ఎవరు చూసిన మంచివారు అంటారు. పని మాత్రం చేతకాదు. మంచితనం ఉంటే పెన్షన్ యిచ్చి కూర్చోబెట్టండి. కాని టెక్నికల్‌గా వీరు ఉన్నప్పుడు, టెక్నికల్‌గా వీరు దేశానికి ఉపయోగపడుతున్నారా ? టెక్నికల్‌గా రాష్ట్రానికి ఉపయోగపడుతున్నారా లేదా అని చూడండి. టెక్నికల్‌గా పెట్టిన తరువాత, మంచివాడు ఆఫీసులో కూర్చుంటాడు, ఎవరిని ఏమి అనడు, బాధ పెట్టడు అంటే దేనికొరకు మనం ఖర్చు పెట్టినది? కొంత పని చేయాలి. రాష్ట్రానికి అభివృద్ధికరమైన పని చేయాలి. ఎవరైతే చేయరో వారిని నిర్దాక్షిణ్యంగా శిక్షించాలి. ప్రజలు నమ్మి మిమ్ములను ఈ మంత్రివర్గంలో ఉంచినది నిర్దాక్షిణ్యంగా పని చేస్తారని. తప్పకుండా ప్రజల కొరకు సేవ చేస్తారనే ఉద్దేశ్యంతో పెట్టారు. అధికారులకు భయపడి, ఎవరైతే చెడ్డ అధికారులు ఉన్నారో వారి గురించి చర్య తీసుకోకుండా ఉంటే ప్రజలు ఏమి అనుకుంటారో ? పునరాలోచించవలసిందిగా ప్రార్థిస్తున్నాను మన రాష్ట్రంలో 132.4 లక్షల హెక్టార్ల వ్యవసాయం చేస్తున్న భూమి యున్నది. ఇరిగేషన్ క్రింద 32.8 లక్షలు హెక్టార్ల మాత్రం తీసుకురాగలుగుతున్నాము. ఇది కూడ భగవంతుడు సకాలంలో వర్షించి, సక్రమంగా నీరు యిచ్చి, మహానుభావుడు రాజారామ్‌గారు, తాతారావు గారు కరుణించి బావుల ద్వారా నీరు తీసుకోడానికి కరెంట్ సప్లయి చేస్తే 32.8 లక్షలు హెక్టార్స్ మాత్రం వచ్చినది, ఈ రకంగా చూసుకుంటే కనీసం ఇంకో [illegible] సంవత్సరాలకు అయినా 2/3 వంతుల ఏరియాను యిరిగేటెడ్ ఏరియాగా మార్చడానికి ప్రయత్నం చేయగలమా ? చేయగలిగే శక్తి మనం సంపాదిస్తామా [illegible] ప్రశ్నిస్తున్నాను. ఈ డిపార్టుమెంట్ ఎక్కువగా తహారు, తఫాదిల మీద చాల కేంద్రీకరణ ఉంటుంది. ఆ కేంద్రీకరణ కాస్త కన్‌స్ట్రక్టివ్ సైడ్ చూడాలని [illegible] చేస్తున్నాను? ఎక్కడ చూసినా గాడవలే ఉంటాయి. క్రింద లెవెల్‌లో [illegible] లెవెల్‌లో జరుగుతున్న పనుల జాప్యం గురించి మంత్రిగారి దగ్గరకు [illegible] రావలసి వస్తుంటే మంత్రులు యాక్షన్ తీసుకోవాలి. ఈ చిన్న పనులు [illegible] కుండా మంత్రుల దగ్గరకు వచ్చినందుకు ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేసి, యిప్పటి నుంచి అయినా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

గోదావరి బరాజ్, నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం ఈ ప్రాజెక్ట్సు ఎలిఫెంట్స్. ఇవి సంపూర్తిగా చేసిన నాడే మిగతా వాటిని చూస్తే దానికి వీలు అవుతుంది. ధీతుం ఎత్తె పద్ధతి కాకుండా ఈ సంవత్సరం పంట పండింది. టార్గెట్స్ వసూలు చేసుకొన్న దానికి పోను ప్రభుత్వం మార్కెట్ రేట్‌కు పర్‌చేజ్ చేసి ఏరాష్ట్రం తరుగు రాష్ట్రం ఉన్నదో అక్కడకు మీరే పర్మిట్స్ తెచ్చుకొని మీరే అమ్ముకుంటే దాని ద్వారా డబ్బు తెచ్చుకోండి. సెంట్రల్ గవర్నమెంట్ దగ్గర నుంచి తెప్పించుకోనే ధాన్యాన్ని మానుకోమనండి. మీరే సెంట్రల్ గవర్నమెంట్‌కు యివ్వండి. దాని ద్వారా డబ్బు తెచ్చుకోండి. ఈ విధంగా చేసి మన ప్రాజెక్టులు పూర్తి చేసే ప్రయత్నం చేయాలి. అలా చేయని పక్షంలో చాల నష్టంవస్తుంది.

గ్రౌండ్ వాటర్ స్కీమ్ విషయంలో చాల ఆలస్యం జరుగుతున్నది. కొన్ని జిల్లాలలో సర్వే జరుగుతున్నది. సర్వే జరిగిన చోట ఇంప్లిమెంటేషన్ చూసుకోవడం లేదు. గ్రౌండ్ వాటర్ స్కీమ్స్ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తు న్నాను. తెలంగాణాలో రాయలసీమలో మైనర్ యిరిగేషన్ చాల తక్కువ యున్నది. 10 సంవత్సరాల నుంచి తెగిన చెరువులు ఉన్నాయి. ఇది చాల దారుణ మైన పరిస్థితి ఆలోచించాలి. దీనికి పెట్టింది 18 కోట్ల రూపాయలు. అనం వెంకట రెడ్డిగారు చాల బాధపడుతూ ఉండవచ్చు. బాగా కృషి చేయగలిగిన స్టాఫ్ ను సృష్టించుకోండి. పోట్లాడండి. శాసనసభలో మేము గట్టి సపోర్ట్ యిస్తాము. 18 కోట్ల రూపాయలు కాదు, 50 కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టమని మేము ముఖ్యమంత్రిగారిని ఫైనాన్స్ మినిస్టర్‌గారిని మెంబర్స్ గట్టిగా చెప్పి ఎక్కువ యిచ్చే ప్రయత్నం చేస్తాము గాని 18 కోట్ల రూపాయలు వచ్చే సంవత్స రానికి కృషి చేసి ప్రయత్నం చేయవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అధ్యక్షా, ముగింపు సభ్యులతో కలిపి 20 మంది సభ్యులు మాట్లాడినారు. అందరు కూడ చాల బాగా మాట్లాడినారు [illegible] అయన చెప్పి. మంచి చెడు తెలుసు ఉంటే బాగా ఉంటుంది, [illegible] [illegible]గా యున్నది. ఆయనను అభినందిస్తున్నాను. [illegible] [illegible] సర్దుకో చేసి. ఈ నాడు ఓవర్ ఆల్ పిక్చర్ గాని చూసినట్లయితే [illegible] [illegible] ఎంతవరకు తప్పుచేసినట్లయితే లోపాలు [illegible]. [illegible] [illegible] ముగిస్తా వారు [illegible] యింతవరకు 20.88 మిలియన్ హెక్టార్స్ [illegible] యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయగలిగాము [illegible] [illegible] ఆ విషయాలు కూడ [illegible]మైన [illegible], 2.2 [illegible] [illegible] నేను ఓవర్ ఆల్ పిక్చర్ యిస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో [illegible] [illegible]లాయకి అయిన భూమి 400 లక్షల ఎకరాల పైన ఉన్నది. మేజర్, మీడియమ్, మైనర్, లిఫ్ట్ యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేయడానికి అవకాశం ఉన్న భూమి 225. 250 లక్షల ఎకరాల వరకు యున్నది. మనం యింతవరకు [illegible] [illegible] మనవి చేస్తున్నాను. గోదావరి [illegible] సిస్టమ్ [illegible] చేస్తాము.

| | |
|---|---|
| Godavary Delta | 9.98 lakh acres. |
| Krishna Delta | 11.60 lakh acres. |
| K.C. Canal | 1.84 lakh acres. |
| PVB, L.L.C. | 40,000 acres. |
| TBB HLC Stage I | 1.88 lakh acres. |

మొత్తంగా 29.57 లక్షల ఎకరాలు ఉంటుండగా నాలుగవ ప్లాను క్రింద వచ్చినవి 1-00 p.m.
నాగార్జునసాగరు క్రింద 10.88 లక్షల ఎకరాలు, పోచంపాడు క్రింద 1.82 లక్షల ఎకరాలు, హెచ్.ఎల్.సి. క్రింద 20 వేల ఎకరాలు వచ్చాయి. యిప్పుడు మనం [illegible] పథకాల క్రింద 11.87 లక్షల ఎకరాలు తీసుకువచ్చాం. దీని ప్రకారం స్ట్రీ-ష్టాప్ పిరీడ్ లో గ్రౌండ్ వాటర్ క్రింద 46 లక్షల ఎకరాలు వరకు ఇరిగేషనల్ పొటెన్షియల్ ఉంటే నాలుగవ ప్లాను ప్రకారం 28.75 లక్షల ఎకరాల వరకు ఉంటే. ఐదవ ప్లానులో పూర్తిగా చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఏదైనప్పటికి ఐదు సంవత్సరాలు దాటకుండా పూర్తి అవుతుందనే విశ్వాసం గౌరవ సభ్యులకు ఇస్తున్నాను. ఇప్పుడున్న ఎలకేషన్స్ ప్రకారం 18.5 కోట్లు వరకు నాగార్జునసాగరుకు ఎలోకేట్ చేస్తే—గత సంవత్సరం 17 కోట్లు, ఈ సంవత్సరం 18.5 కోట్లు చేసినప్పటికి 18 కోట్లు వరకు పోవడానికి రీఎలోకేషన్స్ వస్తాయి. ప్రపంచ బ్యాంకు ఋణం రావడానికి కూడా పూర్తి అవకాశం ఉంది—అది వచ్చిన తరువాత ఇప్పుడు వేసుకున్న కార్యక్రమాలు ప్రకారం శేషించిన 10 లక్షల 45 వేల ఎకరాలు సాగులోనికి రావడానికి అవకాశం ఉంది. అందులో ఎటువంటి అనుమానానికి ఆస్కారం లేదు. తప్పకుండా పూర్తి అవుతుంది. దాని ప్రకారంగా నైతేనేమి, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రకారం ఐతేనేమి, మన రాష్ట్రం అదనంగా 20 లక్షల ఎకరాలు భూమి సాగులోనికి తీసుకురావలసి ఉంది. అందులో మనకున్న కార్యక్రమం ఏమిటి అని అడిగినప్పుడు నాగార్జున సాగరు క్రింద 10.45 లక్షలు, పోచంపాడు ప్రాజెక్టు క్రింద 8.20 లక్షల ఎకరాలు హెచ్.ఎల్.సి. క్రింద 1.05 లక్షల ఎకరాలు, వంశధార క్రింద 1.50 లక్షల ఎకరాలు, ఈవిధంగా ఉన్నాయి. పోచంపాడు క్రింద నాగార్జునసాగరు కంటె తొందరగా పూర్తి అవుతుందనే విశ్వాసం మాకు ఉంది. ఇప్పుడున్న ఎలోకేషన్స్ బట్టి కాని ఎగ్జిక్యూషనులో కనిపించే టెంపో బట్టి కాని తప్పకుండా 8.20 లక్షల ఎకరాలు వస్తాయనే విశ్వాసం ఉంది. వంశధారకు సంబంధించి గత సంవత్సరం మూడు కోట్లు ఈ సంవత్సరం నాలుగుకోట్లు కేటాయించడమే కాకుండా వంశధార రెండవదశ ప్రారంభించాలనే ఉద్దేశంతో ఇన్వెస్టిగేషను జరుగుతున్నది. అది పూర్తి కాగానే ఈ సంవత్సరంలోనే రెండవ దశను ప్రారంభించాలనే ఉద్దేశం [illegible] [illegible] కూడా ప్రకటించినారు. [illegible] [illegible]. [illegible] కోట్లు మొదటి దశకు నాలుగుకోట్లు రెండవదశకు కేటాయించినాము. [illegible] రెండవదశ కూడా ప్రారంభిస్తామనే విశ్వాసం మాకు ఉంది. మొదటి దశలో 1977 జూను నాటికే 50 వేల ఎకరాలకు నీరు వస్తుందనే విశ్వాసం ఉంది. పంచవర్ష ప్రణాళికలో వంశధార క్రింద 150 వేల ఎకరాలు వస్తాయని అనుకుంటున్నాము. మీడియం ఇరిగేషను ప్రాజెక్టులు, స్పిల్ ఓవర్ స్కీములు మొత్తం 17 స్కీములుంటే 14 [illegible].

ఫీడరు చానెల్స్‌కు కాని లాండ్ ఎక్విజిషను కొరకు కాని చిన్న మొత్తాలు కేటాయించినప్పటికి దె ఆర్ ఫిజికల్లీ కంప్లీటెడ్. మిగతా మూడు స్కీములు, తాండవ, పులివెందుల, గాజులదిన్నె-యీ మూడు స్కీములకు కేటాయింపులు ఎక్కువ చేయడం జరిగింది. పులివెందుల స్కీము ఒకటి రెండు సంవత్సరాలు ఆలస్యమైనా మిగతావి రెండూ యీ సంవత్సరం లోగా కాని వచ్చే సంవత్సరం కాని పూర్తి అవుతాయని మనవి చేస్తున్నాను. ఇప్పుడే పరశురామనాయుడు గారు జంఝావతి స్కీము గురించి చెప్పారు. ఆ స్కీమును ప్రారంభించారు. అది కాకుండా విశాఖపట్నం జిల్లాలో రైవాడ, కోన స్కీములు ప్రారంభించారు. పెదవాగు రిజర్వాయరు ఖమ్మం జిల్లాలో ప్రారంభించారు. నెల్లూరు జిల్లాలో కనుపూరు కెనాలు గండిపాలెం ప్రాజెక్టు ప్రారంభించారు. అంతే కాకుండా మేజరు యిరిగేషను స్కీము సోమశిల ప్రారంభించారు. గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు చేసిన వాగ్దానం ప్రకారంగా 50 లక్షలు కేటాయించి ప్రారంభించడము జరిగింది. శ్రీనివాసులురెడ్డి గారు చెప్పినట్లుగా, దీని ప్రయోజనాలు పొందాలనే ఉద్దేశ్యం ఉంది. ఒక ప్రక్క పెద్దలు చెప్పిన వైట్ ఎలిఫెంట్స్‌ను పూర్తి చేసుకుంటూ, రెండవ ప్రక్క వీటిని యింక్రీజ్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఐదవ ప్రణాళికలో కాకపోయినా, ఆరవ ప్రణాళిక మొదటినాటికయినా మొదటిదశను పూర్తిచేసే అవకాశం ఉంది. ఆ విశ్వాసంతోనే రాబోయే సంవత్సరంలో అప్పటికంటే అధికంగా కేటాయింపులు చేయాలనే అభిప్రాయము ఉంది. 14 క్రొత్త మీడియం ప్రాజెక్టులు కూడా ప్రారంభించాలన్నే అభిప్రాయం ఉంది. వాటికి యిందులో కేటాయింపులు చేయలేకపోయినా, గత సంవత్సరం ఆరు ప్రాజెక్టులకు ఎక్కువగా ఏ విధంగానయితే కేటాయించినామో అదే విధంగా నాన్-ప్లాన్ క్రింద కొంత ప్రొవిజన్సు యిచ్చి 14 స్కీములు తీసుకోవాలని ఉంది. పరశురామ నాయుడు గారు 45 లక్షలు అన్నారు. అది సరికాదు, 70 లక్షలు అవుతుంది. ఆయన కోరిన ప్రకారం కావడమే కాకుండా ఎంతవరకు కమాండబిలిటీ ఉంటుందో అంతవరకు యిరిగేషనుకు తీసుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా ఎవరయినా హెడ్‌లో దురదృష్టవశాత్తు ఉంటే వారికి లిఫ్ట్ యిరిగేషను సౌకర్యం ప్రొవైడ్ చేయాలని అనుకుంటున్నాము. రైవాడ ప్రాజెక్టు విషయములో ఒరిస్సా ప్రభుత్వంతో ఎగ్రిమెంటు తీసుకోవడం జరిగింది. అది కంప్లీట్ అవుతుందని ఆశిస్తున్నాము. అయినప్పటికి కొన్ని ఫార్మాలిటీలు ఉన్నందున పూర్తి అవుతుందని చెప్పడానికి లేదు. ఇబ్బంది ఏమీ లేదు. తప్పకుండా ఫైనలైజ్ అవుతుందనే మేము అనుకుంటున్నాము. అదే విధంగా ... దండిగ్రాం వద్ద ... సువర్ణముఖిలకు రెండు ఆనకట్టలు కట్టి పెద్ద రిజర్వాయరు తయారుచేసి ... బొబ్బిలి, పాలకొండ తాలూకాలలో (20 వేల) ఎకరాలకు ... సాగుకు నీరు వచ్చే అవకాశం ఉంది. రైవాడ స్కీము క్రింద 40 వేల ఎకరాల వరకు పొటెన్షియల్ క్రియేట్ చేయవచ్చు. ఇప్పుడు అనుకున్న 14 స్కీములలో ... దండిగాం, మద్దివలస, తెలంగాణాలో ఏడు స్కీములు, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని ట్రైబల్ ఏరియాలలో రెండు స్కీములు, రాయలసీమలో

మూడు స్కీములు మొత్తం 14 స్కీములు ప్రారంభించాలని వివరాలు ఇవ్వడం జరిగింది. వేటికయినా క్రొత్త వాటికి మేము పునాదిరాళ్లు వేస్తామంటే అవి గట్టి పునాదిరాళ్లు అని చెబుతున్నాను. ఆఖరున మాట్లాడిన వారు తమ సహజ ధోరణిలో విమర్శన చేయడం జరిగింది కాని అటువంటిది జరగడం లేదు. మానవ స్వభావం కనుక నూటికి నూరు పాళ్లు చేయలేం కనుక ఏదైనా ఉంటే చెప్పవచ్చు. అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. గత సంవత్సరం ఆరు ప్రాజెక్టులకు నిధులు కేటాయించిన తరువాతనే పునాదిరాళ్లు వేయడం జరిగింది, ఇప్పుడు కూడా నిధులు కేటాయించిన తరువాతనే స్కీములు తయారైన తరువాతనే పునాదిరాళ్లు వేయడం జరుగుతుంది. ఇదివరకు పునాదిరాళ్లు వేసిన స్కీములు విషయంలో — ఫీజిబిలిటీ లేని వాటి విషయం ఎట్లా ఉన్నా, మిగతావి కన్సిడరేషను లోనికి తీసుకొని తప్పకుండా చేయాలనే సంకల్పముతో ప్రభుత్వం ఉంది. ఇప్పుడే ఒక సభ్యుడు గోదావరి నీరు ఉపయోగించుకోడాన్ని గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు ఆలస్యం చేయకుండా ఎసెంబ్లీ జరుగున్న కాలంలోనే పోలవరంలో బ్యారేజి ఇన్వెస్టిగేషన్ చేయడానికి 15,20 రోజుల క్రితమే నన్ను ఇరిగేషన్ సెక్రటరీని, చీఫ్ ఇంజనీర్లని కూర్చోబెట్టి ఒక నిర్ణయం తీసుకుని రెండు డివిజనులు ప్రారంభించడానికి వెంటనే వారు ఉత్తర్వులు ఇచ్చారు. గోదావరి వాటర్ డిస్ప్యూట్ సెటిల్ కావడం చాల బ్రహ్మాండమైన విషయం. ఈ విధమైన ధైర్య సాహసాలలో ముందుచూపుతో విమర్శలకు కూడా లొంగకుండా ఖచ్చితమైన నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారిని సభ్యులందరూ అభినందించారు. వారికి నేను కృతజ్ఞత తెలుపుకుంటున్నాను. ఈ చారిత్రాత్మక నిర్ణయం వలన మనకు గోదావరిమీద కట్టడాలన్నిటికి ఒక క్లియరెన్సు వచ్చింది. తప్పకుండా పోలవరం దగ్గర గోదావరిబ్యారేజి చేపట్టడం చేయడం జరుగుతుంది. పులిచింతల విషయం సభ్యులు సూచించారు. తప్పకుండా వేటికైతే క్లియరెన్సు వచ్చిందో వాటిని అన్నిటిని ప్రారంభించాలని ప్రభుత్వానికి దృఢ సంకల్పం ఉంది. దానికి దైవ సంకల్పంకూడా కలిసి రావాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితిగతులు పెంచుకోవాలని, మొట్టమొదట ఇరిగేషను పొటెన్షియాలిటి పెంచుకోవాలి తరువాత పవర్ (విద్యుచ్ఛక్తి) పెంచుకొని, ఇండస్ట్రీస్ తీసుకువచ్చి రాష్ట్రాన్ని ఆర్థికంగా బలవత్తరం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మనం క్రొత్తగా ప్రారంభిస్తున్న స్కీములద్వారా ఐదవ పంచవర్ష ప్రణాళిక ఆఖరు నాటికి 18.27 లక్షల ఎకరాలు మీడియమ్ మరియు మేజర్ ఇరిగేషన్ క్రిందికి వస్తాయి. అది కాకుండా గత సంవత్సరంలో ప్రారంభించిన 6 మీడియమ్ ప్రాజెక్టులద్వారా, రేపు తలపెట్టిన 14 ప్రాజెక్టులు ద్వారా మొత్తం 1.48 లక్షల ఎకరాల వరకు సాగులోనికి రావడానికి అవకాశం ఉంది. ఇవి అన్నీ ఈ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేయాలనే అనుకుంటున్నాము. వీటి అన్నిటివల్లా మనకు పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి 104 లక్షల ఎకరాలకు పైగా ఇరిగేషన్ పొటన్షియల్ క్రియేటు చేసుకోడానికి అవకాశం ఉంది. ఇవన్నీ పూర్తి చేసుకుంటే మనం 20. 21 లక్షల ఎకరాలవరకు అదనంగా సాగుకు తీసుకువచ్చే

1-10 p.m.

అవకాశం ఉంది. దాని వల్ల మన ప్రధానమంత్రి ఇచ్చిన కోటా మించకుండా మనం ముందుకు వెడతాముగాని తగ్గే అవకాశం లేదు. వంక సత్యనారాయణగారు నాగార్జున సాగరు ప్రాజెక్టు తాలూకు వివరాలు అడిగారు. నాగార్జునసాగర్ పొటన్షియాలిటీ క్రియేటు చేసిన ఏరియాలో ఐ.డి. క్రింద లోకలైజ్ చేసిన వాటికి రెండవ పంటకు నీరు ఇవ్వడం జరిగింది. నాగార్జున సాగరు ప్రాజెక్టు రిజర్వాయరులో 20 లక్షల ఎకరాలకు సరిపోయే నీరు ఉంటుంది. ఇంతవరకు 10 లక్షల ఎకరాలవరకే పొటన్షియల్ క్రియేటు అయింది. నీరు అధికంగా ఉంది కాబట్టి ఐ.డి. వాళ్ళు కూడా వెట్ క్రింద కల్టివేటు చేసుకుంటే 5 సంవత్సరాలవరకు పర్మిషన్ యివ్వడం జరుగుతుంది. 5 సంవత్సరాలు అయిన తరువాత ఇది పూర్తి అయిపోతుంది. ఇక దానిని ఎక్స్టెండు చేసే ఉద్దేశం లేదు. మొత్తం ఏకరేజి వచ్చినతర్వాత ఆలోచించడానికి అవకాశం ఉంటుందేమో. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో సెకెండు క్రాపుకు ఇచ్చింది టెంపరరీగా ఇచ్చిందిమాత్రమేగాని పర్మనెంటుగా ఇచ్చింది కాదు. కాని అందులో హార్డ్ కేసెస్ మాత్రం ఎగ్జామిన్ చేసి తప్పకుండా ఇవ్వడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. ఆయకట్టు రోడ్డుల విషయంలో ఇప్పుడు కమేండు ఏరియా డెవలప్ మెంటు ప్రోగ్రామ్ జరుగుతోంది. మొదట పోచెంపాడు చేశారు. తరువాత నాగార్జున సాగర్ లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్ కాకుండా తుంగభద్ర హైలెవెల్, లోలెవెల్ కెనాల్స్కి కూడా ఎక్స్టెండు చేశారు. మొన్న ప్లానింగు కమిషన్ మెంబరు వచ్చిన తరువాత కృష్ణా గోదావరి డెల్టాలకు కూడా ఎక్స్టెండు చేయాలని చెప్పిన మాట తమకందరికి తెలుసు. ఈ రోడ్డులన్నీ జిల్లా పరిషత్తు అయినా సరే, పి.డబ్లు. డి. అయినా సరే. ఏ రోడ్సు అయినా సరే అర్ అండ్ బి ద్వారా చేయించాలన్నారు. నాగార్జునసాగరు ప్రాజెక్టుకి సంబంధించిన రోడ్డులన్నీ కూడా అర్ అండ్ బి ద్వారానే ఎగ్జిక్యూట్ చేయించాలని, మెంటేయిన్ చేయించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. మిగతా విషయాలలో నిర్ణయం తీసుకోలేదుగాని వాటిపైన ప్రభుత్వం తరువాత పరిశీలన చేయడం జరుగుతుంది. శ్రీనివాసులరెడ్డి గారు బల్లవోలు డ్రయినేజి స్కీము విషయం అడిగారు. ఈ స్కీము రిఎగ్జామిన్ చేయడం అయిపోయింది. ఏలూరు టౌంకు ఏమాత్రం నష్టం కలుగకుండా అది ఎగ్జామిన్ చేయడం జరుగుతుంది. కందలేరు ప్రాజెక్టుకు కూడా ఎస్టిమేటు ప్రిపేరు అయింది. దానిని మళ్లీ పరిశీలన చేయడం జరుగుతుంది. కానుపూరు కెనాల్ని ఫీడు చేయడానికి కందలేరుని ఎక్స్టెండు చేయమన్నారు. **We have already taken up that work sir, it is in progre s** కనిగిరి దర్శి, పొదిలి తాలూకాలు నాగార్జునసాగరు మొదటి దశలో కొద్ది కొద్దిగా వస్తాయిగాని రెండవ స్టేజిలో వాటికి పూర్తిగా వస్తుంది. వరల్డ్ బ్యాంక్ లోన్ రావడం వల్ల. ఇన్క్రీజడ్ ఎలొకేషన్ వల్ల తొందరగా పూర్తి అవుతుందని విశ్వసిస్తున్నాము. కనిగిరి దర్శి పొదలి తాలూకాలలో మాత్రం మొదటి దశలో ఇన్క్లూడ్ అయినవారికి మాత్రం తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది. విజయలక్ష్మి గారు పంపారిజర్వాయర్కి సత్యనారాయణస్వామి వారి పేరు పెట్టమన్నారు.

చాల సంతోషం. తప్పకుండా మేము ఆలోచన చేస్తాము. చేయడానికి ప్రయత్నం చేస్తాము. కెనాల్స్ రీమోడలింగు, హైలెవెల్ చానల్స్ అన్నీ కూడా ఎగ్జామిన్ చేసి ఎంతవరకు వీలుంటే అంతవరకు వీటికి న్యాయం చేస్తామని నేను హృదయపూర్వకంగా మనవిచేస్తున్నాను. శ్రీ పాపిరెడ్డిగారు పెన్నారు విషయం, పుట్టకన్న బేలెన్స్‌డ్ రిజర్వాయరు విషయంలో అడిగారు. వీటన్నిటినీ ఎగ్జామిన్ చేస్తున్నాము. కిషన్‌రావుగారు అడిగిన గోదావరి నార్తు కెనాల్ విషయంలో ఇన్‌వెస్టిగేషన్ జరుగుతోంది. కడమ్ ప్రాజెక్టును ప్రికేరియస్ సోర్సు క్రింద డిక్లేరుచేయమన్నారు, అది సాధ్యంకానిది అయినప్పటికి I shall get it examined జలందూర్ ప్రాజెక్టు మీడియమ్ కాదు. దానికి మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు చెప్పాలి. కరీమ్ నగర్ సర్కిల్ విషయం మేము అది కరీమ్‌నగరులో పెట్టాలా, ఆదిలాబాదులో పెట్టాలా అని ఆలోచన చేస్తున్నాము. కరీమ్ నగరులో ఇప్పటికే పోచంపాడు సర్కిల్స్ రెండు ఉన్నాయి. కాబట్టి ఎంప్లాయిమెంటు ఆపర్చ్యునిటీస్ అన్ని జిల్లాలకు ఉండాలనే ఉద్దేశ్యంతోనే జిల్లాకు ఒక సర్కిల్ పెడుతున్నాము కాబట్టి ఎక్కడ సర్కిల్స్ లేవో అక్కడ టేకప్ చేయాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం ఉంది. It is under examination, We will take a decision. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ విషయంలో మొత్తం కెనాల్ కంప్లీటు అయిన తరువాత ఆలోచన చేయబడుతుంది. నేను ఇప్పుడు చెప్పడానికి అవకాశంలేదు. ఇది ఎక్కువ ఖర్చుతో కూడినది. పరిశీలనలో ఫీజిబిలిటీలేదని కూడా తేలినది. I shall again get it examined. ఇర్రిగేషను కన్‌స్ట్రక్షన్ కార్పొరేషనును ప్రారంభించాము. దానిని 1-20 p. m.
ప్రారంభించిన తరువాత ఆ కార్పొరేషను క్రియేట్ చేసిన ఇర్రిగేషను పొటెన్షియల్ కాని, వారు చేస్తున్న పనులు గాని చూసినపుడు చాల బ్రహ్మాండముగా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈనాటివరకు మొత్తము 80 కోట్ల విలువగల పనులు ప్రారంభించారు. ఇంకా అభివృద్ధి చేస్తున్నారు. చాలమంది టెక్నికల్ పీపుల్‌కి, నాన్ టెక్నికల్ పీపుల్‌కి ఎంప్లాయిమెంటు ఆపర్చ్యూనిటీస్ క్రియేట్ చేయడం జరిగింది. దీని విషయములో ప్రభుత్వము ప్రోత్సాహము ఇస్తూ పైకి తీసుకు రావడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఇర్రిగేషను డెవలప్‌మెంటు కార్పొరేషను పని ప్రారంభించినది. ఈ సంవత్సరం చేసినపనులు, ముందువచ్చే పనులు మాష్టరు ప్లానులో చెప్పడం జరిగింది. 50 శాతం వరకు ప్రభుత్వము సబ్సిడీ యివ్వాలనే సూచన చేశారు. డైరెక్టర్సు తీసుకొన్న నిర్ణయము మీద ఎలాంటి ఇన్‌సెన్‌టివ్స్ యివ్వాలని ప్రభుత్వం నిర్ణయము తీసుకొన్నది మనవిచేస్తాను.

Directors have evolved principles for fixation of economic water rates and Government issued orders fixing subsidy at the rate of Rs. 141 per acre— Rs. 88 for Kharif and Rs. 63 for Rabi for the first five years of irrigation and reduced rates during 6th and 7th years. Agreements for supply of water have also been finalised and are being entered into in respect of various schemes of supply of water.

కార్పొరేషనును ప్రారంభించాము. కమర్షియల్ లైన్స్‌పైన రన్ కావలసివుంటుంది. మేజరు కాని, మీడియం కాని, మైనరు ఇర్రిగేషను పథకాలు కాని అవకాశము లేనిచోట లిఫ్ట్ ఇర్రిగేషను పెట్టుకొనవలసి వుంటుంది. కార్పొరేషనును కమర్షియల్ లైన్‌మీద రన్ చేయాలనుకొన్నపుడు కొంచెము కాస్టలియర్ వ్యవహారము అవుతుంది. ఏమైనప్పటికి ఇన్‌సెంటివ్స్ క్రియేట్ చేసినందువల్ల ప్రజలు ముందుకు వస్తున్నారు. ఏ స్కీము వల్ల అవకాశము లేనివారికి లిఫ్ట్ ఇర్రిగేషను ఉపయోగపడుతుంది. తరువాత మోడరనైజేషను సెల్‌ని ఏర్పాటు చేసుకొన్నాము. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలో తక్కువ నీటిని ఉపయోగించి ఎక్కువ పంట పండించడానికి, వేస్టేజి లేకుండా చూడడానికి ఈ సెల్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. పరిశీలన జరుగుతున్నది. ఫలితాలు బాగానే వచ్చినవి. దీనిమీద ప్రభుత్వము కొంత డబ్బు కేటాయించి కృష్ణా, గోదావరి డెల్టాలలో లైనింగ్ ఏర్పాటు చేయాలవేది వుంది. కమాండ్ ఏరియా డెవలప్‌మెంటు క్రింద విస్తరణ జరగాలి, క్వాలిటీ కంట్రోల్ డిపార్టుమెంటు ఏర్పాటు చేసుకొన్నాము. మోసనీర్రిలో గాని, కాంక్రీట్ విషయములో గాని క్వాలిటీని టెస్ట్ చేసి మంచి క్వాలిటీ వర్క్ చేయించడానికి ఏర్పాటు చేసుకొన్నాము. ఇర్రిగేషను డిపార్టుమెంటును అభివృద్ధి చేసుకొని మొత్తముమీద కార్యక్రమాలను విస్తరింప చేసుకొని రాష్ట్రములో ఎక్కువ ఆయకట్టు సేద్యములోకి తీసుకురావడానికి ప్రయత్నము చేస్తున్నాము. డ్రెయినేజి సెస్ విషయము చెప్పారు. మొదట 89 కోట్లకు ఎస్టిమేట్ జరిగినప్పటికి ఇప్పుడు అది 69 కోట్ల వరకు పోయింది. 11 సంవత్సరములలో ఈ సెస్‌వల్ల రు. 30 కోట్లకంటె ఎక్కువరాదు. 11 సంవత్సరముల తరువాత ఈ డ్రెయినేజి సెస్ వసూలుచేయడం జరగదు అని కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇకమీదట మిగతా డబ్బు ప్రభుత్వం భరిస్తుంది. దీనిలో ప్రభుత్వము ఎందుకు కేటాయింపు చేయలేదు అనేది వచ్చింది. మనకు నాగార్జునసాగర్ ప్రాజక్టు వైట్ ఎలిఫెంట్‌గా కన్పిస్తున్నది. పోచంపాడు అట్లాగే వుంది. సోమశిల కాని ఇంకొకటి కాని ప్రయత్నము చేస్తున్నపుడు ప్రారంభించిన ప్రాజక్టులపైన కేంద్రీకరించి పూర్తి చేయాలనే సంకల్పము వుండుటవల్ల ఎక్కువ నిధులు కేటాయించడానికి అవకాశము లేకపోయింది. ఈ సంవత్సరం కొంతవరకు సహాయము చేయాలనే మంచి సంకల్పం వుంది. ఖచ్చితముగా ఇది చేస్తామని చెప్పే అవకాశం లేకపోయినా కొంత చేయడానికి అవకాశము వుంటుంది. వసూలైన డ్రెయినేజి సెస్ రు. 21 కోట్లకంటె ఎక్కువ వుండదు. 26 కోట్ల వరకు ఖర్చు చేయడం జరిగింది. ప్రభుత్వము మొదట యిచ్చిన 8 కోట్లు కాకుండా డ్రాట్ రిలీఫ్ ఫండ్ కొంత ఇవ్వడం జరిగింది. దానిపైన సీతకన్ను వేయలేదని మనవిచేస్తున్నాను. ఎక్కువ సేద్యము చేయడానికి వీలుగా నీరు యివ్వాలనే ప్రయత్నము చేస్తున్నాము. దీనిమీద విమర్శించడానికి అవకాశము లేదు. సభ్యులు చాల బాగా మాట్లాడినారు. కనుక గౌరవ సభ్యులను అభినందిస్తున్నాను. రంగదాసుగారు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేస్తామని మనవిచేస్తూ కట్ మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని ఈ డిమాండ్‌ని ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి రాజారాం :— అధ్యక్షా, చాలమంది గౌరవ సభ్యులు విద్యుత్ పద్దుపైన మాట్లాడుతూ చక్కని సలహాలతోపాటు విమర్శలు కూడా చేయడం జరిగింది. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు అంచనాలు చర్చించే సందర్భములో కూడా అనేకమంది గౌరవ సభ్యులు విద్యుచ్ఛక్తి మీద చాల చర్చించారు. ఈ శాఖలో ఏమైనా పొరపాట్లు వుంటే వాటిని సరిదిద్దుకొని ముందు కార్యక్రమాలను జరుపుకొనడానికి ఇది ఒక గైడ్ లైన్‌గా వుంటుందని భావిస్తున్నాను. విమర్శ చేసినవారికి, సలహాలు ఇచ్చిన వారికి ప్రప్రథమముగా అభినందనలు తెలియజేస్తున్నాను. దీనిపైన వచ్చిన విమర్శలకు చాలవరకు ఆర్థికమంత్రిగారు తన సమాధానములో కవర్ చేసి నాకు ఏమీ మిగల్చలేదు. వ్యక్తిగత విషయాలు చెప్పడం జరిగింది. వాటివరకు నేను పరిమితమై నా జవాబును పూర్తి చేస్తాను. చర్చలలో 4 విషయాలు నా దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రములోని విద్యుదుత్పాదన గురించి ప్రధానంగా తెలవిచ్చారు. గత 4 పంచవర్ష ప్రణాళికలలోను విద్యుదుత్పాదన విషయములో కొంత నిర్లక్ష్యము జరిగిందనే మాట అందరమూ ఒప్పుకొన్నాము. దానివల్ల రాష్ట్రములోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు వ్యవసాయ రంగములోను, పారిశ్రామిక రంగములోను కుంటుపడడము యదార్థమనేది అందరూ గుర్తించాలి. దీని ప్రాధాన్యతను గుర్తించి విద్యుదుపాదన చేయడానికి అనేక కార్యక్రమాలు తలపెట్టామనేది అందరికీ తెలుసు. నిన్న మొన్ననే లోయర్ సీలేరులో ఒక యూనిట్‌ని కమీషన్ చేయడం జరిగింది. మన రాష్ట్ర గ్రిడ్ కి 100 మె.వా. అధికంగా రావడం జరిగింది. ప్రతి విషయము నా నోట్‌లో వివరముగా చెప్పాను.

లోయర్ సీలేరు, అప్పర్ సీలేరు, నాగార్జునసాగర్, శ్రీశైలం, కొత్తగూడెం, విజయవాడ విషయం వివరంగా చెప్పడం జరిగింది కనుక ఇప్పుడు ఎక్కువగా చెప్పే అవసరం లేదు. ఒకటి మాత్రం రంగదాసుగారు, ఇతర సోదరులు కొంత అనుమానం వ్యక్తం చేశారు, ఇవి పూర్తి చేయగలుగుతారా అని. ఈనాడు కేటాయించిన డబ్బు చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే వైఖరి చూస్తే తప్పని సరిగా 1978–79 వరకూ, అయిదవ ప్రణాళిక ఆఖరు వరకూ చేపట్టిన ఈ కార్యక్రమాలు తప్పనిసరిగా అనుకున్న ప్రకారం పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను. 1976-77 సంవత్సరానికి 320 మెగావాట్ల లోయర్ సీలేరు క్రింద 100 మెగావాట్లు, కొత్తగూడెంలో 220 మెగావాట్లు, తప్పనిసరిగా యాడ్ చేయడం జరుగుతుంది. దానితో మన రాష్ట్రంలో మన ఉత్పత్తి శక్తి చాలావరకూ పెరుగుతుందని మనవి చేస్తున్నాను. శ్రీశైలంకు ఎంత డబ్బు కేటాయించబడిందో అందరకూ తెలుసు. దానిని తొందరగా పూర్తి చేయటానికి కేంద్రప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము. వరల్డు బ్యాంకు ద్వారా, ఇతరత్రా సహాయం కోరటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మధ్య సౌదిఅరేబియా, వెస్టు జర్మని కన్సల్టెంట్స్ వచ్చి నాగార్జున సాగర్, శ్రీశైలం చూడటం జరిగింది. వారికి కావలసిన వివరాలు అందచేయడం జరిగింది. సహాయం వస్తుందని ఆశ ప్రకటిస్తున్నాను. మొన్ననే యూనియన్ మంత్రి పంత్‌గారు ఈ ప్రాజెక్టులన్నీ చూసి వెళ్ళారు. వారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ చెప్పడం జరిగింది. ఆ సహాయం అందుతుందని ఆశిస్తున్నాము.

ఆ సహాయం కూడా అందితే ఇంకా చురుకుగా కార్యక్రమం జరిగి ఎడ్వాన్స్‌గా పూర్తి చేయటానికి అవకాశం వుంటుంది. నాగార్జునసాగర్‌లో ఒక సెట్ 1977లో పూర్తిచేయటానికి-కన్వెన్షనల్ డ్రైవ్ సెక్షన్-ఆ కార్యక్రమం జరుగుతున్నది. యూనియన్ మంత్రిగారు చూసి సంతృప్తి పడ్డారు, సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమం అనుకూలంగా జరుగుతుంది. దానితోపాటు ఈ దేశంలో 7 యూనిట్స్ రివర్సుబుల్ పంప్ సెట్స్ నాగార్జునసాగర్‌లో ప్రతిపాదించాము. అవి ఇంతవరకూ ఎక్కడా ఎక్స్‌పెరిమెంట్ చేయబడలేదు. మనకు వున్న నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి, వ్యవసాయంతో పాటు విద్యుచ్ఛక్తిని కూడా ఉత్పన్నం చేయాలనే ఉద్దేశంతో ఫ్రెంచివారితో సంప్రదింపులు జరుగుతున్నాయి. అది

1-30 P. M. తొందరగానే సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు చేపడుతున్న కార్యక్రమాలు తొందరగా పూర్తిచేయడంతో పాటు కొత్తగా చిన్నచిన్నవి ఇన్వెస్టిగేట్ చేయడం జరుగుతున్నది. అవి నా నోట్‌లో మనవి చేశాను. నాగార్జునసాగర్ లెఫ్ట్, రైటు కెనాల్స్, బలిమెల, పులిచింతల హైడల్ ప్రాజెక్టు వున్నాయి. రాజలక్ష్మిగారు పులిచింతల హైడల్ ప్రాజెక్టు గురించి చెప్పారు, అది ఇన్వెస్టిగేషన్ జరిగింది. 60 మెగా వాట్స్ ఉత్పాదన కొరకు ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయడం జరుగుతున్నది. ఉత్పత్తి విషయంలో చురుకుగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సాధ్యమయినంతవరకూ ఆర్థికవనరులు కల్పించటానికి ప్రయత్నిస్తున్నాము. ఈసందర్భంలోనే నాగిరెడ్డిగారు శ్రీశైలం ప్రాజెక్టు విషయం చెప్పారు. ప్రైవేటు కంట్రాక్టర్స్ సరిగా పనిచేయడంలేదని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషనుకు నేనే స్వయంగా తీసుకువెళ్ళి ప్రైవేటు కంట్రాక్టర్స్‌ను తీసివేసి వీరికి పని అప్పగించడం జరిగింది. వారు ఈనాడు పనిచేస్తున్నారు: ఆంధ్రప్రదేశ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీని ప్రోత్సహించాలనేది రాష్ట్రప్రభుత్వ ఉద్దేశం. కంట్రాక్టర్లు అశేషమైన లాభాలు సంపాదించకుండా వుండాలనే ఉద్దేశంతోనే వీరికి ఇవ్వడం జరిగింది. టెండర్స్ ఫ్లోట్ చేయడం జరిగింది. లోయస్ట్ ఎవరిది వున్నాయో విచారించడం జరుగుతుంది కాని మేము ఎవరికో ఇస్తున్నామని వూహించుకోవడం సక్రమం కాదు. ప్రాజెక్టు ఇంటరెస్ట్‌ను, రాష్ట్రంయొక్క ఇంటరెస్టును దృష్టిలో పెట్టుకుని మంచి చేయడం జరుగుతుంది కాని పక్షపాతంతో వ్యవహరించడం జరగదని మనవి చేస్తున్నాను. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ విషయం వుంది. ఉత్పత్తి చేయడంతో సరిపోదు. రాష్ట్ర నలుమూలలకు అవసరం కనుక 220 కె. వి. 180 కె.వి. సబ్‌స్టేషన్స్ నిర్మాణం చేయడం చాలా అవసరమని కూడా చెప్పాను. గ్రామీణ విద్యుద్దీకరణ గురించి చెప్పాలి. 1975 మార్చి వరకూ 39.9 అంటే నియర్లీ 40 పర్సంటు ఎలక్ట్రిఫికేషన్ చేసుకున్నాము. తరువాత అనేక గ్రామాలు చేయడం జరిగింది. అన్నీ కలిపితే 41.9 అంటే 42 పర్సంటు వరకూ చేశాము. శ్రీరాములుగారు, మిగిలిన సభ్యులు సభ్యులు చెప్పారు, నాలుగైదు సంవత్సరాల క్రితం వేయి గ్రామాలు చేశారు, ఇప్పుడు 3.4 వందలు మాత్రమే చేస్తున్నారు అని అది వాస్తవమే, ఒకప్పుడు మెటీరియల్, డబ్బు వుండేవి, అప్పుడు విశేషంగా గ్రామీణ విద్యుద్దీకరణ చేయడం జరిగింది. తరువాత ఫండ్స్ కొరత, మెటీరియల్

కొరత రావడం జరిగింది. గత మూడు సంవత్సరాలలో నార్మల్ ఫండ్స్‌లో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కొరకు ఒక్క నయాపైసకూడా లేకుండా పోయింది. ఏమి చేసినా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ వారు లోన్ ద్వారా చేయడం జరిగింది. ఇట్ ఈజ్ ఎ లోన్ అండ్ బోర్డ్ ఈజ్ టేకింగ్ లోన్ ఫ్రమ్ ఆల్ ఏజెన్సీస్ ఫర్ ఎలక్ట్రిఫికేషన్.

శ్రీ ఎ. శ్రీరాములు :—సిక్స్‌పాయింట్ ఫార్ములా క్రింద వచ్చిన డబ్బు ఏంచేశారు ?

శ్రీ జి. రాజారాం :—సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద రెండు సంవత్సరాల క్రితం ఇచ్చారు. అది క్రిందటి సంవత్సరం చివర్లో యిచ్చారు. ఇందుకు సంబంధించి సభ్యులకు వేరు వేరు అభిప్రాయాలు ఉన్నాయి. గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఇవ్వటమే విద్యుద్దీకరణ అనుకుంటున్నారు. నేను మూడు సంఘాల అధ్యక్షులకూ మనవిచేశాను. గ్రామీణ విద్యుద్దీకరణ అంటే సిస్టమ్ ఇంప్రూవ్ మెంట్ అని కూడా చెప్పాను. సిస్టమ్ ఇంప్రూవ్ మెంట్ ఈజ్ ఇన్‌క్లూడెడ్ ఇన్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ అని చెప్పాను. అది లేకపోతే గ్రామీణ విద్యుద్దీకరణ జరగటానికి వీలులేదు. ఒక గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలన్నప్పుడు వోల్టేజ్ లేనప్పుడు నాట్ ఫీజిబుల్ అనాల్సివస్తుంది. అప్పుడు సబ్ స్టేషన్స్ నిర్మాణం చేయవలసివస్తుంది. గ్రామీణ విద్యుద్దీకరణ చేయాలంటే సింబల్ ఇంప్రూవ్ మెంట్ చేయాలని ముగ్గురు అధ్యక్షులకు మనవిచేశాను. వారు దయతో సిస్టమ్ ఇంప్రూవ్ మెంట్‌కు డబ్బు యిచ్చారు. సిస్టమ్ ఇంప్రూవ్ మెంట్ కార్యక్రమం సకాలంలో సక్రమంగా జరుగుతున్నది. అది కాగానే ఇకముందు అనేక గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం సులభం అవుతుంది. ముఖ్యమంత్రిగారు మొన్న చెప్పారు, రెండు సంవత్సరాలు సిస్టమ్ ఇంప్రూవ్ మెంట్‌కు అభివృద్ధి సంఘాలద్వారా ఇచ్చాము, ఇక సిస్టమ్ ఇంప్రూవ్ మెంటుకు ఇవ్వము, ఇక మేమిచ్చే డబ్బుతో గ్రామీణ విద్యుద్దీకరణ చేయాలని చెప్పారు. అభివృద్ధి సంఘాల వారు ఏ ఏ గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలని నిర్ణయించి విద్యుచ్ఛక్తి సంస్థకు అప్పగిస్తారో వారు అవి చేస్తారుతప్ప అంతకుమించి వేరే మార్గం లేదని చెప్పడం జరిగింది. రేపు సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద వచ్చే డబ్బు గ్రామీణ విద్యుద్దీకరణ కోసం ఫీజిబుల్ అయితే తప్పక ఆ కార్యక్రమం తీసుకొని వారు సెలక్ట్ చేసే గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందచేస్తామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు లోన్ తీసుకురాకూడదా అని అడిగారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ద్వారా లోన్ రెయిజ్ చేయాలన్నప్పుడు రిజర్వు బ్యాంక్ వారి పర్మిషన్ అవసరం. మేము రు. 20 కోట్లు అడిగాము. రిజర్వుబ్యాంకు రు. 11 కోట్లవరకూ పరిమితం చేశారు. ఆ 11 కోట్లు ఈ సంవత్సరం తీసుకోబోతున్నాము. దానితోపాటు ఆర్థిక వనరులు పెరిగితే వేరే కార్యక్రమాలుకూడా చేపట్టటానికి వీలవుతుంది. శ్రీరాములుగారు బోర్డు అప్పులలో వుందన్నారు. బోర్డుకు కన్‌జ్యూమర్స్‌నుండి వచ్చే రాబడి తప్ప వేరే రిసోర్సెస్ లేవు. డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు 1-40 p. m. జరగాలన్నప్పుడు అప్పులు తీసుకువచ్చి వాటిని జరపాలితప్ప వేరే మార్గంలేదు. ఈక్విటి షేర్స్ ఎందుకు తీసుకోరు అని అడిగారు. ఆ ప్రతిపాదన కేంద్రప్రభుత్వం

వద్ద వుంది. కాని అందుకు అనేక రాష్ట్రాలు ఒప్పుకోవడంలేదు. అన్ని రాష్ట్రాలు ఒప్పుకొనేవరకూ కేంద్రం దానిపై నిర్ణయం తీసుకోటానికి వీలులేదు. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డువారు మాత్రం సిద్ధంగా వున్నారుకాని ఇతర రాష్ట్రాల వారు సిద్ధంగాలేరు. కనుక ఆ కార్యక్రమం చేయటానికి వీలులేకుండా వుంది. గ్రామీణ విద్యుద్దీకరణ ఈ సంవత్సరం 500 గ్రామాలకు చేయాలని రూరల్ ఎలక్ట్రిఫికేషన్ వారు 40 కోట్లతో 107 స్కీములు ఇచ్చారు. ఆ గ్రామాలన్నీ విద్యుద్దీకరణ చేయటం జరుగుతుంది. మెటీరియల్ ఇబ్బంది లేదని మనవిచేస్తున్నాను. ట్రాన్స్‌ఫార్మర్స్, కండక్టర్స్ మనం ముందుగానే ఆర్డర్ ఇవ్వడంవల్ల మన పొజిషన్ బాగావుంది. కొంత కాలంవరకూ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రిపేర్ చేసేవరకూ కన్‌జ్యూమర్స్‌కు ఇబ్బంది వుండేది. ఇప్పుడు పొజిషన్ ఇంప్రూవ్ అయింది. డి. ఇ. లెవల్‌లో రెండు ట్రాన్స్‌ఫార్మర్స్ సర్‌ప్లస్‌గా వుంచి ఎక్కడైనా కాలిపోతే కొత్తదిపెట్టి పాతది రిపేర్ చేయాలని చెప్పడం జరిగింది. కనుక ఇక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినా రైతులకు ఇబ్బంది కలుగుతుందని అనుకోవడం లేదు. కాని ఎక్కడైనా ఆఫీసర్స్ జాప్యంవల్లకాని, వేరే కారణంవల్లకాని ఇబ్బంది కల్గితే నాకు తెల్పితే నేను చర్య తీసుకుంటాను. ఇక మీటర్స్ విషయం గురించి చెప్పారు. సింగిల్ ఫేజ్ మీటర్స్ కొరత ఎక్కడాలేదు. ఒకప్పుడు కొరత వుండి సభ్యులు సూచించినప్పుడు మార్కెటులో కొనుక్కొందామన్నవారికి రూల్స్ రిలాక్స్‌చేసి ఇవ్వడం జరిగింది కాని ఈనాడు ఏ కన్‌జూమర్ మార్కెటులో కొనడంలేదు. వారంతా బోర్డునుండే కావాలంటున్నారు. బోర్డే సప్లయి చేస్తున్నది. టారిఫ్ విషయం వుంది. ఒక ప్రక్క అభివృద్ధి కావాలి, కార్యక్రమాలు చురుకుగా జరగాలి అని అంటున్నారు. మరోప్రక్క ఆర్థిక వనరులు పెంచటానికి టాక్స్ వేస్తే సంతోషంగా ఎవరూ ముందుకురారు. ఏ బరువువేసినా బాధాకరంగా వుంటుంది. కాని బరువు వేయకతప్పటంలేదు. వేసేటప్పుడు అన్ని విషయాలూ ఆలోచించి, గుర్తించి వేయడం జరుగుతుంది. ప్రత్యేకంగా వ్యవసాయదారులపై పెంచిన పన్నుపై సభ్యులు విమర్శిస్తున్నారు. దానిని నేను అర్థం చేసుకుంటాను. అదృష్టవశాత్తూ అనండి, దురదృష్ట వశాత్తు అనండి ఒకవైపు చూస్తే కన్‌జూమర్‌కు కావలసిన అన్ని వస్తువుల ధరలు పడిపోయాయి. పండించిన రైతుకు బాధాకరంగా వుంది. 5, 6 సంవత్సరాలలో రైతుకు అందిన ధర ఈనాడు అకస్మాత్తుగా పడిపోయింది. రెండు మూడు సంవత్సరాలనుంచి పెంచకుండా ఇప్పుడు పెంచాలని నిర్ణయం తీసుకుని అమలుజరిపే సమయానికి రైతు పండించిన వస్తువులకు ధర పడిపోవడం బాధగానే వుంది. కాని దీనికి వేరే మార్గం లేదు. రైతులకుకాని కన్జూమర్స్‌కుకాని సక్రమమైన సౌకర్యాలను కలుగచేయాలి. ఎక్కువ సప్లయి చేయాలి, ఎక్కువ కనెక్షన్స్ ఇవ్వాలి అని కోరడం సహజం. వారి కోర్కెలను నెరవేర్చడం ఎలక్ట్రిసిటి బోర్డు ధర్మం. అవి చేయాలంటే కొంత బరువు మోయాలి.

**Sri A. Sriramulu:**—This amount is not going to the Board You are taking Rs. 25 crores in the form of interest. Are you prepare to give it to the Board ?

శ్రీ జి. రాజారాం :—ఇస్తామని ముందు అంటున్నారు. అది బోర్డు ఇచ్చేదశకు వచ్చినప్పుడు చూద్దాము. రివైజ్ అయిన టారిఫ్ ప్రకారం ఎగ్రికల్చర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో యూనిట్ 22 పైసలు వుంది. బీహారులో 45 పైసలు, గుజరాత్‌లో 24.1 పైసలు, హారియానాలో 19.5 పైసలు, కర్నాటకలో 24.49, కేరళలో 11.79, మధ్యప్రదేశ్‌లో 20.21, మహారాష్ట్రలో 22.20, ఒరిస్సాలో 25.65, పంజాబ్‌లో 19. రాజస్థాన్‌లో 23, తమిళనాడులో 16, ఉత్తరప్రదేశ్‌లో 29, వెస్ట్ బెంగాల్‌లో 32 పైసలు వున్నాయి. ఆ రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనం తగ్గే వున్నాము. యాన్యువల్ మినిమం గ్యారంటీ ఎందుకు అని గౌరవసభ్యులు అంటున్నారు. ఎంత ఖర్చు పెడితే, ఎంత ఎలక్ట్రిసిటీ వాడుకుంటే అంతకే బిల్లు ఎందుకు ఇవ్వరు అని అడిగారు. ఈనాడు యాన్యువల్ మినిమం గ్యారంటీ లేదు. ఒకవేళ వుంటే యూనిట్ రేటు 22 పైసలు పెడితే 60 రూపాయలకు బదులు 90 రూపాయలు హార్స్‌పవర్‌కు అవుతుంది. అంటే యాన్యువల్ మినిమం గ్యారంటీ 300 వున్నది 400 రూపాయలు అవుతుంది. యాన్యువల్ మినిమం గ్యారంటీ ఎక్కువ అయినది కాబట్టి, ఎవరూ చెల్లించడం లేదు కాబట్టి దానిని వేవ్ చేయాలని అన్నారు. అందుకని మాటిమాటికి యిది వుండకూడదు. ఎప్పుడైతే రైతు వాడుకుంటాడో అప్పుడు చెల్లించాలి. ఎప్పుడైతే వాడుకోడో మూడు రూపాయల చొప్పున హార్సు పవరుకు—ఒక సంవత్సరము, పూర్తిగా ఒకవేళ ఏ కారణాన అయినా వాడుకోకున్నా 180 రూపాయలు కట్టినట్లయితే ఏమీ భారం వుండదు, 550 రూపాయలు ఎక్కడ? 180 ఎక్కడ? వాడుకునే వారికి ఎంత ఎక్కువ వాడుకుంటే అంత లాభముగా వుంటుంది. చూడడానికి 22 నయాపైసలు అన్నాంగాని ఒకవేళ టెక్నికల్‌గా వివరించి చెప్పాలంటే 3 హార్సుపవరు మోటరు గంట నడిస్తే 2.23 యూనిట్లు కాలుతుంది, ఒకవేళ 4 గంటలు రైతు వుపయోగించుకుంటే రోజుకు 8 యూనిట్లు కాలుతుంది, అంటే నెలకు 250 యూనిట్లు కాలుతుంది, 250 యూనిట్స్‌కు 3 హార్సు పవరు—9 రూపాయలు, హార్సు పవరుకు మూడు రూపాయల చొప్పున ఒకటి, 40 రూపాయలు, 16 పైసల చొప్పున ఒకటి. యిట్లా 49 రూపాయలు చెల్లిస్తాడు. అతనికి 19.65 యూనిట్ ఒక్కంటికి చార్జి చేయడం జరిగింది. అందుకని ఇంక్రీజ్ చేశారు 16 పైసలు అంటే 3, 4 పైసలు చేశాము, 22 పైసలు ఎవరికి వస్తుంది, ఎవరైతే వాడుకోరో. ఏ 1·50 p.m.
మాత్రం వాడుకోరో—75 యూనిట్స్, వాడుకుంటారు, అటువంటి వారికి పడుతుంది, 75 యూనిట్స్, వంద యూనిట్స్ వాడుకునే వారికి పంపు అవసరం లేదు. ఎందుకు వృధా లోడ్. అది డిస్‌కరేజ్ చేయాలి. Those who use more power and produce more, they may be helped. Those idle farmers who do not use, must be penalised మనమందరము ఒప్పుకున్న సిద్ధాంతం. అన్ని విషయాలు గురించి యిది రైతులకు చక్కని విధానం అని ఒప్పుకోవడం జరిగింది. అందరూ హర్షిస్తున్నారు. మిత్రులు శ్రీనివాసులురెడ్డి గారు 1974 లో, మీరు ఎ.ఎమ్.జి. వేవ్ చేస్తామన్నారని మాటిమాటికి అంటున్నారు. ప్రొసీడింగ్స్ వున్నవి, నేను ఎప్పుడూ అనలేదు, వాగ్దానం చేయలేదు, ఒక మాట అన్నాను, యిప్పుడు వాయిదా వేస్తాము, సమాచారం తెప్పిస్తాము. వీలుంటే గతములో మూడు నాలుగు

సంవత్సరాలుగా ఎట్లా అయితే వేవ్ చేశామో ఇప్పుడు కూడా చూస్తామని, నేను వేవ్ చేస్తానని చెప్పలేదు. సమాచారం తెప్పించిన తరువాత ప్రభుత్వం దానిని వేవ్ చేయడానికి కారణం కనపడలేదు. అందుకని కలక్టు చేయమని చెప్పడం జరిగింది. మూడు యీజీ యిన్‌స్టాల్‌మెంట్స్‌లో కట్టవచ్చుని సౌకర్యం కలుగ జేశాము, అందుకని బాధాకరముగా వుండకూడదు, పోతే స్టాఫ్ తక్కువ వుంది అని కొంతమంది అంటున్నారు, వెకేన్సీస్ వున్నవి అంటున్నారు. కొంత మంది ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ 8 పైసలు పర్ యూనిట్ వుంది అని చెబుతున్నారు ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ తగ్గించాలన్నప్పుడు స్టాఫ్ పేటర్న్ మార్చాలి. అందువల్ల బోర్డు వారు కమిటీ వేశారు, వారు రిపోర్టు యిచ్చారు, ఆరిపోర్టును స్టాఫ్ కాలేజీ వారు చూడడం జరుగుతున్నది, వారి సిఫారసులు వచ్చిన తరువాత ఏదైనా కార్యక్రమం చేస్తాము. ఈ మధ్యన అనెంప్లాయిడ్ యింజనీర్సును—హాఫ్ మిలియన్ జాబ్ క్రింద ట్రైనింగు యిచ్చిన యింజనీర్సును—బోర్డు అబ్జార్బ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నది, యింటర్వ్యూ అయింది, పరీక్షలు అయినవి, త్వరలో ఉద్యోగాలు యివ్వడం జరుగుతుంది, కొన్ని గ్రామాలలో హెల్పర్సు వదితరులు లేరని చెప్పడం జరిగింది, రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ హెల్పర్సును పెంచడానికి నిర్ణయం చేసుకుంది, ఎక్కడెక్కడ అవసరముంటే అక్కడ రైతులకు సౌకర్యాలు కలుగజేస్తుంది, క్లస్టరు స్కీము గురించి రంగదాసుగారు సెలవిచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున 109 స్కీమ్సు మంజూరు కావడం జరిగింది, మహబూబ్‌నగరు జిల్లాలో నాగర్ కర్నూలు, కొల్లాపూర్ తాలూకాలలో 78 లక్షల 60 వేల రూపాయల స్కీము వేయడం జరిగింది, కేంద్రం నుండి వారు వచ్చి చూడడం జరిగింది. ఇట్ ఈజ్ అండర్ శాంక్షన్ అని మాత్రం చెబుతున్నాను. ఆర్.ఇ.సి. స్కీమ్సు ఇన్ ఆంధ్రప్రదేశ్, అని వున్న పుస్తకాలు అందరికీ అందజేశామనుకుంటున్నాను, లేకపోతే అందజేస్తాము.

**Sri A. Sreeramulu :**—My point is with regard to statutory obligation.

**శ్రీ జి. రాజారాం :**—ఇంతవరకు మేము సక్రమంగా ఫైనాన్షియల్ స్టేటుమెంటు గాని అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు గాని గత సంవత్సరము వరకు టైములో యిచ్చాము, యీ సంవత్సరము కొంత ఆలస్యం అయింది.

**శ్రీ ఎ. శ్రీరాములు :**—గత సంవత్సరముది యీ సంవత్సరము ఫిబ్రవరి నాలుగవ తేదీన యిచ్చారు. That is not the correct statement. That should have been given to us in March, 1975 but it has been given to us in 1976. Perhaps 1976 statement would be given to us in 1978. This is a very serious question.

**శ్రీ జి. రాజారాం :**— గతములో కొన్ని విమర్శలు వచ్చిన తరువాత సరిదిద్దుకోవడం జరిగింది, యాన్యువల్ ఫైనాన్సియల్ స్టేటుమెంటు 1976-77 రెడీగా వుంది, కన్సల్టేటివ్ కౌన్సిల్ ముందుకు అది వెళ్ళాలి, వారు ఎప్రూవ్ చేసిన తరువాత అది యివ్వడం జరుగుతుంది, ఆ మీటింగు 17-3-76 న వేయడం జరిగింది. దానిలో ఎప్రూవ్ కాగానే గౌరవ సభ్యులందరికి అందజేయడం జరుగుతుంది,

Sri A. Sriramulu :— Mr. Deputy Speaker Sir, I shall read one sentence. This is the observation of the Hon'ble Speaker in the year 1970. This is not as if I have brought it for the first time because the accounts, the administration report and the Financial Statement of the Electricity Board they were not placed at all and the Minister concerned does not take interest. I do not know whether the Board cares the Legislature. This is what the Hon'ble Speaker said in the year 1970.

శ్రీ జి. రాజారాం :— గతములో జరిగినది వాస్తవమే, అది సరిదిద్దుకుంటున్నామని మనవి చేశాను.

Sri A. Sriramulu :— This is the observation made by the Hon'ble Speaker. I feel that this is utter disregard to this House. This is an autonumus body, a creature of this House. If you don't know what exactly the activities, what is the good of presenting the statement and asking to vote. It means we have to simply depend upon the statement of the Hon'ble Minister, vote and go away and sleep at home not knowing any thing of the working of the autonumous body which is responsible according to the Statute. The Minister will have to explain. Otherwise, I will move a Privilege Motion.

శ్రీ జి. రాజారాం :— అందుకనే. వారు అబ్జర్వ్ చేశారనే సరిదిద్దుకుంటున్నాం.

శ్రీ ఎ. శ్రీరాములు :— ఎక్కడ సరిదిద్దుకొన్నారు.

శ్రీ జి. రాజారాం : — అదే మనవి చేశాను, పోతే గౌరవ సభ్యులు అనంతరెడ్డిగారు సబ్ స్టేషన్, వారికి వస్తున్న యిబ్బందుల విషయములో చెప్పారు, అవి సరిదిద్దుతున్నాం. హరిజన చెరిప్ లో హరిజన బస్తీలలో కొన్ని గ్రామాలలో ఎలక్ట్రిసిటి రాలేదని శ్రీకృష్ణగారు నాగిరెడ్డిగారు కట్ మోషన్సు యిచ్చారు, రూరల్ ఎలక్ట్రిసిటి కార్పొరేషనువారు యిప్పుడు హరిజన చెరిస్ కు యివ్వడం లేదు, యిచ్చిన డబ్బుతో వారిచ్చిన గ్రామాలలో చేయడం జరిగింది, హరిజన చెరిస్, హరిజన బస్తీలకు వారు యిప్పుడు డబ్బు యివ్వడం లేదని వవరు సప్లయి చేయకపోతే చాలా అన్యాయంగా వుంటుంది, మనమైనా చేయాలని అన్నప్పుడు ముఖ్యమంత్రిగారు సానుభూతితో ఆలోచన చేస్తామన్నారు: ఎక్కడెక్కడైతే మేన్ విలేజెస్ ఎలక్ట్రిఫై అయినవో, హరిజన చెరిప్ లో కాలేదో వాటిని మొదట చేస్తామని చెబుతూ గౌరవ సభ్యులు యీ డిమాండును ఆమోదించాలని కట్ మోషన్సును విత్ డ్రా చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

2-00 p. m. శ్రీ ఆనం వెంకటరెడ్డి (నెల్లూరు.) :— అధ్యక్షా, ఈ మైనర్ ఇరిగేషనుకు సంబంధించి గౌరవసభ్యులు చక్కటి సూచనలు చేసారు. వారి భావాలలో కొంత ఆందోళన కూడా కనిపించింది. కొత్త స్కీమ్సు ఏవీ కూడా ఈ నార్మల్ ఫండ్సులో చేపట్టలేదనే ఆందోళన బాగా వ్యక్తమవుతున్నది. ఈ నార్మల్ ఫండ్సు క్రింద దాదాపు 10.15 సంవత్సరాలుగా నిలచిపోయినవి పూర్తి చేయాలని కాబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు: ఇవి పూర్తిచేయడానికి ఈ నార్మల్ ఫండ్సు ఉపయోగిస్తున్నాము. స్పిల్ ఓవర్ వర్క్సు రాష్ట్రం అంతా ఉన్నాయి. అవన్నీ పూర్తి చేయడానికి ఈ నార్మల్ ఫండ్సు ఉపయోగపరుస్తున్నాము. 6 పాయింట్సు ఫార్ములాకు సంబంధించి, డి.పి.ఎ.పి. కు సంబంధించి సరిగా నిధులు వాడలేదని దుర్వినియోగం అవుతున్నాయని గౌరవసభ్యులు చెప్పారు. ఈ 6 పాయింట్సు ఫార్ములాకు సంబంధించి అక్కడ జిల్లా కమిటీ ఒకటి పాస్ చేయాలి. తరువాత రీజినల్ బోర్డు పాస్ చేయాలి. ఆ తరువాత స్టేట్ కమిటీ పాస్ చేయాలి. సెంట్రల్ గవర్నమెంటునుంచి దానికి పర్మిషను రావాలి. అందువల్ల జాప్యం జరిగింది. ఇప్పుడు వాటికి పర్మిషను రావడం జరిగింది. ఇప్పుడు గ్రౌండుమీద పెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఎక్కడైనా దుర్వినియోగం అయినట్లు స్పెసిఫిక్ ఇన్‌స్టెన్సెస్ చెబితే తగు చర్య తీసుకొనడానికి వెనుకాడనని చెబుతున్నాను. డి.పి.డి.ఐ. కు సంబంధించి అదే స్థాయిలో శాంక్షను రావాలి. నేరుగా చేపట్టే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. ఈ చిన్న నీటివనరుల గురించి రిటన్ ప్రతిబంధకం ఉంది. అది. 5 కు తగ్గించడం జరిగింది. కరువుకాటకాలకు గురి అయ్యే ప్రాంతాలకు. 25 కు ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు ఆ ప్రతిబంధకాలు తొలగించడం జరిగింది, అందువల్ల జాప్యం లేకుండా ఈ స్కీమ్సు టేక్ ఆఫ్ చేయడానికి డెవలప్‌మెంటు లెవెల్ లో అవకాశం కలుగజేసాము. అందుచేత ఆ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయని మనవిచేస్తున్నాను. చిన్న నీటివనరులకు సంబంధించి స్కీమ్సు బాగా మొదలు పెట్టడం జరిగింది. 74-75 ఆఖరులో నిధులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇవన్నీ ఖర్చు పెట్టలేకపోయాము. 1975-76 లో స్పిల్ ఓవర్ వర్క్సుమీద ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఈ 6 పాయింట్సు ఫారమ్యులా. డి.పి.డి.ఐ. కు సంబంధించి జనవరినుంచి బాగా సాగుతున్నాయని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషనుకు సంబంధించి దాదాపు జనవరి ఆఖరుకు 188 పనులు పూర్తిచేయడం జరిగింది. 74 వేల ఎకరాలు సాగులోకి వచ్చింది. స్టెబిలైజేషను అయితేనేమి, అడిషనల్ ఆయకట్టు అయితేనేమి 1976 జూన్ నాటికి 800 స్కీములు రాష్ట్రంలో పూర్తిచేయబడతాయి. వానిక్రింద 74 వేల ఎకరాలు సాగుకు రావడానికి అవకాశం ఉంది. అవి కూడా పూర్తి అవుతాయని మనవిచేస్తున్నాను. రాయలసీమకు సంబంధించి డి.పి.డి. ఐకు మైనర్ ఇరిగేషనుకు సంబంధం చేయలేదని అన్నారు. డి.పి.ఎ.పి. క్రింద 6 పాయింటు, ఫార్ములా క్రింద నార్మల్ ఫండ్సు క్రింద అక్కడ చేపట్టడం జరుగుతుంది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం కాకుండా రత్నాలసీమగా మార్చడానికి చిన్న నీటివనరులకు సంబంధించి ఎక్కువగా కృషిచేస్తున్నామని మనవిచేస్తున్నాను. ఈ గ్రౌండ్ వాటర్ స్కీమ్సుకు సంబంధించి మాస్టర్ ప్లాను లేదని గౌరవ సభ్యులు చెప్పారు

మాస్టర్ ప్లాన్ తయారైంది. ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషను మాస్టర్ ప్లాన్ తయారుచేసింది. గ్రౌండు వాటర్‌కు కాని సర్‌ఫేస్ వాటర్‌కు కాని 1976-77, 1978-79 సంవత్సరాలలో 20 కోట్ల రూపాయల పథకాలు సిద్ధం చేసింది. 82 లిఫ్టు ఇరిగేషన్స్ కాని 510 ట్యూబ్ వెల్సు కాని 20 కోట్ల రూపాయలతో పూర్తిచేయడానికి మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటుకు సిఫార్సు చేసి పంపించడం జరిగింది. 86 వేల ఎకరాలు రాబీ తయారు చేయడానికి, 40 వేల ఎకరాలు ఆబీ తయారుచేయడానికి అవకాశం ఉంటుంది. ఈ గ్రౌండు వాటర్‌కు సంబంధించి షార్టు లైమ్ స్టోన్ క్రింద బోర్ వెల్స్ పడుతున్నాయి. 150, 200 అడుగులలో మంచినీరు పడుతున్నది. ఈ లైమ్ స్టోన్సు అనంతపురం, కర్నూలు, కడప, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఎక్కువగా ఉంది. అక్కడ సర్వే చేయబడుతుందని మనవి చేస్తున్నాను. ఈ 1975-76 సంవత్సరంలో ఈ కార్యక్రమం బాగా సాగుతుందని మనవిచేస్తున్నాను. ఈ గ్రౌండు వాటర్‌కు సంబంధించి 18 జిల్లాలలో సర్వే చేయబడుతుందని మనవి చేస్తున్నాను. అందులో ఇనుస్ట్రుమెంట్సుకు కొంచెము ఇంచుమించుగా 9 లక్షల రూపాయలు పెట్టి కొంటున్నారు. ఇది ఇంటర్నేషనల్ డెవలప్‌మెంటు అసోసియేషన్‌ద్వారా రిఇంబర్సుమెంటు చేయబడుతుందని మనవి చేస్తున్నాను. లిఫ్టు ఇరిగేషనుకు సంబంధించి గౌరవ సభ్యులు అడిగారు. దానికి కార్పొరేషను ఉంది. దానిద్వారా లిఫ్టు ఇరిగేషను చేసుకోవచ్చు అని మనవి చేస్తున్నాను. డాక్టరు కళావతిగారు జమీందారీ చెరువుల విషయంలో చెప్పారు. అవన్నీ చేబడుతున్నామని మనవిచేస్తున్నాను. అన్నీ ఒకేసారి చేపట్టడానికి లేదు కాని ఇంచుమించు 152 చెరువులు ఈ సంవత్సరం చేబట్టబడుతున్నాయి. 200 ఎకరాలకు పైబడినప్పుడు ఆంధ్ర ఏరియాలో పి. డబ్ల్యు. డి. టేక్ అప్ చేస్తుంది. తెలంగాణాలో 100 ఎకరాలకు పైబడినప్పుడు పి.డబ్ల్యు.డి. క్రిందను వస్తుంది. అది గవర్నమెంటు దృష్టిలో ఉంది. ఆంధ్ర, తెలంగాణా విబేధం లేకుండా సరైన నిర్ణయం తీసుకునేదానికి ప్రభుత్వ దృష్టిలో ఉందని మనవిచేస్తున్నాను. 2-10 p. m.

ఆనకట్టవిషయం శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పారు. ఈ విషయం నిజమే. దీనికి చాలాకాలంగా రెండుసార్లు ఫౌండేషన్ వేయడం కూడా జరిగింది. కాని దీనిలో కాంట్రాక్టర్ లోపం వల్ల పోవడం జరిగింది. మొన్న సి. ఇ గారు దీనిని ఇనెస్పెక్టు చేసి పరిశీలించినప్పుడు దీనికి ఆనకట్ట అవసరం లేదని ఒక చిన్న కట్టు కట్టి దీనిమీద యీ సంవత్సరం తూవర్ చెరువుకు సప్లయి ఛానల్ ద్వారా నీరు పారింది. చెరువు నిండి పిల్ల కాలువలో వృథాగా పోయే నీరును మళ్ళించి దీని చెరువు కూడా నింపి వేసినారు. కాబట్టి యే[illegible]నా సరే నేను శ్రీనివాసులురెడ్డిగారికి చెప్పినాను. రెండు మూడు సంవత్సరాలు అయిన తర్వాత దానికి అవసరమైనది యేమి చేయాలో దానికి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను. ఇంకొకటి శ్రీనివాసులుగారు నాతో చెప్పినప్పుడు సి.ఇ, ఆయన మనము కూర్చుని మాట్లాడుకొని దానికి యేమి చేయాలో దానిని చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ప్రస్తుతము రెండు సంవత్సరములు దానిని చేసిన తర్వాత దాని క్షీణ తగు నిర్ణయం తీసుకోడానికి వీలుంటుందని చెబుతున్నాను. అందులో యీ సంవత్సరం కొంచెం యించుమించు యీ మైనరు యిరిగేషన్ స్పిల్లోవర్ స్కీమ్సు

అన్నీ చేపట్టడానికి పూర్తి అవకాశం ఉందని త్వరితంగానే చేస్తున్నాము. ఈ యిన్వెస్టిగేషన్‌కు సంబంధించి యీ డిపార్టుమెంటుకు ఎగ్రికల్చరల్ యిన్వెస్టిగేషన్ డిపార్టుమెంటుకు సన్నిహిత సంబంధం లేదని చెప్పినప్పుడు యీ రెండింటికి కో ఆర్డినేషను ఉన్నప్పుడే జరుగుతుంది. అట్లా యేదైనా ఉన్నప్పుడు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు దానిని విచారించి కో ఆర్డినేషన్ ప్రభుత్వం తోడ్పడుతుందని మనవి చేస్తున్నాను. ఈ స్కీమ్స్‌కు కొన్ని సంవత్సరాలుగా కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించారు. బహుశా యీలోపల యివి అయ్యేవరకు తర్వాత క్రొత్త స్కీమ్స్ పరిశీలించి వసూళ్ళు యేమైనా ఉన్నప్పుడు వాటిని చేపట్టడానికి ప్రభుత్వం వెనుకాడదని మనవిచేస్తూ యీ ప్రవేశపెట్టినటువంటి కట్ మోషన్స్ వారు విత్‌డ్రా చేసుకొని యీ డిమాండును యేకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :— The question is: To reduce the allotment of Rs. 13,64,32,000/- for minor Irrigation by Rs.100/-

for the failure in preparing a Master Plan for the utilisation of Minor Irrigation resources both ground water rain water and drain water.

To reduce the allotment of Rs. 13,64,32,000/- for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut at Jeelurayipadu Vagu at Vomavaram (v) Palnad Taluq, Guntur District to irrigate Co-operative Tenants Society lands belonging to Schedule Castes and Scheduled Tribes and other poor,

To reduce the allotment of Rs. 13,64,32,000/- for Minor Irrigation by Rs. 100/-

failure to sanction Lift Irrigation Scheme to Velampalli (v), Palnad Taluq, Guntur District.

To reduce the allotment of Rs. 13,64,32,000/- for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut across Vutavagu river near Velampalli (v), Palnad Taluq, Guntur District for Irrigation.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to repair the Peddacheruvu Tank, surplus escape at Janapadu (v) Palnad taluk, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to sanction Lift Irrigation scheme to irrigate the lands of Regulagaddi (v) Palnad taluk, Guntur district.

To reduce the allotment of Rs. 13,,32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Veeraswamygudi Vagu (Gundlamadugu) for irrigation to Srigiripadu and Gottipalla Villages of Palnad Taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigaton by Rs. 100

failure to sanction Lift Irrigation Scheme for the villages of Chintapalli, Puttagudem and Cheruvukommu palem, Sattinapalli taluq, Gunutur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Pentalavagu near Pulipadu (v) Palnad taluq, Guntur district for irrigation.

To reduce the allotment of Rs. 13,64.32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Dandivagu near Palligunta (v) Palnad taluq, Guntur district for irrigation.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigaton by Rs. 100

failure to construct an anicut across Nallacheruvu Vagu in Karalapadu (v) Palnad taluq, Guntur district for Irrigation.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Apparajukunta Vagu at Kardapadu, (v) Palnad taluqs Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Vutavagu near Vemavaram (v) Palnad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Vaddevanda Vagu at Vemavarm (v) Palnad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100

failure to construct an anicut across Pilleru River and complete the balance work of Canal excavation done by the Ryots of Konanki (v) Palnad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigaton by Rs. 100

failure to construct an anicut across Naguleru River at Nayakurali Kanuma near Karempudi (v) Palnad taluq, Guntur district,

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut across Gubbalavagu and repair the anicut across Dandivagu near Pulipadu (v) Palnad Taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs.100/-

failure to construct an anicut at Chalamagandi for Irrigation near Bodilayudu (v) Palnad Taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13.64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut across Naguluru River near Gadivaripalli (v) Palnad Taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64.32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut across Pilleru River and complete the left over canal portion at Nemalipuri (v) Sattanapalli taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut across Yedduvagu River near Uppalapadu (v) Palnad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to sanction the Lift Irrigation Scheme at Vellur (v) Narsaraopet, taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut accross Naguluru River near Alugumallipadu (v) Palnadu taluq, Guntur district,

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to construct an anicut across Gaddidalavagu near Telukuntla (v) Palnadu taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

failure to sanction Lift Irrigation Scheme for the lands of Bhatrupalem, Panad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకా క్రింది ప్రాజెక్టుపై మూడడుగుల పట్టర్సు వేసి, ఆయకట్టుకు శాశ్వత జలాధారము కల్పించవలసినదిగా శాసనసభ్యులు మెమొరాండం ఇచ్చినా ఇంతవరకు చర్య గైకొననందున.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor irrigation by Rs. 100/-

విశాఖపట్నం తాలూకా కణితి పెద్ద చెఱువు తాలూకా పెద్ద కాల్వ సరియైన మరామత్తు లేనందున రైతుల ఇబ్బందులు ప్రభుత్వం గుర్తించనందున.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

విశాఖపట్నం తాలూకా మధురూరు దగ్గర మద్దిగడ్డె నిర్మాణం జాప్యం జరిగినందువల్ల.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

విశాఖపట్నం తాలూకా ఒక్కనిపాలెం దగ్గర గడ్డె నిర్మాణం బాగుచేసి వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడనందున.

To reduce the allotmeet of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకా మైళ్లమ్మ చెరువులోకి దెంది నది నుండి వున్న సూర్యారావు ఆనకట్ట కాల్వ మరమ్మత్తు చేయమని కోరినా చేయనందున.

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by 100/-

To criticise the Government for the six point formula funds and drought prone area programmes being mismanaged

To reduce the allotment of Rs. 13,64,32,000 for Minor Irrigation by Rs. 100/-

for failure to provide adequate repairs to damaged tanks.

The cut motions were lost.

**Mr. Deputy Speaker:**— The question is :

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to construct a bridge on N. S. P. Canal for the regular traffic of Vinukonda, Kancherlapalem, Hassanpalem etc. Villages of Vinukonda taluq, Guntur district.

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to supply water for irrigation to the tail-end localised ayacut under Machavaram Canal and Raja branch Canal of Krishna Western Delta, Bapatla taluq, Guntur district for the lost so many years.

To reduce the allotment of Rs. 34,45.03,000 for Multipurpose River Projects by Rs.100/-

failure to grant permission to the Localised ayacut under Krishna Western delta for lift irrigation from the Yazili Drain of Bapatla taluq, Guntur district for sufficient supply of water,

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to fix a seperate pipe to the localised ayacut of Baligipalli village, Sattanapalli taluq, Guntur district. under Rajupalem Major of N. S. P. right canals.

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to construct an anicut across Yedduvagu river near Uppalapadu (v) Sattanapalli taluq, Guntur district and to connect the supply channel to Rajupalem Major of N. S. P. for guaranteed water supply to the tail-end localised ayacut and also for additional irrigation facilities.

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to evict the illegal enchroachers and to repair the drainage canals of Kishna Western Delta at Mandur (v) Tenali taluq, Guntur district,

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to sanction the excavation of a feeder canal from the anicut across Yedduvagu river near Mokkapadu (v) and supply water to the tail-end localised ayacut under Brugubenda Minor-I of Yerrabalem Major of N. S. P.

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to fix-up sluice and supply water from Mallavolu tank to feed 23 R- 12 L Sub-liner of Akurajupalli Major N S.P. for guaranteed and sufficient water supply to the tail-end localised ayacut of pillutla (v) Palnad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to construct a weir across Buggavagu near Rentachintala (v) Palnad taluq, Guntur district for guaranteed water supply to the localised ayacut and also for additional irrigation.

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

failure to pay compensation amount due to Goda Adimma of Karalapadu (v) Palnad taluq, Guntur district towards land acquired for canal of N. S. P.

The cut motions were negatived.

M. Deputy Speaker :—The question is ;

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

To criticise the Government for its neglect of timely completion of Nagarjuna, Pochampadu Projects by providing the required finances.

Sri C. V. K. Rao pressed for division. The House divided

Ayes : 1
Noes : 47
Neutrals: Nil

The cut motion was negatived.

Mr. Deputy Speaker:— The question is :

To reduce the allotment of Rs. 34,45,03,000 for Multipurpose River Projects by Rs. 100/-

for failure to complete within time resulting in escalation of cost.

The cut motion was negatived

Mr. Deputy Speaker:— The question is ;

To reduce the allotment of Rs. 110,82,51.500 for Irrigation by Rs. 100/-

for not taking up the construction of retaining reservoirs at the tail end of the canals for guaranteed supply of water to the localised ayacut and for addltional irrigation.

To reduce the allotment of Rs. 110,82 51,500 for Irrigation by 100/-

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పడమర కాల్వ క్రింద గతంలో నిర్ణయించిన విధంగా ఆయకట్టు తక్కువ అవుతున్నందున హైలెవల్ కాల్వ ద్వారా గతంలో నిర్ణయించిన ఆయకట్టు సాగు అవుటకు తగు చర్యలు చేపట్టనందున.

To reduce the allotment of Rs. 110,82.51,500 for Irrigation by Rs. 100/-

for failure to introduce water use schemes.

The cut motions were negatived

Mr. Deputy Speaker:— The question is :

To reduce the allotment of Rs. 98,75.79,000 for Power Development by Rs. 100/-

failure to supply power to the Harijan chowk of Juvvalapalem H/o Potharlanka pt. Repalle taluq. Guntur district.

To reduce the allotment of Rs. 98,75,79,000 for Power Development by Rs. 100/-

failure to supply power to the Harijan Chery of Manchikalapudi, Tenali taluq, Guntur district.

To reduce the allotment of Rs. 98,75,79,000 for power Development by Rs. 100/-

failure to complete the supply of power to some of the villages in Palnad taluq, eventhough they were sanctioned long back under cluster scheme.

To reduce the allotment of Rs. 98,75,79,000 for power Development by Rs. 100/-

failure to supply power to the street lighting to Nadikudi Pt. villages eventhough power lines were fixed long back and power lines are not yet fixed in the Harijan Cheries of the Nadikudi Panchayat, Palnad taluq, Guntur district.

To reduce the allotment of Rs. 98,75,75,000 for power Development by Rs. 100/-

failure to take steps to reduce the rate of power supply to the pumpsets and residential connections.

To reduce the allotment of Rs. 98,75,79,000 for power Development by Rs. 200/-

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులో పని చేసే 50 వేల మంది ఉద్యోగులకు, కార్మికులకు మరియు రోడ్డు రవాణాలోని 40 వేల మంది పనివారికి దీర్ఘకాలంగా నిలిచి వున్న వేతనాల సమస్య పరిష్కరించనందుకు.

To reduce the allotment of Rs. 98.76,79,000 for power Development by Rs. 100/-

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకా క్లస్టర్ స్కీం క్రింద హార్యానా స్కీం క్రింద ఇ. ఎ. పి. పి. స్కీం క్రింద మంజూరైన గ్రామాలో విద్యుచ్ఛక్తి ఇవ్వడంలో జాప్యం చేస్తున్న ప్రభుత్వ చర్యకు.

To reduce the allotment of Rs. 98,75,79,000 for power Development by Rs. 100/-

for supplying most of the electricity to rich industries at very low rate and the rest of it to others at very high rates.

To reduce the allotment of Rs, 98,75,79,000 for Power Development by Rs. 100/-

To criticise the Government for not providing highest priority to power sector to improve agriculture and industry.

The cut motions were negatived.

Mr. Deputy Speaker:— The question is :

"That Government be granted a sum not exceeding Rs. 35,45,03,000 under Demand No. XLIV— Multipurpose River Projects."

"That the Government be granted a sum not exceeding Rs. 110,82,51,500— under Demand No. XLV— Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs. 98,75,79,000— under Demand No. XLVI— Power Development.

"That the Government be granted a sum not exceeding Rs. 13,64,32,000 under Demand No. XXXV— Minor Irrigation."

The Motions were adopted, and the demands were granted.

Mr. Deputy Speaker :— The House now stands adjourned till 8-30 a. m. tomorrow.

(The House then adjourned to meet again at half past eight of the Clock on Monday. the 8th March 1976.)